11-10Pg1FVS.qxd OK:11-10Pg1FVS.qxd 1/1/02 8:23 AM Page 1

మాసపత్రిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దు 2లో

'దగ్గు' మృతులపై సిబిఐ వేయలేం: సుప్రీం 5లో

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,


11-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 250 పేజీలు: 16 వెల: 6.50

## పోరాట యోధురాలు వెనిజులా ప్రతిపక్షనేత మరియాకు నోబెల్ శాంతి



### నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆమె పోరాటానికి అత్యున్నత గౌరవం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** నోబెల్ శాంతి పురస్కారం అవార్డు ప్రకటన వెలువడింది. ఈ అవార్డుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిరాశ ఎదురైంది. వెనిజులాలో నియంతృత్వాన్ని ఎదుర్కొంటూ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోను ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఈ మేరకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటన చేసింది. నిరంకుశ పాలన నుంచి న్యాయమైన, >>2



### 'శాంతి' వెనుక రాజకీయమేనా?

ట్రంప్ సహా శ్వేతసౌధం ప్రతినిధుల విమర్శలు

గడువు దాటాకే తమకు ఎండార్స్‌మెంట్‌లు వచ్చాయన్న నోబెల్ కమిటీ చైర్మన్

5లో

# ఐటి హాబ్‌గా విశాఖ



శుక్రవారం సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

### గూగుల్, టిసిఎస్ సంస్థల రాకతో మారనున్న విశాఖ రూపు

### అమరావతిలో రూ.212 కోట్లతో రాజ్‌భవన్

### రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

### రాష్ట్రాన్ని నం-1 చేయాలన్నదే లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని ఒక నిర్దిష్ట లక్ష్యంతో దేశంలో అత్యున్నత స్థాయిలో నిలపాలన్నదే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. అన్ని ప్రాంతాలు ఆర్థికంగాను, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన సమాంతరంగా ఉంటుందన్నారు. విశాఖపట్నం ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ సమావేశంలో అజెండా అంశాల తర్వాత మంత్రులతో వివిధ అంశాలపై సిఎం చర్చించారు. ఆమోదం పొందిన సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. కుట్రలు, కుతంత్రాలను అంతే బలీయంగా తిప్పికొడతామన్నారు. రాష్ట్రంపై గత పాలకులు ఎన్ని దుష్ప్రచారాలను చేసినా ప్రజామోదాన్ని పొందలేరన్నారు9. అమరావతి సచివాలయంలో నిర్వహించిన ఈ -కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో వివిధ అంశాలపై చర్చించారు. పెట్టుబడులకు ఆమోదంతో పాటు సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు భాధ్యత తీసుకోవాలని తేల్చి చెప్పారు. కేబినెట్‌లో ఏఏ సంస్థకు ఆమోదం తెలుపుతున్నామో సంబంధిత శాఖ మంత్రి గ్రౌండ్ అయ్యేలా సమన్వయం చేసుకోవాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నప్పుడు రాజకీయంగాను వాటి ఫలాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని చంద్రబాబు సూచించారు. విశాఖ ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు స్పష్టం చేశారు. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో ఐటీ హబ్‌గా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. 2028 నాటికి విశాఖలో వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతున్నారు. పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహానగరంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. వచ్చే 15 ఏళ్ళలో విశాఖ మహా నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందుతుందని తెలిపారు. వర్క్ ఫ్రంహోంలో భాగంగా ప్రస్తుతం 4.7 లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్యను 10 లక్షలకు పెంచాలని అభిప్రా యపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటంతో పాటు రైల్వేజోన్ సాధనవంటిఅంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. >>2

# జనవరిలో డిఎస్సీ నోటిఫికేషన్



### ఓంక్యాప్ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు

### నైపుణ్యం పోర్టల్‌లో ఇప్పటికే 23 విభాగాల డేటా బేస్: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఓం క్యాప్ కార్యక్రమం ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా సుస్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందుకు ప్రణాళికాబద్ధమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలనే ఈ దిశగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు రూపొందించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ప్రతి యువకుడికి నైపుణ్య ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేయాలని సూచించారు. 'ఎక్స్'వేదికగా ఆయన ఇందుకు సంబంధించి సమగ్ర సమాచారం వివరించారు. నర్సింగ్, వెల్డింగ్, ట్రక్కింగ్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్‌తో పాటు జర్మనీ, ఇటలీ దేశాల్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆ రంగాల్లో విద్యనభ్యసించిన యువతకు ఆయా దేశాల భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, విదేశీ ఉద్యోగ అవకాశాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సింగ్ రంగంలో ఉద్యోగాల ప్రోత్సాహానికి కేరళ మోడల్ ఆదర్శమని, ఆ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలనిమంత్రి ఆదేశించారు. యూరప్, జీసీసీ దేశాల్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్‌లో ఇప్పటికే 23 విభాగాల డాటాబేస్‌ను ఇంటిగ్రేట్ చేశామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమల అవసరాలను గుర్తించి, వారికి అనుగుణంగా వర్క్‌ఫోర్స్‌ను సిద్ధం చేయాలని సూచించారు. వచ్చే నెలలో ఈ పోర్టల్‌ను అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆ సమయానికి యువతకు ఉద్యోగాలపై సంపూర్ణ సమాచారం ఒకే వేదికపై అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలను మిషన్ మోడ్‌లో అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన, పీఎంఇంటర్న్‌షిప్ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నంబర్ వన్‌గా నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఐటీఐల్లో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్‌షిప్, సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్స్ అంశాలలో నాణ్యత పెంచాలని మంత్రి స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని విజయవంతమైన మోడళ్లను అధ్యయనం చేసి అమలు చేయాలని ఆదేశించారు. **హాబ్ అండ్ స్పోక్ మోడల్‌లో స్కిల్ అభివృద్ధి:** స్కిల్ డెవలప్‌మెంట్ ప్రణాళికలో భాగంగా హాబ్ అండ్ స్పోక్ మోడల్‌ను అవలంబించనున్నట్లు తెలిపారు. ఇందులో >>2

# రుషికొండ భవనంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**విజయవాడ,అక్టోబరు 10,పభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసింది. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ భవనాన్ని ప్రయోజనకరంగా వినియోగించేందుకు సిఫార్సులు చేశారు. భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, డీబీవీ స్వామి, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. భవనం నిరుపయోగంగా ఉండటం వల్ల ఖర్చులు భరించాల్సి వస్తోందని మంత్రులు తెలిపారు. నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటెన్స్ ఖర్చులు పెట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రతిపాదనలు, సలహాలను పరిశీలించారు. ఆతిథ్యరంగానికి హోటల్ నిర్వహణ వంటి సలహాలపై చర్చించారు. ప్రజాభిప్రాయాలు కోరుతూప్రకటన ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజల నుంచి మరింత విస్తృతంగా సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రుషికొండ భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసే అంశంపై కసరత్తు చేశారు. ఈ సబ్‌కమిటీ త్వరలో ప్యాలెస్ వినియోగంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.



### కల్తీ మద్యం కేసు జనార్దన్ అరెస్టు

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** కల్తీ మద్యం కేసులోకీలక నిందితునిగా అనుమానిస్తున్న జనార్ధన్‌రావును పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. తనకు నకిలీ మద్యం కేసులో ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను ఇరికించారంటు ఇటీవల సెల్ఫీ వీడియోలు జనార్ధన్ రావు విడుదల చేసారు. ఈ క్రమంలోఓ సౌతాఫ్రికా నుంచి విజయవాడకు వచ్చిన జనార్ధన్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వచ్చే క్రమంలో పోలీసులకు చిక్కాడంటున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఏ1 ముద్దాయిగా జనార్ధన్‌రావు ఉన్నారు.



### రామచంద్ర యాదవ్ పర్యటనకు హై కోర్టు అనుమతి

రేపు మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశం

**ప్రభాతవార్త ప్రతినిధి పుంగనూరు అక్టోబర్ 10:** అనకాపల్లిజిల్లా రాజయ్యపేటలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు అనుమతి >>2

# బిసి హాస్టల్‌లో కలుషిత నీరు తాగిన విద్యార్థులు!

## 54 మందికి అస్వస్థత ఆసుపత్రిలో చేరిక



2లో

పెదనందిపాడు ఆరోగ్య కేంద్రం వద్ద విద్యార్థుల వివరాలు తెలుసుకుంటున్న వైద్యాధికారులు

# 11,639 ఖాళీల భర్తీకి అనుమతించండి



ప్రభుత్వానికి డిజిపి హారీష్ కుమార్ గుప్తా లేఖ

**విజయవాడ, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 11,639 పోస్టులను వెంటనే భర్తీకి అనుమతినివ్వాలని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రభుత్వానికి లేఖను రాసారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా సవాళ్లను డీజీపీ లేఖలో ప్రస్తావిం >>2



11-10Pg2exHMNWJQE.qxd:11-10Pg2exHMNWJQE.qxd 1/1/02 7:42 AM Page 1



# ఐటి హాబ్‌గా విశాఖి

>> విశాఖలో 2028 నాటికి వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయి. భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతోంది. పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహా నగరంగా అభివృద్ధి చెందుతుంది. వచ్చే 15 ఏళ్ళలో విశాఖ మహా నగరాల్లో ఒకటిఆ గుర్తింపు పొందుతుంది. వర్క్ ఫ్రం హోంలో భాగంగా ప్రస్తుతం 4.7 లక్షల మందాఇ ఉన్నారు. ఈ సంఖ్యను 10 లక్షలకు పెంచాలి. ఏపీలో 15 నెలల్లో వచ్చిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటంతో పాటు రైల్వే జోన్ సాధన వంటిఅంశాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం చంద్ర బాబు అన్నారు. 15 నెలల్లో వేగంగా ఏపీ అభివృద్ధి చెంది గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావటాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. పంచాయితీల పేర్లు మార్పు,స్టాప్ పాటర్న్ మార్చాలన్న సిఎం అభిహాప్రాయాలకు పవన్ మద్దతు తెలిపారు. 15 ఏళ్ళు తాను ముఖ్యమంత్రిగా పనిచేసినా,గత 15 నెలల్లో వేగంగా సాధించినన్ని పెట్టుబడులు గతంలో రాలేదని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానిం చారు.ఇక అంతకు ముందు మంత్రి మండలి సమావేశంలో విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌కు,ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్ట్‌కు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ళ నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు,సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో 1,27,181 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు మరియు 78,771 ఉద్యోగాలకు ఆమోదం లభించింది. అనకాపల్లి జిల్లాలో అధునాతన కార్బన్ కాంప్లెక్స్ తయారీ, పలనాడు జిల్లాలో సిమెంట్ ప్లాంట్ మరియు గుడిపల్లి మరియు టేకులోడు (అనం తపురం జిల్లా)లో ఏరోస్పేస్ ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ పరిశ్ర మల స్థాపనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యం గా 6,646 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.ప్రకాశం జిల్లాలో ప్రొపెల్లెంట్ ప్లాంట్ కు, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక ఎస్టేట్ అభివృద్ధికి, విశాఖపట్నం జిల్లాలో పారిశ్రామిక లాజి స్టిక్స్ హాబ్‌కు, కర్నూలు జిల్లాలో ఇన్నోవేషన్ సెంటర్ కు, విజయనగరం జిల్లాలో ప్రైవేట్ మెగా పార్క్‌కు భూమి కేటాయింపుకు అను మతులు ఇవ్వబడ్డాయి.56,353 ఉద్యోగఅవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు జరిగాయి.

ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులలో విశాఖపట్నంలో డేటా సెంటర్ మరియు ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదం లభించింది. అమరావతిలో 4 స్టార్ హోటళ్లు, విశాఖపట్నం జిల్లా అరకు వ్యాలీలో ఒక లగ్జరీ రిసార్ట్, శ్రీశైలం (నంద్యాల జిల్లా)లో 3స్టార్ హోటల్ మరియు కాకినాడ జిల్లాలో ఒక కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. సౌర విద్యుత్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అనంతపురం, విజయనగరం, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోను, కర్నూలు, ఏలూరు మరియు చిత్తూరు జిల్లాల్లో ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం లభించింది. జూన్ 2024లో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర మంత్రివర్గం 149 ప్రతిపాదనలను ఆమోదించి ,విలి 7.37 లక్షల కోట్ల పెట్టుబడులకు మరియు 6.97 లక్షల ఉపాధి కల్పనకు అవకాశం కల్పించడం జరిగింది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 87,520 కోట్ల భారీ పెట్టుబడితో నాలుగు వందల ఎనభై ఎకరాల్లో విస్తరించి ఉన్న అత్యాధునిక డేటా సెంటర్ సౌకర్యాలను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రెండు వందల ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు వేలాది పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. నెదర్లాండ్స్, వర్జీనియా మరియు తైవాన్ వంటి ప్రాంతాలలో గూగుల్ డేటా సెంటర్ పెట్టుబడులు స్థిరంగా పరివర్తన ప్రయోజనాలను అందించిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి అభివృద్ధి లాభాలను అనుభవించడానికి సిద్ధంగా ఉంది.ఈ డేటా సెం టర్ సౌకర్యాలు నిర్మాణం, తయారీ మరియు IT సేవలు వంటి రంగాలలో అధిక నాణ్యత గల ఉపాధిని సృష్టిస్తాయి. అదే సమయంలో రాష్ట్ర డిజిటల్ మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతాయి. అధునాతన సాంకేతికతలు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సామర్థ్యాల ఉనికి ఆవిష్కరణలను వేగవంతం చేస్తుంది, మరింత పెట్టుబడులను ఆకర్షిస్తుంది మరియు స్థానిక సంస్థలకు సాంకేతిక శక్తిని అందిస్తుంది. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. వాటికి కావలసిన ప్రోత్సాహకాలను అందజేయటం, భూములను తక్కువ ధరలకే కేటాయించడం ద్వారా ఈ రంగ అభివృద్ధికి దోహదపడుతున్నది. నేడు జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఏడు పర్యాటక ప్రాజెక్టులకు రాష్ట్రమంత్రి మండల ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో దాదాపు రూ.1,628.8 కోట్ల పెట్టుబడులకు అవకాశం కలిగింది. తద్వారా 4,398 మందికి ప్రత్యక్షంగా ను మరికొన్ని వేల మందికి పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ఇక కేబినెట్ భేటీకి ముందు మంత్రి లోకేష్‌తో మంత్రులు సమావేశమయ్యారు. కుల,మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని లోకేష్ మండిపడ్డారు. వైఎస్సార్సీపీ కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులకు లోకేష్ సూచించారు.వారి కుట్రలను బలంగా తిప్పికొట్టా లన్నారు. చిత్తూరులో అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్సీపీ నేతలు నిప్పు పెట్టారని తెలిపారు. విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై నెపం వేయాలని చూశారని మండిపడ్డారు.చిత్తూరు ఘటనపై క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలని మంత్రి అనితకు లోకేష్ సూచించారు. నకిలీ మద్యం విషయం లోనూ వైఎస్సార్సీపీ తప్పులు చేసి మనపై రుద్దాలని చూశారని లోకేష్ తెలిపారు.



బార్బడోస్ స్పీకర్‌కు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు ధన్యవాదాలు తెలుపుతున్న దృశ్యం

## బార్బడోస్ స్పీకర్‌తో సమావేశమైన ఏపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , బార్బడోస్ జాతీయ శాసనసభ స్పీకర్ ఆర్థర్ హోల్డర్ తో సమావేశమయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చినందుకు అయ్యన్నపాత్రుడు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించినందుకు హోల్డర్‌ను ఆయన అభినందించారు. ఈ సదస్సు కామన్వెల్త్ దేశాల మధ్య శాసన పరమైన అంశాలపై ఫలవంతమైన చర్చలకు వేదికగా నిలిచిందని అయ్యన్నపాత్రుడు కొనియాడారు. బార్బడోస్‌లో లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మరియాకు నోబెల్ శాంతి

>> శాంతియుత ప్రజాస్వామ్య మార్పు సాధనకై ఆమె చేసిన నిరంతర కృషి, సాగించిన పోరాటమే ఈ పురస్కారానికి అర్హురాలుగా నిలిచింది. నోబెల్ కమిటీ తమ ప్రకటనలో, మచాడో పోరాటం లాటిన్ అమెరికాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వారికి ఒక గొప్ప ప్రేరణ అని, ఆమె ధైర్య సాహసాలు ప్రపంచవ్యాప్తంగా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా మద్దతును కూడగట్టాయని పేర్కొంది. నోబెల్ శాంతి పురస్కారానికి ఈ ఏడాది 244 మంది వ్యక్తులు, 94 సంస్థలు సహా మొత్తం 338 మంది అభ్యర్థుల పేర్లు ఈ అవార్డు పరిశీలనకు వచ్చాయని తెలిపింది. ఈ పురస్కార అభ్యర్థుల జాబితాలో అత్యధికంగా చర్చనీయాంశమైన పేరు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ది. తన హయాంలో భారత్-పాకిస్తాన్ సహా ఏడు యుద్ధాలను ఆపడంలో ముఖ్య పాత్ర పోషించినందున, తనకు నోబెల్ బహుమతి దక్కాల్సిందేనని ట్రంప్ పలుమార్లు బహిరంగంగా ప్రకటించారు. అయితే, ఈసారి ట్రంప్ గెలుపు అవకాశాలు తక్కువని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ఈ జాబితాలో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, టెస్లా సిఇఒ ఎలన్ మస్క్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఏప్రిల్‌లో మరణించిన పోప్ ఫ్రాన్సిస్ వంటి ముఖ్యమైన వ్యక్తులు సైతం ఉన్నారు. అయినప్పటికీ, వెనెజువెలాలో స్వేచ్ఛ స్థాపన కోసం పోరాడుతున్న మారియా కోరినా మచాడో వైపు నోబెల్ కమిటీ సభ్యులు మొగ్గుచూపారు. ప్రపంచ వ్యాప్తంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలకు మచాడో సాధించిన ఈ గౌరవం ఒక పెద్ద ప్రేరణగా నిలుస్తుందని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది.

## వారం - వర్జ్యం

11-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
పంచమి సా.4.48
రోహిణి మ.3.24
వర్జ్యం : రా.8.36-10.05
దు.ఉ.6.00-7.34
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు.

**మిథునం:** కొత్త కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

**సింహం:** మీరు చేపట్టిన కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తి చేయగలుగుతారు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థికలాభాలు.

**తుల :** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగులకు స్థానచలనం.

**ధనుస్సు:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**మకరం:** గృహోపకరణాలను, సౌందర్య సాధక సామాగ్రికి అధికంగా ఖర్చు చేస్తారు.

**కుంభం:** మనస్సు మారు మూలలోని ఆశ నెరవేరేటట్లు తోస్తుంది.

**మీనం :**ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వివాహ యత్నాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### బిసి హాస్టల్‌లో కలుషిత నీరు తాగిన విద్యార్థులు

## 54 మందికి అస్వస్థత, ఆసుపత్రిలో చేరిక

**పెదనందిపాడు అక్టోబరు 10, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు లోని బీసీ బాలుర హాస్టల్ లో కలుషిత ఆహారం నీరు త్రాగిన 54 మంది విద్యార్థు లు వాంతులు విరోచనాలు జ్వరం తదితర కారణాలతో శుక్రవారం ఉదయం పెదనందిపాడు మండల ఆరోగ్య కేంద్రం కు ఆటోలలో చేరుకున్నారు .బాధితులకు మండల ప్రాథమిక కేంద్రంలోనూ. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలోను. వైద్య బృందం చికిత్సలు నిర్వహిస్తున్నారు. కలుషిత నీరు ఆహారం తీసుకోవడం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె విజయలక్ష్మి వెంటనే పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని బాధిత విద్యార్థులకు దగ్గరుండి వైద్య చికిత్సలు చేయించారు. జిల్లా కలెక్టర్ తమీ మ్ అన్సారియా తోపాటు అధికార యంత్రాంగం మొత్తం పెదనందిపాడు చేరుకున్నారు. మండల ప్రాథమిక కేంద్రంలోనూ. కళ్యాణ మండపంలోనూ ఏర్పాటు చేసిన శిబిరంలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థులను కలెక్టర్ వివరాలుఅడిగి తెలుసుకున్నారు. చికిత్స శిబిరాలను పత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు సందర్శించి బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరమైనప్పటికీ విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని. బాధిత విద్యార్థుల 54 మందిలో 16 మంది విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వైద్యశాలకు తరలించామన్నారు. 21 మంది విద్యార్థులను వైద్యులు చికిత్సతో కో లుకున్న వెంటనే అన్నపర్రు హాస్టల్ కు తరలించామన్నారు. మరో 17 మంది విద్యార్థులను శిబిరంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు ఆసుపత్రి పాలవటానికి కారణాలను విలేకరులు అడిగినప్పుడు. వారు తీసుకున్న ఆహారాన్ని పరీక్షల నిమిత్తం ల్యాబ్ లకు పంపించామని అక్కడ నుండి వచ్చిన రిపోర్టు అనంతరం సంబంధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ బాధిత విద్యార్థులందరికీ వైద్య చికిత్సలు జరుగుతున్నాయని జిల్లావ్యాప్తంగా హాస్టల్లోని సౌకర్యాలను



బాధిత విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా వైద్యాధికారులు

మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పెదనందిపాడు లోని 24 గంటల ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని నూతన భవనం నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తో పాటు జిల్లా వ్యాధి నిరోధక టీకాలాధికారి ఏ శ్రావణ బాబు. బీసీ సంక్షేమ శాఖ అధికారి కే మయూరి. ఆర్డీవో శ్రీనివాసరావు. తహసిల్దార్ హేనా ప్రియ. డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరీముల్లా. మండల రెవెన్యూ సిబ్బంది. ఇన్చార్జి ఎంపీడీవో స్వామి రెడ్డి. ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో నాగయ్య. ఈవో శ్వేత. మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందకుమార్. డాక్టర్ ప్రియంవద. ప్రసాద్ స్వామి. చెన్నయ్య. కాకుమాను. పాంఢ్రపాడు ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్. ఎం ఎల్ హెచ్ ఎం పి లు. ఏ ఎన్ ఎం లు పాల్గొని బాధితులకు చికిత్సలు అంద జేస్తున్నారు. అశోక పాఠశాల సెక్రెటరీ రోటరీ క్లబ్ జిల్లా చైర్మన్ పోపూరి లక్ష్మీనారాయణ తమ పాఠశాల బస్సుల ద్వారా బాధితవిద్యార్థులను వైద్య శిబిరాలకు తరలిస్తూ సేవలందించి పలువురు మన్ననలు పొందారు. వైద్య శిబిరాలను కూటమి నాయకులు నర్రా బాలకృష్ణ .టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు. ఆర్ శివరామకృష్ణయ్య. డి నాగరాజు. హరి ప్రసాద్ తదితరు పాల్గొని విద్యార్థులకు జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించారు.

# గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దు

### 10వేలు జనాభా దాటితే రూరల్ పంచాయతీలుగా గుర్తింపు

### గ్రామ కార్యదర్శిపేరు పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్పు

### పంచాయతీరాజ్‌లో ప్రత్యేక ఐటి విభాగం: డిసిఎం పవన్

**విజయవాడ.డిసెంబరు 10.ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ పరిపాలన సంస్కరణలపై ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిత్వశాఖను చూస్తున్న పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి. పెట్టారు.ఆయన చేసిన పలు సంస్కరణలు,సూచనలకు శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది.ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామ పంచాయతీల్లో పారదర్శకతతో కూడిన పాలన అందించేందుకు ఈ నూతన విధానాలకు రూపకల్పన చేశారు. మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం గారు పల్లెల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి, పౌర సేవలు సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాల్సని చెప్పారు. ఆ స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకువచ్చేలా సంస్కరణలకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు పంచాయతీరాజ్ పరిపాలన సంస్కరణలపై ఆయన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్ వ్యవస్థపై అధ్యయనం చేసిన నిపుణులతో నాలుగు నెలలపాటు పలు దఫాలు చర్చలు చేశారు.10 వేలు జనాభా దాటిన పంచాయతీలను ఇకపై రూర్బన్ పంచాయతీలుగా గుర్తిస్తారు. పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను రూర్బన్ పంచాయతీలలో కల్పిస్తారు. వీటి పరిధిలో 359 పంచాయతీలు వస్తాయి. నూతన విధానంలో గతంలో ఉన్న క్లస్టర్ విధానం రద్దు చేసి పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా వర్గీకరించనున్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారి (పి.డి.ఓ.)గా మార్పు చేశారు.స్వతంత్ర యూనిట్లుగా 13,351 గ్రామ పంచాయతీలు ఉంటాయి.ఈ గ్రామ పంచాయతీల్లో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న క్లస్టర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. 7,244 క్లస్టర్ల స్థానంలో 13,351 గ్రామ పంచాయతీలను ఇక మీదట స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా పరిగణిస్తారు. పరిపాలనా సౌలభ్యం కోసం మొత్తం పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా పునర్ వర్గీకరించింది.

మరో మూడు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలను వర్గీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. గ్రేడ్ 1 పంచాయతీల్లో పని చేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతన శ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (డెప్యూటీ ఎం.పి.డి.ఓ.) కేడర్ కు వారికి పదోన్నతి కల్పిస్తారు. వీరిని 359 రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు.

ప్రస్తుతం అమలులో ఉన్న ఐదు గ్రేడ్ల పంచాయతీ కార్యదర్శులను మూడు గ్రేడ్లుగా సమీకరిస్తారు. వీరితోపాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్‌కమ్‌బిల్ కలెక్టర్ల వేతన శ్రేణి పెంపుతోపాటు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తారు. మెరుగైన పరిపాలన అందించేందుకు వీలుగా వీరిని రూర్బన్ గ్రేడ్ గ్రామ పంచాయతీల్లో నియమిస్తారు. నూతన విధానంలో గ్రామ పంచాయతీల్లో పని చేసే సిబ్బంది కూర్పులోనూ మార్పులు చేశారు. మున్సిపాలిటీల్లో ఉన్న విధంగా ప్లానింగ్, పారుశుధ్యం, మంచి నీటి సరఫరా మరియు ఆఫీస్ సిబ్బంది విభాగాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగా అవుట్ సోర్సింగ్/కాంట్రాక్ట్ సిబ్బంది జీతభత్యాలు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచి ఇస్తారు. అవసరాన్ని బట్టి ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్ల సేవలకు వీరిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం అమోదం తెలిపింది. వీరిని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అసిస్టెంట్లుగా కూడా ఉపయోగిస్తారు. గ్రామ సచివాలయం బాధ్యతలతోపాటు భవనాలు, లే అవుట్ల నిబంధనలు వంటి సేవలనూ వీరు అందిస్తారు.

**ఇంటర్ కేడర్ ప్రమోషన్లకు వెసులుబాటు:** మినిస్టీరియల్ మరియు క్షేత్ర స్థాయి పోస్టుల మధ్య పరస్పర ప్రమోషన్లకు అవకాశం కల్పించారు. అందుకు సంబంధించిన సర్వీస్ రూల్స్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంటర్ కేడర్ ప్రమోషన్ల కోసం సిబ్బందికి రెండు వారాలపాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత ఏడాదిపాటు ఆన్ జాబ్ శిక్షణ ఉంటుంది. వీరికి క్షేత్ర స్థాయి అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి పరిపాలన అనుభవం లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న వేతన శ్రేణిలోనే ఇంటర్ కేడర్ ప్రమోషన్లు అమలవుతాయి. దీంతోపాటు డిప్యూటీ ఎంపీడీఓ పోస్టింగ్ లకు విధివిధానాలు రూపొందించింది. నేరుగా డిప్యూటీ ఎంపీడీఓలుగా నియమితులైన వారు కనీసం మూడు సంవత్సరాల పాటు ప్రాథమిక శిక్షణ పూర్తి చేసి స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో పంచాయతీ అభివృద్ధి అధికారులుగా పని చేయాలి. సంస్కరణల్లో భాగంగా పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విభాగంలో అర్హులైన డిజిటల్ అసిస్టెంట్ల సేవలు వినియోగించుకుంటూ గ్రామ పంచాయతీల్లో రికార్డులు, ఆన్ లైన్ ద్వారా పరిపాలనను పర్యవేక్షిస్తారు.

## డిఎస్సీ నోటిఫికేషన్

>> భాగంగా విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాలను ప్రధాన హబ్‌లుగా అభివృద్ధి చేస్తారు. ఈ హబ్‌లకు అనుబంధంగా 13 స్పోక్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఐటీఐలను నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్య శిక్షణ లభించే అవకాశం ఉందన్నారు. ఇక ఉపాధ్యాయ ఖాళీల భర్తీకోసం జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. మార్చిలో స్పెషల్ డీఎస్సీ పరీక్షలు నిర్వహించి స్కూళ్ల ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను రిక్రూట్ చేస్తామని తెలిపారు. స్పెషల్ డీఎస్సీలో భాగంగా ఆర్థికశాఖ 2,260 పోస్టులకు ఆమోదం తెలిపింది. డీఎస్సీకి ముందు నవంబర్లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

## హై కోర్టు అనుమతి

>> ఇచ్చింది. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం రామచంద్రయాదవ్ ఈనెల 12న రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. ఈనెల 5న రాజయ్యపేట పర్యటనకు వెళుతున్న రామచంద్ర యాదవ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన రాజమండ్రిలో బస చేసిన హోటల్ వద్దకు పోలీసులు చేరుకొని నానా హంగామా చేశారు. హోటల్ గదిలో నుంచి బయటికి రానీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. హైకోర్టు అనుమతితోనే రాజయ్యపేటకు వస్తానని అదే రోజు ప్రకటించారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లోపేహైకోర్టు అనుమతితో రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. కాగా రామచంద్రయాదవ్ రాక కోసం మత్స్యకారులు, రైతులు, రాజయ్యపేట గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

సోమవారం ఆయన రాజయ్య పేటకు చేరుకుని బాధితులతో సమావేశమ వుతారు. అనంతరం బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాల్గొంటారు. రామచంద్రయాదవ్ పర్యటనకు బిసివై పార్టీ శ్రేణులు ఏర్పాట్లను ప్రారంభించారు.

# భవిష్యత్తులో భారత్ అగ్రగామి

## పి4 తో పేదరిక నిర్మూలన: సిఎం చంద్రబాబు



నంద గోకులం ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**వెంకటాచలం (నెల్లూరు), అక్టోబరు 10, ప్రభాతవార్త :** భారతదేశం 2047 కల్లా ప్రపంచంలో అభివృద్ధి పరంగా ప్రథమ స్థానంలో నిలుస్తుందని,అదే తరహా లో మన రాష్ట్రం కూడా దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు ప్రాజెక్టులు 1) నంద గోకులం హైస్కూల్ 2) గోశాల 3)విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంటను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగ ప్రారంభించారు.ముందుగా నంద గోకులం లో లైఫ్ స్కూల్ను పరిశీలించి విద్యార్థులతో కొంత సేపు ముకాముఖిగా మాట్లాడారు.అక్కడ నుంచి గోశాలకు చేరుకొని అక్కడ చేపడుతున్న ఎద్దులతో గొలుసుతో కరెంటు ఉత్పత్తి చేయడం మొదటగా చూస్తున్నాను అని అన్నారు.ఈ కరెంటు ఉత్పత్తి వల్ల 5 యూనిట్లు కరెంటు ఆదా అవుతుందన్నారు.విశ్వసముద్ర ఫౌండేషన్ చైర్మన్ చింత శశిదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ప్రాజెక్టులు పేద విద్యార్థులు,రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.దేశంలో ధనికులు ఉన్న ఇలాంటి ఆలోచనలు కొంత మందేకే వస్తాయిన్నారు.4 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ను ఉత్పత్తి చేస్తుందన్నారు.దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరుగుతోందన్నారు.రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ దేశ ప్రగతికి తోడ్పడుతున్నారు.సమాజానికి తిరిగి ఇవ్వటం అనే కాన్సెప్టులో భాగమే పీ4, డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు, చేయూత ఇవ్వడమూ ముఖ్యమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లటం అందరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావ్,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగుండ్ల రామకృష్ణ,నాగేశ్వర్ రావ్,విజయశ్రీ ,కోట్టమరెడ్డి శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పి అజిత,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 11,639 ఖాళీల భర్తీకి అనుమతించండి

>> చారు.ఈ క్రమంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ స్థాయి పోలీసు ఉద్యోగాల వివరాలు ప్రభుత్వానికి అందించారు. సివిల్ విభాగంలో 315 ఎస్సై, 3,580 కానిస్టేబుల్ ఖాళీలు ప్రభుత్వం ఆమోదిస్తే త్వరలోనే కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని వివరించారు. ఇటీవలే 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం ఏపీలో నిరుద్యోగులకు త్వరలోనే శుభవార్త అందే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 11,639 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గత నెల 29న రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్‌కు ఆయన ఒక లేఖ రాశారు. ప్రభుత్వ అనుమతి లభించిన వెంటనే భారీస్థాయిలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని డీజీపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు పెరిగిపోవడం, సోషల్ మీడియా ద్వారా కొందరు అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తుండటం పోలీసులకు సవాలుగా మారుతోందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖలో సిబ్బంది కొరతను అధిగమించాల్సిన అవసరం ఉందని, వెంటనే నియామకాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖలోని సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు (ఏఆర్), ఏపీఎస్పీ, కమ్యూనికేషన్స్ వంటి వివిధ విభాగాల్లో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మొత్తం 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు డీజీపీ తన నివేదికలో తెలిపారు.

## వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్నట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

### లేకుంటే ముక్కునేలకు రుద్ది జగన్ క్షమాపణలు చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్

**విశాఖపట్నం, అక్టోబరు 10 ప్రభాతవార్త:** గురువారం తన నర్సీపట్నం పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబంధించి తన సహజ లక్షణమైన అసత్యాలను వల్లెవేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్‌రెడ్డి విఫలమైన కృషి చేశారని మంత్రి వ్యాఖ్యానించారు. భూసేకరణే జరగలేదు, నిర్మాణ పనులెక్కడ?పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు, అందుకు సంబంధించిన ఫోటోలను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుందని మాజీ సిఎం వ్యాఖ్యానించడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ కాలేజీకి సంబంధించి అధికారంలో నుండి వైదొలగే దాకా జగన్‌రెడ్డి కనీసం భూసేకరణ కూడా చేయలేదని ఈ వాస్తవాన్ని విస్మరించి ఆ కాలేజీ నిర్మాణంలో ఉన్నట్లు పట్టపగలు, బహిరంగంగా అబద్ధాలు చెప్పడం జగన్‌కే సాధ్యమని మంత్రి నేడొక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నేను రాజీనామాకు సిద్ధం...నీవు క్షమాపణలు చెప్పగలవా?పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి వాస్తవాల్ని వెలుగులోకి తేవడానికి మాజీ సిఎం తనకు ఇష్టమైన వారితో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆ కమిటీ వాస్తవాల్ని పరిశీలించి భూసేకరణ జరిగి, నిర్మాణ పనులు జరుగుతున్నాయని నిర్ధారిస్తే తాను వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని,లేకుంటే జగన్‌రెడ్డి తన ముక్కును నేలకు రుద్ది క్షమాపణలు తెలపాలని మంత్రిసూచించారు.ఈ సవాల్‌ను స్వీకరించే నిజాయితీ, ధైర్యముంటే జగన్ వెంటనే స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు.

11-10Pg3exHMNWJQETPCK.qxdO/P:11-10Pg3exHMNWJQETPCK.qxd 1/1/02 7:33 AM Page 1



# 2047కు భారత్ నంబర్ 1

## రాష్ట్రాన్ని నంబర్ 1గా చేయడమే లక్ష్యం

## ముఖ్యమంత్రి చంద్రబాబు



ఇంధనం కర్మాగారం ప్రారంభిస్తున్న సిఎం

**వెంకటాచలం (నెల్లూరు), అక్టోబర్ 10, ప్రభాతవార్త :** 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని . ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుందిని నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలోనే శుక్రవారం మూడు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.రూ.88 వేల కోట్లతో దేశ చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందన్నారు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. ఇథనాల్ ప్లాంట్ ద్వారా పర్యావరణానికి మేలు కలగటంతో పాటు రైతులకూ ఆదాయం కలుగుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్ల ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయిన్నారు . భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఉంచుతామన్నారు. కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం పోర్టులు కూడా జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి.దగదర్తి విమానాశ్రయం కూడా త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతోంది.తద్వర జిల్లాకు మరింత ఆదాయం తో పటు ఉపాధి అవకాశాలు మెండు గా ఉంటాయి అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావ్,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగుండ్ల రామకృష్ణ, నాగేశ్వర్ రావ్,విజయశ్రీ ,కోట్టమరెడ్డి శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పి అజిత,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాలతో బెజవాడ పులకించి పోవాలి: మంత్రి సత్యకుమార్‌యాదవ్



జాతీయ సాంస్కృతిక ఉత్సవాల గురించి మంత్రి సత్యకుమార్‌కు వివరిస్తున్న కలెక్టర్

**విజయవాడ.అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ సాంస్కృతిక ఉత్సవాలతో బెజవాడ పులకించి పోవాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, విద్యా వైద్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు., శుక్రవారం ఉదయం విజయ వాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఒక సదస్సుకు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమం అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ ఆదేశం మేరకు నవం బరు 22, 23 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజులపాటు జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ గురించి, కార్యక్రమాల వివరాలను కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సమక్షంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ వివరించారు.రచయితలు, కళాకారులే కాకుండా కార్టూనిస్టులూ కలవడం గుర్తుండిపోయే సన్నివేశం. ఈ ఉత్సవాలు సమాజాన్ని గొప్పగా ప్రభావితం చేసేవిగా వుండాలి. ఆహ్లాదంగా జరగాలి...బెజవాడ పులకించి పోవాలి. నిర్వహణ ఆ విధంగా ప్లాన్ చేసుకోండిఖి అంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెన్నుతట్టారు.ఇటువంటి సదస్సులే తాను అన్ని విధాలుగా రాటుదేలటానికి వీలు కల్పించాయని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు.ఓ మంచి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అండగా నిలుస్తారు.

## గ్యాంగ్ రేప్ కేసులో ఇద్దరికి జీవితఖైదు

**సూళ్లూరుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** సూళ్లూరుపేటలో 2019వ సంవత్సరం ఫిబ్రవరి 3వ తేదీన జరిగిన గ్యాంగ్ రేప్‌కు సంబంధించి ముద్దాయిలైన తిరువళ్లూరు నవీన్‌కుమార్ (26), కేకుల దేవాలకు జీవితఖైదుతో పాటు నగదు దోపిడీకి సంబంధించి పదేళ్లు కఠిన కారాగార శిక్ష రూ.2 వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ ఎడిజి కోర్టు జడ్జి శుక్రవారం తీర్పునిచ్చారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ముద్దాయిలకు కఠిన శిక్ష పడేలా విశేష కృషి చేస్తున్న తిరుపతి జిల్లా పోలీసులను అభినందించారు. ముఖ్యంగా సూళ్లూరుపేటలో 2019 ఫిబ్రవరి 3వ తేదీన జరిగిన గ్యాంగ్ రేప్‌కు సంబంధించిన వివరాలను సీఐ మురళీకృష్ణ వెల్లడించారు. బాధితురాలు, ఆమె స్నేహితుడు ఇద్దరూ రైల్వేస్టేషన్‌లో బెంచ్‌పై కూర్చొని తమ వివాహం గురించి చర్చించుకుంటుండగా, బాధితురాలిని నవీన్‌కుమార్, దేవాలు బెదిరించారు. ఆమె స్నేహితుడిని కొట్టి అతని వద్ద ఉన్న డబ్బులు తీసుకుని పారిపోయారన్నారు. అనంతరం యువతిపై లైంగికదాడి చేసి అక్కంపేట రైల్వేస్టేషన్‌లో వదిలేసి వెళ్లిపోయారని తెలిపారు. ఈ విషయమై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అప్పటి సిఐ కిషోర్‌బాబు కేసు దర్యాప్తు చేసి ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారని తెలిపారు.

## ఖ అధిక ధర ఆశ చూపి సీసాల కొనుగోలు, సూరంపల్లిలో తయారుచేసి ములకలచెరువుకు రవాణా

### శ్రీనివాసరెడ్డి, కళ్యాణ్‌ల రిమాండ్ రిపోర్టులో ఎక్సైజ్ శాఖ

**విజయవాడ,అక్టోబరు 10,పభాతవార్త ప్రతినిధి:**తనకు సీసాలు సరఫరా చేస్తే అధిక లాభాలు ఇస్తానని ఆశపెట్టి నిందితుడు అద్దేపల్లి జగన్మోహన్‌రావు కొనుగోలు చేశాడు. సాధారణంగా ఇచ్చే ధర కంటే ఒక్కో సీసాకు 30 పైసలు అదనంగా ఇచ్చి మరీ తీసుకున్నాడు. నకిలీ మద్యం కోసం కొన్నట్లు తెలిసినా శ్రీనివాస పెట్‌బాటిల్స్ యజమాని...నిందితుడితో కుమ్మక్కై సరుకును మూడు విడతలుగా అందచేసినట్లు శ్రీనివాసరెడ్డి,కళ్యాణ్‌ల రిమాండ్ రిపోర్టులో ఎక్సైజ్ శాఖ పేర్కొంది..కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడలో ఉన్న శ్రీనివాస పెట్‌బాటిల్స్ యజమాని శ్రీనివాసరెడ్డిని...జగన్మోహన్‌రావు సంప్రదించాడు.తనకు 180 ఎంఎల్,200 ఎంఎల్.,పరిమాణం గల సీసాలను తయారుచేసి ఇవ్వాలని కోరాడు. దేనికని శ్రీనివాసరెడ్డి అడిగితే...నకిలీ మద్యం గురించి వివరించాడు. సాధారణంగా ఇచ్చే ధర కంటే ఎక్కువే ఇస్తానని ఆశ చూపించాడు. దీంతో సీసాల సరఫరాకు శ్రీనివాసరెడ్డి అంగీకరించాడు. ఒక్కో సీసాకు రూ.1.30 తీసుకుంటాడు. రూ.1.60 చొప్పున సరఫరా చేసేందుకు అంగీకరించాడు. జీఎస్టీ నంబరు కావాలని పరిశ్రమ యజమాని అడగటంతో ...ధరఖాస్తు చేశారనని త్వరలో వస్తుందని నిందితుడు చెప్పాడు. ఒప్పందం మేరకు మూడు విడతలుగా 1.31 లక్షల సీసాలను తయారుచేసి ములకలచెరువు మండలం నాయునిచెరువుపల్లికి మంత్రి శివప్రసాదరెడ్డి పేరుతో రవాణా చేశాడు.

## అక్రమ బాణాసంచా నిల్వపై దాడులు

### - భారీగా సీజ్ చేసిన పోలీసులు

**తిరుపతి,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళిపండుగ సందర్భంగా తిరుపతినగరంలో అక్రమంగా పటాసులు, బాణాసంచా నిల్వచేసే ప్రాంతాలు ఎక్కువవుతున్నాయి. అక్రమ బాణాసంచా నిల్వవల్ల ప్రమాదాలు జరగవచ్చనే ముందు హెచ్చరికలతో పోలీసులకు సమాచారం అందింది. దీంతో నగరంలోని అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక కంటైనర్, రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక లారీలో అక్రమంగా భారీమొత్తంలో పటాసులు రవాణా చేస్తున్నట్లు పోలీసులు వాటిని సీజ్ చేశారు.

ఈ ప్రాంతాలపై పోలీసులు దాడులు చేసి భారీ మొత్తంలో వాహనాలతోబాటు బాణాసంచా స్వాధీనం చేసుకున్నారు. కాగా అక్రమరవాణాకు సంబంధించి బాధ్యులైన వ్యక్తులపై ఎక్స్‌ప్లోజివ్స్ చట్టం 1884 ఎక్స్‌ప్లోజివ్స్ రూల్స్ 2008 బిఎన్ఎస్ఎస్ ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు.

## భక్తుల ఇబ్బందులపై రియల్ టైం ఫీడ్‌బ్యాక్

### - సిఎం సూచనలు, సమష్టి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం:టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఇటీవల ముగిసిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, అధికారుల సమష్టి సహకారంతో విజయవంతంగా నిర్వహించగలిగామని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రణాళికా బద్దంగా ప్రతి ఒక్కరూ భగవంతునిసేవగా భావించి ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు, తా గ ు నీ ం ు , ఇ త ం ( తా సేవలందించారన్నారు.రానున్న ఏడాది 2026 బ్రహ్మోత్సవాలకు సిసికెమెరాలను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ కేంద్రం, రియల్ టైం ఫీడ్‌బ్యాక్‌తీసుకుని భక్తుల ఇబ్బందులను అంచనావేసి, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని ఇఒ తెలిపారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం వెనుక ఉన్న సహకారం, కృషిపై పోలీస్, టిటిడి విజిలెన్స్, జిల్లా యంత్రాంగం, మీడియాప్రతినిధులతో కలసి తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం సూచనలు,సలహాలతో బాటు సమీక్ష నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఈఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు దిగ్విజయం అయిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలను, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల్లో ఈ సారి ఎటుచూసినా సానుకూల వాతావరణం కనిపించిందని అన్నారు. టిటిడి కల్పించిన సౌకర్యాలపై భక్తులు, గ్యాలరీల్లోని,క్యూలైన్లలో భక్తులు వందశాతం సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హమన్నారు. సిఎం చేసిన పలు సూచనలతో, జిల్లా యంత్రాంగం, టిటిడి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ,భక్తులు, మీడియా సమష్టిసహకారంతో విజయవంతం అయ్యాయన్నారు.

## పలు పోస్టుల ఫలితాలు విడుదల చేసిన ఏపిపిఎస్సీ

**విజయవాడ,అక్టోబరు 10,పభాతవార్త** ప్రతినిధి వైద్యా రోగ్య శాఖలో లైబ్రేరియన్,ఏపీ గ్రౌండ్ వాటర్ సర్వీసులో అసిస్టెంట్ కెమిస్ట్,అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్,ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,ఉద్యోగ నియామక పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. ప్రాథమిక ఎంపిక జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. అటవీ శాఖ సెక్షన్ అధికారి, బీట్,సహాయ బీట్ అధికారి పోస్టులకు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షా ఫలితాలను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ప్రధాన పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల జాజాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

## ముఖ్యమంత్రిగా 15 యేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసిన సిఎంకి శుభాకాంక్షలు :

### హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు 10,పభాతవార్త ప్రతినిధి:** విజన్ 2020 లాంటి కష్టసాధ్యమైన లక్ష్యాలను సునాయాసంగా చేరుకున్న మీ ప్రయాణం ఎందరికో ఆదర్శం.అదే స్ఫూర్తితో విజన్ 2047 లక్ష్యాలను చేరేందుకు మీ ప్రతి అడుగులో మీ వెంట ఉండటం మాకు గర్వకారణంఅకుంఠిత దీక్ష సంకల్పంబలంతోనే ఇంతటి విజయం సాధ్యం మీరు చూపిన మార్గం మీరు అందించే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం నా అదృష్టంసామాన్య స్థాయి నుంచి అసామాన్య స్థాయికి ఎదిగిన మీ ప్రయాణంలో ఇలాంటి మైలురాళ్ళు ఎన్నో దాటాలని ఆకాంక్షిస్తూ అభివందనం' హోంమంత్రి వంగలపూడి అనితపేర్కొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ స్టేట్స్‌మన్, ఒక ప్రతిభావంతుడు శిల్పి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ముందుగానే ఊహించి, ఆధునిక సాంకేతికతతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానాలతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు ఆయన. ఐటి రంగం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన దార్శనికుడు, రైతుకు సాంకేతికతను చేరువ చేసిన సంస్కర్త, యువతకు అవకాశాల ద్వారాలు తెరిచిన మార్గదర్శి చంద్రబాబు గారు అని అన్నారు. ఏ రంగంలో చూసినా ఆయన దూరదృష్టి, కష్టపడే తీరు, పారదర్శక పాలనకు నిదర్శనం. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఈ గవర్నెన్స్, వాటర్ మేనేజ్‌మెంట్, ఫార్మ్ టు మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలను అమలుచేసి రాష్ట్రాన్ని ఆధునిక దిశగా నడిపించారు. ఆయన కలల అమరావతి రాజధాని ఆలోచన,

గ్రామ సచివాలయాల భావన, రైతుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకాలు, ప్రజా కేంద్రిత ఆలోచనలకు ప్రతీకలు అని మంత్రి అభిప్రాయపడ్డారు.

## తిరుపతి గరుడవారధిపై ప్రమాదం - ఇద్దరు యువకులు దుర్మరణం

**తిరుపతి,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో గరుడవారధిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణంపాలయ్యారు. వారధిపై నుండి 50అడుగుల క్రిందపడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తిరుచానూరు మార్గంలోని మార్కెట్‌యార్డు వద్దనుండి తిరుపతి కపిలతీర్థం సమీపం వరకు ఉన్న గరుడవారధిపై ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం చంద్రగిరి కందులవారిపల్లికి చెందిన కనిష్క్(22),కొట్టాలకు చెందిన వాస్తవ్‌కామినేని(22)ఇద్దరూ బుల్లెట్ ద్విచక్రవాహనంపై వారదిపై వస్తుండగా లక్ష్మీపురంకూడలి వద్ద మలుపువద్ద అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో క్రిందపడ్డారు. ఈ ప్రమాదంలో వారధిపై నుండి పడటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాద్ ట్రస్ట్‌కు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. టిటిడి బోర్డుసభ్యుడు దర్శన్ 10లక్షలు రూపాయలు డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆయన బంగ్లాలో కలసి అందజేశారు. బోర్డు సభ్యుడిగా, స్వామివారి సేవకుడిగా తనవంతుగా విరాళాలివ్వడం ఆనందంగా ఉందన్నారు.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని వేడుకున్నట్లు న్యాయమూర్తులు తెలిపారు.శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. కృష్ణమోహన్, జస్టిస్ రవి చెమలపాటి కుటుంబంతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం రాష్ట్ర ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు, కర్నాటకమంత్రి కెహెచ్ మునియప్ప దర్శించుకున్నారు. ఉద యం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా ఆలయం లోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భవిష్యత్తులో భారతదేశం అంతరిక్షంలో నంబర్ వన్‌గా ఉండాలి

### - సతీష్ ధావన్ మూడవ లాంచ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్

**బొబ్బిలి (విజయనగరం జిల్లా) అక్టోబర్ 10 ప్రభాతవార్త:** భవిష్యత్తులో భారతదేశం అంతరిక్షంలో ప్రపంచ పటాలలో నెంబర్ వన్‌గా ఎదగడానికి వడివడిగా అడుగులు వేస్తున్నామని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ మూడవ లాంచ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి రాజా కళాశాలలో సతీష్ థావన్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో అంతరిక్ష వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమికి అతీతంగా జీవించగలిగే మనిషి అంతరిక్షంలో కూడా జీవించడానికి భవిష్యత్తును ఉత్తేజపరిచే కార్యక్రమాలపై మన సైంటిస్టులు పరిశోధనలు జరుపుతున్నారని అన్నారు. దేశానికి యువశక్తి కృషి ఎంతైనా ఉందని శాస్త్ర పరిశోధనా రంగాలలో మరింత లోతైన అధ్యయనం సాధించే విధంగా విద్యార్థులు ఇప్పటి నుంచే భవిష్యత్ ప్రణాళికలు వేసుకొని అంతరిక్షంలో మనిషి జీవన విధానం పూర్తిస్థాయి అధ్యయనం సాగించిన నాడే ప్రపంచ పటంలో మన దేశం అత్యున్నతంగా నిలబడే రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగానికి మన వంతు కృషి చేసినప్పుడే అంతరిక్షాన్ని శోధించడం అంత కష్టమేమి కాదని అన్నారు. నాడు ఆకాశం పైకి వెళ్ళడానికి సాహసించాం నేడు దాని వెనుక ఏముందో శోధిస్తున్నామని అన్నారు. మనిషి జీవనానికి ఇక్కడ యోగ్యత ఉందా లేదా అన్న అంశంపై కృషి చేస్తున్నామని అన్నారు. చంద్రయాన్ మంగళయాన్ మిషన్ ద్వారా రెడ్ ప్లానెట్‌కు చేరి భారత్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆదిత్య ఎల్ వన్ సూర్యుడిని పరిశోధించి భూమిని రక్షించడానికి దోహద పడిందన్నారు. ఈ నెలాఖరుకు గగనయాన్ ప్రయోగం జరుగుతుందని దానికి ముమ్మర పనులు సాగుతున్నాయని దీనిద్వారా దేశానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. భారతీయ అంతరిక్ష పరిశోధనలు ప్రపంచానికి తెలిసే విధంగా సాగుతున్నాయన్నారు.

## భక్తుల అభిప్రాయాలతోనే సంతృప్తిగా సౌకర్యాలు: టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజుకు లక్షమందివరకు వస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన వెనుక భక్తుల అభిప్రాయాలతోనే సాధ్యమవుతోందనేది టిటిడి అధికారుల మాట. ఇదే నిజంచేస్తూ ఇటీవల ముగిసిన తొమ్మిదిరోజుల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం వెనుక భక్తులు ఇచ్చిన సూచనలతోనేననేది అధికారుల వాదన కూడా. ఇకపై రానున్న రోజుల్లోనూ లక్షమందికిపైగా భక్తులు వచ్చినా సాఫీగా, ప్రశాంతంగా సకల సౌకర్యాలు సంతృప్తికరంగా కల్పించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలుచేసేలా చూస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో రోజువారీగా లక్షమందివరకు భక్తులు మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు వీక్షించగా 70వేలమంది వరకు భక్తులు మూలవిరాట్టును దర్శించుకుని సంతృప్తి చెందడం టిటిడి పనితీరుకు నిదర్శనం. భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న వేళ ,ఏరోజుకారోజు పరిస్థితులకు అనుగుణంగా తిరుమల తిరుపతిదేవస్థానం సామాన్యభక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతోబాటు వసతి కల్పనలో మరింత మెరుగైన మార్పులు తీసుకురావడానికి అభిప్రాయసేకరణ తీసుకుంటున్నారు. ఇందుకుసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. తిరుమలలో జరిగే పొరబాట్లు, తప్పులు,వసతి సౌకర్యం ఎలా ఉంది...స్వామివారి దర్శనం బాగా జరిగిందా అనే ప్రశ్నలతో భక్తులనుండి సమాధానాలు తీసుకుంటున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను టిటిడి ఐటి విభాగానికి చేరవేస్తే ఏదేని తీవ్ర సమస్యలు ఉంటే అక్కడ నుండి టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణకు అందుతుంది. క్షేత్రస్థాయిలో ఇఒ,అదనపు ఇఒ చేపట్టాల్సిన మార్పులు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇదీ దోహదపడుతుంది. ఎలాంటి ప్లానింగ్ లేకుండా నేరుగా తిరుమలకు వచ్చిన భక్తులు తొలుత వసతి కోసం, ఆ తరువాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో ఎదురయ్యే సమస్యలపై సూచనలు, అభిప్రాయాలు వస్తున్నాయి. భక్తులు నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఐవిఆర్ఎస్, వాట్సాప్(9399399399), ఈ సర్వే ,శ్రీవారిసేవకులద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 16అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ యాప్‌ను అందుబాటులో ఉంది. ఈ కోడ్‌యాప్‌ను తిరుమలకొండపై ప్రధాన కూడళ్ళలో, వసతికల్పన విచారణ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేశారు. భక్తులు ఈ విధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు,సలహాలు ఇస్తే టిటిడి ఉద్యోగులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించే విధంగా మారింది.రోజువారీగా 80వేలమంది వరకు యాత్రికులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు.వారాంతం శని,ఆదివారాల్లో ఈ రద్దీ మరింతగా పెరిగి 1.20లక్షలమంది వరకు చేరుకుంటున్నారు. సాధారణరోజుల్లోకూడా తిరమలేశుని దర్శనానికి పదిగంటలు సమయం వేచివుండాల్సిన పరిస్థితి ఉంది.



11 -10 pg4.qxd:11 -10 pg4.qxd 1/1/02 7:39 AM Page 1



వార్త

ఏదైనా తీసుకోవడంలో గొప్ప ఏముంది,
ఇవ్వడంలోనే గొప్పతనం అంతా ఉంది.

-బార్లెన్

# వీస్తున్న శాంతి పవనాలు !

ఏమయితేనేం గాజాలో శాంతికపోతాలు ఎగురనున్నాయి. ఎన్నో సంక్షుభిత సమయాలను ఎదుర్కొన్న గాజా ప్రజలకు ఊపిరిపీల్చుకునే సమయం వచ్చింది. గాజా,ఇజ్రాయెల్ మధ్య సయోధ్య కోసం శ్వేతసౌధాధినేత డొనాల్డ్‌ట్రంప్ 20 సూత్రాల శాంతి ప్రణాళిక ప్రవచించారు. ట్రంప్ చెప్పారంటే ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుఅయినా హమాస్ సంస్థ అయినా చెప్పినట్లు వినాల్సిందే. కాస్త అటూ ఇటూ నసుగుడు కార్యక్రమం ఉన్నా అదే ఫైనల్. అన్నీ అనుకున్నట్లు శాంతియుత మార్గంలో జరిగితే 'పాలస్తీనా' సమస్య ఓ కొలిక్కి వచ్చినట్లే. ఆ దేశాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించే అవకాశం లేకపోలేదు. ఇక ఇక్కడ సమస్య అంతా ఏది ముందు ఏది తర్వాత అనే అంశాలపై ఆధారపడి ఉంది. ఒకవేళ తన మాట పెడచెవిన పెడితే హమాస్ ఇక నిద్రలేని రాత్రుళ్లు చూడాల్సిందే. 'నరకం' చూపిస్తామని ట్రంప్ ఏకపక్షంగానే హమాస్‌ను హెచ్చరించడంతో చివరాఖరి ప్రయత్నంలో హమాస్ దిగివచ్చింది. ట్రంప్ జోక్యం చేసుకున్న సమయంలోనూ ఆ తర్వాత గాజాపై ఇజ్రాయెల్ దుర్మార్గపు దాడులకు తెగపడింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 31 మంది పాలస్తీనియున్లు చనిపోయారు. నెటి జరిమ్ కారిడార్ వద్ద ఆహార పంపిణీ కేంద్రానికి చేరుకున్న 17 మందిపై ఇజ్రాయెల్ దాడులు చేసి చంపేసింది. గాజా విషయంలో ట్రంప్ ఒత్తిడి కారణంగానే హమాస్ లొంగినట్లయింది. ఈ అక్టోబరు 7నాటికి రెండేళ్లు నిండిన గాజా-ఇజ్రాయెల్ యుద్ధానికి ఎలాగైనా ముగింపు పలకాలన్న అంశం మంచిదే అయినా ట్రంప్ ప్రతిపాదనలు తొలుత పాలస్తీనా ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయి. అది శాంతి ప్రణాళిక కాదు. కేవలం లొంగుబాటుకు ఎత్తుగడలేనని భావించారు. పాలస్తీనాకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించేందుకు నెతాన్యాహు ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించరని వారి సంపూర్ణ విశ్వాసం. కాగా ఈ ప్రతిపాదనలను ఈజిప్ట్, జోర్డాన్, ఇండోనేషియా, పాకిస్థాన్, తుర్కియే, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్, ఎమిరేట్స్, చైనా, రష్యా, భారత్‌తోపాటు యూరప్ దేశాలు కూడా సమర్థించాయి. హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు ఇకపై ఆపివేసేందుకు నెతాన్యాహు, సహకరిస్తారని స్పష్టంగా చెప్పడంతో హమాస్ తన వద్దనున్న బందీలందరినీ విడుదల చేసేందుకు ఒప్పుకుంది. గాజాలో అధికారాన్ని స్వతంత్ర పాలస్తీనా గ్రూపులకు అప్పగించే విషయంలో కూడా సానుకూలంగా స్పందించింది. కాగా హమాస్ ప్రకటనలో 'ఆయుధాల అప్పగింత' అంశం పేర్కొనలేదు. అలాగే గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించినట్లు లేదు. అంటే ఇన్నాళ్లూ ఉప్పునిప్పులా ఉన్న రెండు వర్గాల మధ్య ఇలాంటి అనుమానాలు తలెత్తకతప్పదు. కాల్పుల విరమణ, బందీల విడుదల ప్రధాన లక్ష్యంగా గాజా యుద్ధ పరిసమాప్తి కోసం హమాస్, ఇజ్రాయెల్ మధ్య చర్చలు జరిగాయి. ఒకవక్క ట్రంప్ శాంతి ప్రతిపాదనలు, ఉభయ పక్షాల మధ్యవర్తిత్వం వంటి ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలోనూ ఇజ్రాయెల్ గాజా మీద దాడులుఆపలేదు. ఈ సందర్భంగా ఈ వారంలో కనీసం 65మంది పాలస్తీనియన్లు హతమయ్యారు. వారి మృతికి నిరసనగా టర్కీయేలోని అంకారా, ఇస్తాంబుల్,నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లోనూ భారీస్థాయిలో ప్రదర్శనలు జరిగాయి. ఒకానొకప్పుడు గాజా సర్వనాశనానికి అమెరికా ఆయుధ సంపత్తినందించింది. ఇప్పుడదే సందర్భంలో శాంతి సందేశాలు శాంతిప్రణాళికలు రూపొందిస్తున్న ట్రంప్‌లో తానొక శాంతి పరిరక్షకుడన్న కీర్తి సాధించుకోవాలన్న తపన కనపడుతోంది. నిజానికి అమెరికా అండలేకుండే 'గాజా'పై ఇజ్రాయెల్ తలపడేదే కాదు. కానీ ఇప్పుడు మరోలా అయితే అది సంధికోసమే కనుక స్వాగతించాల్సిందే. గాజా యుద్ధంలో ఇంతవరకు 67వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ యుద్ధకాంక్షకు బలైపోయారు. దాదాపు 1.70 లక్షల మంది క్షతగాత్రులుగా మిగిలారు. యుద్ధ విమానాల ధాటికి గాజాలో ఇళ్లు భవన నిర్మాణాలు దెబ్బతిన్నాయి. 20 లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో ఆకలి దప్పులతో అలమటిస్తున్న బాధితులకు ఏ 'మాగ్నాకార్టా'లు గ్యారంటీలు ఇవ్వలేకపోయాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధమేఘాలు పటాపంచలౌతాయి. ఒకవేళ ఇప్పటికిప్పుడు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా ప్రకటించినా దాని పునర్నిర్మాణానికి ఖర్చెంతో ఎవరూ లెక్క కట్టలేదు. ఇవన్నీ బేరీజు చేసుకునే కాబోలు ఒకరిపై ఒకరు ఆగ్రహావేశాలు వ్యక్తం చేసుకునే రెండు దేశాలు ఇప్పుడు శాంతి మంత్రం పఠిస్తున్నాయి. శాంతిఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈజిప్టులోని షార్మ్‌ఎల్. షేక్ బీచ్ రిసార్టులో ముఖాముఖీ చర్చలు ఫలప్రదమయ్యాయి. వీరిరువురూ ఒప్పందం సంతకాలైన విషయాన్ని ట్రంప్ తన సోషల్‌మీడియా 'ట్రూత్'లో వెల్లడించారు. దీర్ఘకాలిక శాంతి సాధించే క్రమంలో ఇది తొలి అడుగని ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్‌కిది దౌత్యపరమైన విజయమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. ఈ ఒప్పందంలో పాలుపంచుకున్న వారిని భారత ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. తాను 'శాంతి' చేకూర్చిన ఎనిమిదో యుద్ధ విరమణ ఒప్పందమని ట్రంప్ స్పష్టం చేశారు. ఆయన దృష్టి మాత్రం నోబెల్ బహుమతి మీదనే ఉందనుటలో సందేహంలేదు. ఈసారి కాకుండా వచ్చే ఏడాదైనా వస్తుందన్న ఆశాభావంతో ఉన్నారు. పరస్పర బందీల విడుదల, గాజాకు మానవతా సాయం అందించే విషయంలో ఎలాంటి తకరారుకు ఆస్కారమివ్వకుండా సహకరించుకోగలిగితే ఆయా దేశాలు సుభిక్షంగా వర్ధిల్లుతాయి.



ఇతరులు తినేందుకు బతుకుతారు,
కానీ నేను బతికేందుకు మాత్రమే
తింటాను.

సోక్రటీస్



ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు
కష్టపడకపోవచ్చు. కానీ
సంతోష పెట్టేటప్పుడు మాత్రం
నువ్వు తప్పక సంతోషంగా
ఉంటావు.

సిసిరో

## ప్రజావాక్కు



### స్కూల్ యాజమాన్యాల బకాయిల భారం

రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంలో ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు స్కూల్ యాజమాన్యాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా ఈ పథకంలో ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో అనేక స్కూళ్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యాజమాన్యాలు విద్యార్థుల ఫీజులు, పాఠ్యపుస్తకాలు, సిబ్బంది వేతనాలు వంటి ఖర్చులను ముందుగానే భరించగా, ప్రభుత్వం నుండి వచ్చే చెల్లింపులు ఆలస్యమవడం వల్ల నిర్వహణ కష్టతరం అయింది. కొన్ని స్కూళ్లు రుణాలు తీసుకుని వ్యవహరిస్తుండగా, మరికొన్ని పాఠశాలలు పథకం కింద కొత్త అడ్మిషన్లు తగ్గిస్తున్నాయి. ప్రభుత్వం త్వరగా బకాయిలను చెల్లించి, పథకాన్ని సజావుగా కొనసాగించాల్సిన అవసరం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### శిథిలావస్థలో విద్యా వనరుల కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. నిత్యం మండల విద్యావనముల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడుకూలిపోతుందో అనేటువంటి ఆందోళనలమధ్యమండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలలకు సరఫరాఅయ్యే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు ఇతర సామాగ్రి ఈ మండల విద్యా వనరుల కేంద్రంలోనే నిలువ చేస్తారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### బదలీ ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 జూన్ నెలలో జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొంది రిలీవర్ లేక రిలీవ్ కాని ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు. డిఎస్సీ నియామకాలు చేసేటపుడు డిఎస్సి టీచర్లు మరియు ప్రత్యామ్నాయంగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం ద్వారా ఖాళీలను భర్తీ చేసి బదిలీ పొందిన వారందరిని రిలీవ్ చేస్తామని ప్రభుత్వం తెలియజేసింది. ప్రస్తుతం డిఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి అక్టోబర్ 13 నుంచి విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. డీఎస్సీ 2025 నియామకాలు పూర్తి కావస్తోంది. అంతర్ జిల్లా బదిలీలు పూర్తయ్యాయి, వారు కూడా కొత్త స్థానాల్లో చేరారు. కానీ 2025 ఉపాధ్యాయ ఉపాధ్యాయులు రిలీవర్ లేక పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారు. ఇది అన్యాయం. కాబట్టి ప్రభుత్వం తగు ప్రత్యామ్నాయ మార్గాలు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### పౌరసత్వం ముఖ్యం

బీహార్ వలసలు ఆ రాష్ట్ర పౌరులను దేశ పౌరులుగా నిరూపించుకోవలసిన స్థితికినెట్టివేశాయి. ఇది చాలాబాధాకరం. అస్సాంలో కూడా ఇదే రకమైన స్థితిని కలుగజేశారు. అయితే వేరే మతాల వారిని ఏరివేయలి అన్న వారి కాంక్షలేమి తీరలేదు. చాలా మంది హిందువులు అస్సాం లెక్కల ప్రకారం ఈ దేశ పౌరులుగాకాకుండాపోతున్నారు. అంటే ఎన్సీసీర్ పద్ధతి విఫలం అయినట్టే ఉంది. కాదు కాదు తోస్తున్నది. ఒక పౌరుడికి తాను నివసించిన రాష్ట్రంతో కొన్ని జ్ఞాపకాలు కలిగి ఉంటాడు. కాబట్టి పౌరసత్వం ఓటు హక్కు కోల్పోవడానికి ఇష్టపడరు.

-భారత అవినాష్, జనగామ

### వృక్షో రక్షతి రక్షితః

శబ్ద,వాయుకాలుష్యంతో మానవుడుకకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతిసరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపు పయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్నవిషయంఆందోళనకరం. ఇదిముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంతభయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమితల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అభివృద్ధి నెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టే పనులు ఇక నుంచి అయినా మానుకోవాలి.

-ఎం. రాజేష్ నల్గొండ

మనవి: ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విద్యాదీపాలను ఆర్పుతున్నదెవరు?

**ప్రధానంగా తలతాకట్టు పెట్టి,కడుపు కట్టుకొని, అప్పో సొప్పో చేసి లక్షలాదిరూపాయలు తల్లిదండ్రులు తమభవిష్యత్‌కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులు అన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనస్సు కెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఈ విషయం కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థ మైనా యజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థల్లో ప్రవేశం దొరికినా అక్కడ బోధనా పరిస్థితులు, విధానాలలో ఇమడలేకపోతున్నారు. ఈ చావులకు ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి.**

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నాయి. కని,పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో కోలుకోలేని విషాదాన్ని నింపుతూ కనుమరగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు పైకి కన్పిస్తున్నా విద్యావిధానం, ఒత్తిడిని తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఈ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యం పాలై తనువు చాలిస్తుంటే మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా పాలకులకు తెలియందికాదు. ఈ చావులను ఆపేందుకు ప్రభుత్వాలు కూడా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ విషయంలో స్వయంగా స్పందించి ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో వివరిస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాసారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని విశ్లేషించారు. ఇలా ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఇవి యేడాదియేడాదికి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం కారణంగా జరుగుతున్న రైతులు, రైతుకూలీల బలవన్మరణాల కంటే ఈ భావిభారత పౌరుల మరణాలే అధికంగా ఉండడం అందరిని కలచివేస్తున్నది. తాజాగా జాతీయ నేర గణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి విడుదల చేసిన లెక్కల ప్రకారమే దేశంలో 2023లో దేశవ్యాప్తంగా పదమూడువేల ఎనిమిదివందల తొంభైరెండు మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడగా ఇందులో బాలురు ఏడువేల మూడువందల ముప్పై మంది, బాలికలు ఆరువేల ఐదువందల యాభైతొమ్మిది, మరో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇది రైతులు, రైతుకూలీల ఆత్మహత్యల కంటే దాదాపు 29 శాతం అధికంగా ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. రైతుల ఆత్మహత్యలు పదిహేడు రాష్ట్రాల్లో, ఐదు కేంద్రపాలిత ప్రాంతాలకే పరిమితం కాగా, విద్యార్థుల మరణాలు దేశమంతా విస్తరించాయి. మరొకపక్క పాలకులు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఎంతో కొంతమేరకు రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పడుతుంటే విద్యార్థుల ఆత్మహత్యలు మాత్రంగణనీయంగా పెరిగిపోతున్నాయి. 2017-2023 వరకు ఏడేళ్ల కాలంలో తొమ్మిదివేల తొమ్మిదివందల ఐదు నుంచి పదమూడువేల ఎనిమిది వందల తొంభైరెండుకు పెరిగింది. ఇలా యేడాది యేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. ఇవి ప్రభుత్వ అధికార లెక్కలు మాత్రమే. ప్రభుత్వ దృష్టికి రాకుండా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు చాలా ఉన్నాయి. అవి వెలుగుచూడకపోవడానికి కారణాలెన్నో ఉన్నాయి. శిక్షణా సంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటాదాదాపు రెండులక్షల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతి యేడాది పదుల సంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. విద్యా





ర్థులు భవనాలపై నుంచి దూకి ఆత్మహత్యలు చేసుకోకుండా భవనాల చుట్టూ ఇనుప వలలు కట్టడం, బందోబస్తు ఏర్పాటు చేయడం ఒకవేళ దూకినా కిందపడి దెబ్బలుతగలకుండా వలలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారే తప్ప మూలాల్లోకి వెళ్లడం లేదు. ఈ యేడాది ఇప్పటికే అక్కడ ఇరవైమందికిపైగా ఆత్మహత్యలు చేసుకున్నట్లు అనధికార వార్తలు చెబుతున్నాయి. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థుల్లో కూడా కొందరు ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. దేశంలో 2018-23 వరకు ఐఐటిలోచదువుతున్న మెరికల్లాంటి ముప్పైమూడు మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎందుకు జరుగుతున్నది? ఈ మారణహోమం ఆగదా? ఆపలేరా? అనే ప్రశ్నలకు జవాబు దొరకడం లేదు. విద్యావిధానంలో ఉన్న లోపాల వల్లనే జరుగుతున్నాయనేది కొందరు విద్యారంగ నిపుణల వాదన. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అలవంబించేవారు నలంద, తక్షశిల తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేవారు. అప్పటి తరగతి గదుల్లో తక్కువగా బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. మారుతున్న కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆత్రుత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగామారింది. అందుకోసం తల్లిదండ్రుల త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే కడుపుచేతపట్టుకొని పుట్టి పెరిగిన ఊరును, ఇంటిని వదిలి పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్న, చితక ఉపాధితో అర్థాకలితో జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే తాము కోరుకున్న విద్యాలయాల్లో కావాల్సిన కోర్సుల్లో సీటు దొరుకుతుందన్న ప్రచారం పెరిగిపోయింది. మరొకపక్క ఇంజినీరింగ్,ఐఐటి, మెడిసిన్ వంటి ఉన్నత విద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేకవిదేశాల్లో జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి సుస్థిరత సుఖాన్నిపొందాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ముచేసుకోవడానికి కొన్ని కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్ విద్య ఐదులక్షల నుండి పదిహేను లక్షల వరకు కూడా చెల్లించేవారు ఉన్నారు. తమ కాలేజీల్లో చదివినవారికి ర్యాంకులు, సీట్లువస్తాయనే భ్రమలు కల్పిస్తున్నారు. తమ కాలేజీల్లో మొత్తం ఎంత మంది చదివితే ఎందరికి ఉన్నత ర్యాంకులు వస్తాయో చెప్పరు. మంచిర్యాంకులు వచ్చినవారి ఫొటోలు మాత్రమే ప్రకటిస్తారు. ఇకపిల్లలపైపడుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఆటపాటలు లేవు. ఆటస్థలాలే కనుమరుగైపోయాయి. మరోధ్యాస, వ్యాపకానికి అవకాశంలేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. ఆ మానసిక ఒత్తిడి తట్టుకోలేక అశాంతిని భరించలేక ఇటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదువులు అర్థంకాక తమలో తాము నలిగినలిగి విపరీతమైన టెన్షన్‌కుగురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడవలసి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి తనువులు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టు పెట్టి,కడుపు కట్టుకొని, అప్పోసొప్పో చేసి లక్షలాదిరూపాయలు తల్లిదండ్రులు తమభవిష్యత్‌కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులు అన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనస్సు కెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకుగురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఈ విషయం కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమైనా యజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థల్లో ప్రవేశం దొరికినా అక్కడ బోధనా పరిస్థితులు, విధానాలలో ఇమడలేకపోతున్నారు. ఈ చావులకు ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధాన రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న యువతీయువకులను దేశం కోల్పోతుంది. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు.

# పోషకాహారాన్ని అందరికి అందివ్వాలి


వి. వరదరాజు

ఇండియా రోజుకు 58కోట్ల లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తోంది. పాలఉత్పత్తిలో మొదటి స్థానం మనదే. ప్రజలందరికి పోషకాహార అవసరం తీర్చే స్థాయికి చేరాం. ఇదొక శుభ పరిణామం. ఉత్పత్తిలో ముందు వున్నాం. కానీ వినియోగ వ్యత్యాసాలు అపరిమితం. అందరికి, ముఖ్యంగా పోషకాహార లేమితో బాధపడుతున్న వారికి పాలు అందేలా పంపిణీపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తే ఆరోగ్య భారతిగా అవతరిస్తుంది. ఆ కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలి. పాలల్లో మాంసకృత్తులు, కాల్షియం,పిండి పదార్థాలు, విటమిన్ ఏ, బి12 వంటి పలు పోషకాలు వున్నాయి. అందుకే వీటిని సంపూర్ణ ఆహారం అన్నారు ఆరోగ్య నిపుణులు. ఇవి పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లల్లో పెరుగుదల మందగింపు, వయసుకు తగ్గ పొడవు బరువు పెరగకపోవడం వంటి పోషకాహార లోపాలు పాలు సరిచేయగలవని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ సగటు పాల ఉత్పత్తి 322 గ్రామాలుంటే, దేశంలో వాటి సగటు లభ్యత 459 గ్రాములుగా వుంది. సగటు పాల లభ్యత కంటే మూడు, నాలుగు రెట్లు అధికంగా ధనికులు వాడుతున్నారని జాతీయ శాంపిల్ సర్వే లెక్కించింది. పేదల వినియోగం కూడా పెరిగింది. కానీ పేదల్లో అత్యంత బీదలైన 30 శాతం మంది జాతీయ పాల ఉత్పత్తిలో కేవలం18శాతం మాత్రమే వాడుతున్నారని గృహ వినియోగ సర్వే పేర్కొన్నది. సర్వే ఇంటి వాడకం గూర్చి మాత్రమే తెలియజేస్తుంది. వ్యాపార వినియోగం లెక్కింపు కూడా అవసరం. హోటళ్లు, బేకరీలు,మిఠాయి దుకాణాలు, భారీఆహార పరిశ్రమలు పాలతో అనేక తినే, త్రాగే పదార్థాలు తయారు చేస్తున్నాయి. అమ్మకం చేస్తున్నాయి. వీటి వినియోగంలో కూడా పట్టణ ప్రజలే ముందుండడం సహజమే కదా! ప్రాంతానికి ప్రాంతానికి పాల వాడకంలో అంతరాలు వున్నాయి. కొన్ని సామాజిక వర్గాల వినియోగం చాలా తక్కువగావుంది. గ్రామీణ పట్టణాల మధ్య కూడా వినియోగ తేడాలున్నాయి. పల్లెల్లో పాల ఉత్పత్తి ఎక్కువ వున్నా, అక్కడి వినియోగం తక్కువ. సగటు వినియోగం గమనిస్తే పట్టణ వాసులు గ్రామీణుల కంటే 30 శాతం ఎక్కువగా తీసుకొంటున్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో రకమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. పాల వినియోగ గృహ సర్వే ఈ విషయం రూఢి కవించింది. పోషకాహార లోప నివారణకు జాతీయ పోషకాహార సంస్థ సూచనను గమనంలోకి తీసుకోవాలి. పెద్దగా కష్టం చేయని వ్యక్తికి రోజుకు పావు లీటర్ పాలు సిఫారసు చేసింది. ఈ సిఫారసు ప్రకారం ప్రతి కుటుంబం పాలు వినియోగించాలంటే 70శాతం కుటుంబాలు పాలకోసం వారి ఆదాయంలో 10నుండి 30 శాతం వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని అంచనా. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు, ముసలివారికి పాలు చాలా అవసరం. పాలరేటు, లభ్యతలు, సరఫరా లేమిలు, అవగాహనా లోపాల వలన అవసరమైన వారికి అందకుండాపోతున్నాయి. అందరికి అందేలా పంపిణీ విధానం రూపొందించాలి. ప్రధానమంత్రి పోషణ కార్యక్ర మాన్ని బలోపేతం చేయాలి. గుజరాత్, హర్యానా, కర్ణాటక, తెలంగాణలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలపొడి పిల్లలకు అందిస్తున్నాయి. ఇది ఒక కుటుంబ పోషకాహార అవసరానికి చాలవు. ఒక కుటుంబానికి ఇచ్చే పాలపొడిని ప్రభుత్వం పెంచి ఇవ్వాలి. చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలు ఆర్థికవనరులు లేక కుటుంబం పోషకాహార పంపిణీని నిలిపివేసాయి. ఈ కార్యక్రమం కోసం ఫండ్స్ కేటాయిస్తే మంచి ఫలితాలొస్తాయి. ప్రభుత్వాలు ఆర్థిక వనరుల సమీక రణకోసం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి. దేశంలో వందలాది కో ఆపరేటివ్ పాలసం ఘాలు పనిచేస్తున్నాయి. ఆయాప్రాంత లబ్ధిదారులకు కూపన్లు లేదా మంత్లీ కార్డులు అందించి నేరుగా కోపరేటివ్ సంఘాలకు పంపిణీ అప్పగించినా పంపిణీ ఖర్చులు తగ్గుతాయి. ఆ కోఆపరేటివ్స్ ఆదాయం కూడా పెరుగుతుంది.

# నోబెల్ గ్రహీతలు.. శారీరక 'శాంతి' పరిరక్షకులు

డి జె మోహన రావు

ఫిజియాలజీ లేదా మెడిసిన్‌లో నోబెల్ బహుమతి అందుకున్న మేరీ ఇ. బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్‌స్‌డెల్, షిమోన్ సకాగుచిలు చేసిన పరిశోధన, మన రోగనిరోధక వ్యవస్థ పనితీరు గురించి ప్రాథమిక ఆలోచననే మార్చివేసింది. వారి ఆవిష్కరణ నియంత్రణ వ్యవస్థ (టిరెగ్స్) మన శరీరంలో ఎంత ముఖ్యమో నిరూపించింది. టిరెగ్స్ అంటే రెగ్యులేటరీ టి కణాలు. వీటిని మన శరీరంలోని ప్రత్యేకమైన 'భద్రతా సిబ్బంది'గా లేదా 'శాంతి పరిరక్షకులు'గా పోల్చవచ్చు. మన రోగనిరోధక వ్యవస్థలో ఉన్న ఇతర టి కణాలు అంటే శత్రువులను చంపేవి పొరపాటున మన శరీర భాగాలనే స్నేహితులను శత్రువులుగా గుర్తించి దాడి చేయకుండా, ఈ టిరెగ్స్ కణాలు 'బ్రేకులు' వేసి వాటిని అదుపు చేస్తాయి. ఇది నిష్క్రియమైన రక్షణ నుండి చురుకైన నియంత్రణకు మారిన గొప్పమార్పు. ఈ ఆవిష్కరణలు మానవాళికి ప్రధానంగా రెండు రంగాలలో అపారమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. మొదటగా ఆటో ఇమ్యూన్ వ్యాధులకు శాశ్వత ఉపశమనం కలిగించబోతుంది. ఈరకమైన వ్యాధులు అనేవి రోగనిరోధక వ్యవస్థ నియంత్రణ కోల్పోయి, తమ శరీర భాగాలపైనే దాడి చేయడం వల్ల వచ్చే తీవ్రమైన సమస్యలు. వీటిలో రుమటాయిడ్‌ఆర్థరైటిస్, టైప్ 1 డయాబెటిస్, లూపస్ వంటి వ్యాధులు కోట్లాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. బహుమతి పొందిన వారిలో ఒకరైన సకాగుచి 1995లో టిరెగ్స్ను కనుగొని అవి చురుకుగా ఈ స్వీయదాడిని అణచివేస్తాయని నిరూపించారు. ఆ తర్వాత బ్రంకోవ్, రామ్‌స్‌డెల్ శాస్త్రవేత్తలు ఎఫ్‌ఓఎక్స్‌పి3 అనే ఒకే ఒక్క జన్యువు ఈ టిరెగ్స్ తయారీని, వాటి శక్తిని నియంత్రించే ముఖ్యమైన 'మాస్టర్ స్విచ్' అని గుర్తించారు. ఈ స్విచ్‌లో లోపంవస్తేనే ఐపిఈఎక్స్ వంటి ప్రాణాంతక ఆటో ఇమ్యూన్ రుగ్మతలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ జ్ఞానాన్ని ఉపయోగించి, శాస్త్రవేత్తలు ఇప్పుడు టిరెగ్ కణ చికిత్స అంటే టిరెగ్ సెల్ థెరపీ అనే సరికొత్త చికిత్సా విధానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఈ చికిత్సలో రోగి నుంచి టిరెగ్స్ను తీసుకొని ప్రయోగశాలలో వాటి సంఖ్యను పెంచి తిరిగి రోగికి ఎక్కిస్తారు. ఇది రోగనిరోధక సమతుల్యతను పునరుద్ధరించి ఆటో ఇమ్యూన్ వ్యాధులను తగ్గించడానికి, అలాగే అవయవ మార్పిడి తర్వాత శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా అడ్డుకోవడానికి చాలా సహాయపడుతుంది. ఇక రెండో ప్రయోజనానికి వస్తే క్యాన్సర్ పోరాటంలో 'టిరెగ్స్' పాత్ర అపారం.



మేరీ ఇ. బ్రంకోవ్ | ఫ్రెడ్ రామ్‌స్‌డెల్ | షిమోన్ సకాగుచిలు

కేన్సర్ కణితి రక్షణ వ్యూహంలో విప్లవాత్మకమైన మార్పును ఈ ఆవిష్కరణ ఉపయోగబడుతుంది. సాధారణంగా మన రోగనిరోధక వ్యవస్థలో ఉండే ఇతర టి కణాలు దేహ సైనికులుగా క్యాన్సర్ కణాలను ప్రమాదకరమైన శత్రువులుగా గుర్తించి, వాటిని చంపడానికి ప్రయత్నిస్తాయి. కానీ, ఈ పోరాటంలో రెగ్యులేటరీ టి కణాలు జోక్యం చేసుకొని క్యాన్సర్‌కు అనుకూలంగా పనిచేస్తాయి. క్యాన్సర్ కణం చాలా తెలివైంది. ఇది తన చుట్టూ ఒక ప్రత్యేక వాతావరణాన్ని అంటే మైక్రో ఎన్విరాన్‌మెంటును సృష్టిస్తుంది. ఈ వాతావరణంలో అది టిరెగ్స్ను పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తుంది. ఈ టిరెగ్స్ కణితి ప్రాంతంలోకి రాగానే అవి చురుకుగా ఉంటూ, మిగతా సైనికులాంటి యాంటీట్యూమర్ టి కణాలుకు 'బ్రేకులు' వేస్తాయి. దీనివల్ల క్యాన్సర్ కణాలను చంపడానికి ప్రయత్నిస్తున్న శక్తివంతమైన కణాలు బలహీనపడతాయి లేదా వాటి పనిని పూర్తిగా ఆపేస్తాయి. టిరెగ్స్ కొన్ని రకాల రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థలోని కణాలకు 'దాడి ఆపండి,ఇక్కడ అంతా శాంతంగా ఉంది' అనే సంకేతాన్ని అందిస్తాయి. దీనిద్వారా క్యాన్సర్ కణాల చుట్టూ ఒక బలమైన రక్షణ వలయం లేదా నియంత్రణ వలయం ఏర్పడుతుంది. ఫలితంగా రోగనిరోధక వ్యవస్థ క్యాన్సర్ కణాలను శత్రువులుగా గుర్తించదు. ఒకవేళ గుర్తించినా దాడి చేయలేదు. అప్పుడు క్యాన్సర్ కణాలు సులభంగా ఎదుగుతాయి. దీనినే ఇమ్యూన్ ఎవేషన్ అంటే రోగనిరోధక శక్తి నుండి తప్పించుకోవడం అంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ అంటే రోగనిరోధక శక్తిని పెంచి క్యాన్సర్‌ను చంపే చికిత్సలు చాలా శక్తివంతమైనవిగా పరిగణించబడుతున్నాయి. కానీ, ఈ టిరెగ్స్ వాటి ప్రభావానికి అడ్డుగా నిలుస్తున్నాయి. చెక్‌పాయింట్ ఇన్హిబిటర్లు వంటి చికిత్సలు, క్యాన్సర్‌పై దాడి చేయకుండా టి కణాలను అడ్డుకునే 'లాక్‌లను' తెరుస్తాయి. కానీ,కణితి ప్రాంతంలో టిరెగ్స్ ఎక్కువగా ఉంటే, అవి ఎన్ని లాక్‌లు తెరిచినాసరే, చురుకుగా ఉంటూ రోగనిరోధక శక్తిని అణచివేస్తాయి. కార్‌టి లాంటి కణచికిత్సలలో కూడా బయట నుంచి ఎక్కించిన శక్తివంతమైన టికణాలు లోపలికి వెళ్లిన తర్వాత అక్కడి టిరెగ్స్ ప్రభావంవల్ల బలహీనపడతాయి,లేదా వాటిశక్తిని కోల్పోతాయి. ఈ అడ్డంకిని అధిగమించడం ఇప్పుడు క్యాన్సర్ పరిశోధనలో అతిపెద్ద లక్ష్యం. శాస్త్రవేత్తలు రెండు ప్రధాన వ్యూహాలను అనుసరిస్తున్నారు. ఈ పరిశోధన విజయవంత మైనప్పటికీ ఈ చికిత్సలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటు లోకి రావాలంటే కొన్ని పెద్దసవాళ్లను అధిగమించాలి. ఇప్పు డు వాడుతున్న టిరెగ్స్ చికిత్స కంటే, మరింత మెరుగైన కార్-ట్రెగ్స్‌ను తయారు చేయాలి. ఇవి కేవలం దెబ్బతిన్న శరీర ప్రాంతంలో మాత్రమే పనిచేస్తాయి. తద్వారా ఇతర చోట్ల రోగనిరోధక శక్తి అణచివేసే ప్రమాదం తగ్గుతుంది. ఒక రోగి రక్తకణాల నుండి ఈ టిరెగ్స్ను వేరుచేసి, అభి వృద్ధి చేయడం చాలా సంక్లిష్టమైన ఖరీదైన ప్రక్రియ. ఈ ప్రక్రియవేగంగా తక్కువ ఖర్చుతో జరగాలంటే, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలను పారిశ్రామికం గా మందుల

11-10Pg5.qxd:11-10Pg5.qxd 1/1/02 6:28 AM Page 1



# 50 సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు..

## జాబితాలో భారతీయులు!

**వాషింగ్టన్, అక్టోబరు 11:** ఇరాన్ నుంచి చమురు కొనుగోలు, మార్కెటింగ్ చేస్తున్నారన్న అభియోగాలపై 50కి పైగా సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు విధించింది. ఈ జాబితాలో భారతీయుల పేర్లు కూడా ఉండటం గమనార్హం. అమెరికా ట్రెజరీ కార్యాలయం ఈ విషయాన్ని ఓ ప్రకటనలో వెల్లడించింది. కొందరు బిలియన్ డాలర్ల విలువైన ఇరాన్ చమురు, లిక్విడ్ గ్యాస్ కొనుగోలు, మార్కెటింగ్‌తో దాని పాలనకు ఆదాయాన్ని సమకూరుస్తున్నారని అందులో పేర్కొంది. దీంతోపాటు అమెరికాకు వ్యతిరేకంగా తీవ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్నారని ఆరోపించింది. ఈ సందర్భంగా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇంధన ఎగుమతులను నిర్వీర్యం చేయడంతోపాటు దానికి అందే నగదు ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ ఆధ్వర్యంలోని పరిపాలన అమెరికాను బెదరించే ఉగ్రవాద గ్రూపులకు నిధులు అందకుండా దెబ్బతీయడమే లక్ష్యంగా ఉందన్నారు. అమెరికా తాజాగా విధించిన ఆంక్షల జాబితాలో భారతీయులైన వరుణ్ పులా, సోనియా శ్రేష్ఠ, అయ్యప్పన్ రాజాలు కూడా ఉన్నారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను తరలించే షిప్పింగ్‌కు సంబంధించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీరి ప్రమేయం ఉన్నందున ఈ ఆంక్షలు విధించినట్లు ట్రెజరీ తెలిపింది. డిపార్ట్‌మెంట్ వివరాల ప్రకారం.. వరుణ్‌పులా సంస్థకు చెందిన ఓ నౌక గతేడాది జూలైలో ఇరాన్‌కు చెందిన నాలుగు మిలియన్ బ్యారెల్స్ ఎల్‌పిజీని చైనాకు రవాణా చేసినట్లు తెలుస్తోంది. అయ్యప్పన్ రాజా సంస్థకు చెందిన నౌక కూడా ఏప్రిల్‌లో ఇరాన్‌కు చెందిన ఎల్‌పిజిని చైనాకు రవాణా చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. సోనియా శ్రేష్ఠకు చెందిన సంస్థ కూడా టెల్‌అవీవ్ ఎల్‌పిజిని పాక్‌కు రవాణా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే యుఎస్ ట్రెజరీ వీరిపై ఆంక్షలు విధించింది.



# 'శాంతి' వెనుక రాజకీయమేనా?

## ట్రంప్ సహా శ్వేతసౌధం ప్రతినిధుల విమర్శలు

### గడువు దాటాకే తమకు ఎండార్స్‌మెంట్‌లు వచ్చాయన్న నోబెల్ కమిటీ చైర్మన్

**స్టాక్‌హోమ్, అక్టోబరు 10:** ప్రతి ఏటా విభిన్నరంగాల్లో అత్యుత్తమసేవలందించిన వ్యక్తులు,సంస్థలకు ఇచ్చే నోబెల్ పురస్కారాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెదవి విరిచారు. నోబెల్ పురస్కారాల్లో రాజకీయాలే ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోందని ట్రంప్ సహా శ్వేతసౌధం కూడా విమర్శలుచేసింది. శాంతికంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు మరోసారి నిరూపించిందని వైట్‌హౌస్ స్పందించింది. నోబెల్ శాంతిపురస్కారాన్ని వెనిజులా ప్రతిపక్ష నేత మానవహక్కుల కార్యకర్త కొరినా మచాడోకు ప్రధానం చేస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించినప్పటినుంచి ట్రంప్, ఆయన అనుయాయులనుంచి విమర్శలు వెల్లువలా వచ్చాయి. ఏడు యుద్ధాలను విరమింపచేసి మధ్యప్రాచర్యంలో శాంతిస్థాపనకు కృషిచేసిన తనకే నోబెల్ రావాల్సి ఉందని మొదటినుంచి ట్రంప్ చెప్పుకుంటూ వచ్చారు. దీనికితోడు పర్యటించిన ప్రతిచోటా, ప్రతి సమావేశంలోను నోబెల్‌శాంతిపురస్కారం తనకు రాకుండా అమెరికాకు అవమానంగానే భావించాల్సి ఉంటుందని కూడా వ్యాఖ్యలుచేసారు. రష్యా ఉక్రెయిన్‌మధ్య జరిగే ఎనిమిదో యుద్ధాన్ని కూడా విరమింపచేసే ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహుతో మాట్లాడుతూ వారునాకు నోబెల్ ఇవ్వరని, నేను అర్హుడినైనా నాకు ఎప్పటికీ ఇవ్వరని వ్యాఖ్యలుచేసారు. ట్రంప్‌నకు శాంతిపురస్కారం రాకపోవడంపై కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెయుంగ్‌మాట్లాడుతూ డొనాల్డ్‌ట్రంప్‌చేసిన శాంతిస్థాపన యత్నాలను నోబెల్‌కమిటీ విస్మరించిందని అన్నారు. శాంతిపురస్కారం రాకపోయినా అధ్యక్షుడు ట్రంప్ శాంతికోసం ప్రయత్నిస్తూనే ఉంటారని, యుద్ధాలను అంతంచేస్తారని, ప్రజల ప్రాణాలను కాపాడతారని అన్నారు. ట్రంప్ గొప్ప మానవతా కరుణకలిగిన వ్యక్తి అని ఆయన నోబెల్‌కమిటీపై విరుచుకుపడ్డారు. ఈక్రమంలోనే కొన్నిదేశాలు పాకిస్తాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌నకు శాంతిపురస్కారం ఇవ్వాలంటూ లాబీయింగ్‌చేసాయి. సుమారు 18కిపైగా దేశాలు ఎండార్స్‌మెంట్ ఇచ్చాయని చెపుతున్నారు. చివరినిమిషంలో రష్యాకూడా ట్రంప్‌నకు నోబెల్ ఇవ్వాలంటూ ప్రకటించింది.

**నోబెల్ కమిటీ వివరణ :** ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రకటించడంలో కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయన్నారు. తమకు నోబెల్ పురస్కారాలకు గడువు జనవరి 31కే ముగిసిందని, ఆతర్వాతనే ట్రంప్‌నకు ఇవ్వాలంటూ నామినేషన్లు, ఎండార్స్‌మెంట్లు వచ్చాయన్నారు. కొన్నిదేశాలనుంచి మద్దతు వచ్చినా ఆయనకు గడువు ముగియడంతో వాటిని పరిగణనలోనికి తీసుకోలేమని నోబెల్ కమిటీ చైర్మన్‌జోర్గెన్ వాట్నె ఫ్రిడ్నెస్ అన్నారు. నోబెల్ వ్యవస్థాపకుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ ఆశయాలకు అనుగుణంగానే విజేతలను ఎంపికచేస్తామన్నారు. ఈ కమిటీ మీడియా బహిరంగప్రచారాలను కూడా గమనిస్తుందని, నోబెల్‌గ్రహీతల చిత్రాలున్న గదిలో కూర్చుని ఆ లేఖలను మేంచూస్తామని, ఆగది మాకు ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. సమగ్రతతో పనిచేసే సంకల్పాన్ని ఇస్తుందని ఫ్రిడ్నెస్ పేర్కొన్నారు. త్వరిత గతిన దక్కిన దౌత్యవిజయాలకంటే స్థిరమైన బహుపాక్షిక యత్నాలకు కమిటీ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ట్రంప్ ఫలితాలు సుస్థిర ఫలితాలిస్తాయని ఇంకా నిరూపించబడలేదని హెన్నీ జ్యాక్స్ సొసైటీ చరిత్రకారుడు థియోజెనౌ అన్నారు. ఒకఘర్షణ స్వల్పకాలం పేరిట ఆపడానికి, మూలకారణాలుగుర్తించి పరిష్కరించేందుకు మధ్య చాలా తేడా ఉంటుందన్నారు. వాతావరణ మార్పులపై నమ్మకం లేనివారికి లాంటి పురస్కారాలుదక్కుతాయని భావించలేమన్నారు. అయితే ఇపుడు మిస్ అయినా 2026లో ట్రంప్ మళ్లీ పోటీపడే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సహజీవనం ధోరణులకు దూరంగా ఉండండి

## యువతులకు యూపి గవర్నర్ హెచ్చరిక



**వారణాసి, అక్టోబరు 10:** సహజీవనం ధోరణులకు నేటి తరం అమ్మాయిలు దూరంగా ఉండాలని, లేదంటే భాగ స్వాముల చేతిలో దారుణంగా 50 ముక్కలుగా నరికి వేయబడుతున్న ఘటనలను చూడాల్సి వస్తుందని యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ తీవ్రస్వరంతో హెచ్చరించారు. వారణాసిలోని మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠ్ 47వ స్నాతకోత్సవంలో ఆనందీబెన్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను అమ్మాయిలకు ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని ఈ రోజుల్లో లివ్‌ఇన్ సంబంధాలు ఒక ట్రెండ్‌గా మారాయి. కానీ, దయచేసి దానికి దూరంగా ఉండండని స్పష్టం చేశారు. భాగస్వాముల మధ్య హింసకు సంబంధించిన వార్తలు తనను తీవ్రంగా బాధిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి వార్తలు వింటూనే ఉన్నాను. మన కుమార్తెలు ఎందుకిలా చేస్తున్నారని ఆలోచిస్తుంటే నాకెంతో బాధ కలుగుతోందని ఆమె అన్నారు. ఈ తరహా ఘటనలపై ఓ న్యాయమూర్తి కూడా తన వద్ద ఆందోళన వ్యక్తం చేశారని గవర్నర్ గుర్తుచేశారు. యువతులను దోపిడీ నుంచి కాపాడేందుకు విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆ న్యాయమూర్తి సూచించినట్లు ఆమె తెలిపారు. కొన్ని రోజుల వ్యవధిలో ఆనందీబెన్ పటేల్ లివ్‌ఇన్ సంబంధాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం బలియాలోని జననాయక్ చంద్రశేఖర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మాట్లాడుతూ, సహజీవనం వల్ల కలిగే పరిణామాలు చూడాలంటే అనాథ శరణాలయాలకు వెళ్లాలని అన్నారు.


# గిరిజన బాలికలపై సామూహిక లైంగిక దాడి

**రాంచి, అక్టోబరు 10:** ఝార్ఖండ్‌లో అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గర్వా జిల్లాలో ఇద్దరు గిరిజన బాలికలను కిడ్నాప్ చేసిన దుండగులు అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం రంకా పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగరి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు తమ స్నేహితులతో కలిసి నవరాత్రి జాతరకు వెళ్లారు. జాతర ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఓ స్కార్పియో వాహనం వారి వద్ద ఆగింది. అందులో నుంచి దిగిన నలుగురు వ్యక్తులు బలవంతంగా ఆ ముగ్గురు బాలికలను వాహనంలోకి ఎక్కించుకున్నారు. బాలికలతో ఉన్న యువకులు అడ్డుకోవడానికి ప్రయతి ్నంచగా, నిందితులు వారిని తీవ్రంగా కొట్టి తరిమేశారు. వాహనంలో బాలికలను అటవీ ప్రాంతం వైపు తీసుకెళ్లారు. ఒక బాలిక ప్రాధేయ పడటంతో ఆమెను మధ్యలోనే వదిలేశారు. మిగిలిన ఇద్దరు బాలికలను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.

# 'దగ్గు' మృతులపై సిబిఐ వేయలేం

## - ప్రజాప్రయోజన వ్యాజ్యం తిరస్కరించిన సుప్రీం

## - పలు రాష్ట్రాలలో కొన్ని సిరప్‌లపై నిషేధం



న్యూఢిల్లీ, అక్టోబరు 10: మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో దగ్గు మందు కారణంగా చిన్నారులు మృతి చెందారని ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ దాఖలైన ప్రజప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. మొదట ధర్మాసనం నోటీసులు జారీ చేసేందుకు అంగీకరించినప్పటికీ కేసును పరిశీలించిన తర్వాత పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యూస్‌పేపర్లు చదివిన తర్వాత పిటిషనర్లు కోర్టును ఆశ్రయిస్తున్నారంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషన్‌ను వ్యతిరేకించారు. తాను ఏ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించడం లేదని కానీ తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకున్నాయని, వాటిని విస్మరించలేమని మెహతా కోర్టుకు తెలిపారు. డ్రగ్స్ చట్టాలను అమలు చేసేందుకు తగిన వ్యవస్థలు ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో ఇప్పటివరకు ఎన్ని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారని పిటిషనర్ తివారీని ధర్మాసనం ప్రశ్నించింది. తాను ఎనిమిది నుంచి పది పిల్స్ పిటిషన్లను దాఖలు చేశానని తివారీ సమాధానం ఇవ్వగా ధర్మాసనం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. నాసిరకం మందులు మార్కెట్‌కు చేరకుండా తొలుత నాణ్యత పరీక్షా వ్యవస్థల్లోని లోపాలను దర్యాప్తు చేయాలని.. ఈ విషయంలో కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని పిల్‌లో న్యాయవాది తివారీ కోరారు. అమ్మకాలు, ఎగుమతులకు అనుమతించే ముందు ఎన్‌ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో అనుమానిత ఉత్పత్తులకు టాక్సికాలజీ పరీక్షను తప్పనిసరి చేయాలని పిటిషనర్ కోరారు. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా మధ్యప్రదేశ్‌లో 23 మంది చిన్నారులు మృతి చెందారు. మృతి చెందిన పిల్లల్లో ఒకే రకమైన లక్షణాలు కనిపించాయి. అయితే, ఒక బిడ్డ కుటుంబం పోస్ట్‌మార్టంకు అంగీకరించింది. ఆ తర్వాత ఆ బిడ్డ మృతదేహాన్ని వెలికితీసి పరిశీలించారు. రాజస్థాన్‌లో ముగ్గురు పిల్లలు సైతం ఇలాంటి కారణాలతోనే మరణించారని భావిస్తున్నారు. పిల్లలకు జలుబు, దగ్గు సమస్యలు రాగా వారికి దగ్గు మందును సిఫారసు చేశారు. రెండు మూడు రోజుల తర్వాత పిల్లల్లో మూత్ర విసర్జన బంద్ ఆగిపోయింది. దర్యాప్తులో మూత్రపిండాలు పనిచేయడం లేదని.. ఆ తర్వాత కొద్దిరోజులకే పిల్లలు చనిపోతున్నట్లుగా గుర్తించారు. దగ్గు మందు సిరప్ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పలు రాష్ట్రాలో ఈ సిరప్‌ను బ్యాన్ చేశాయి.

# జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేంద్ర వివరణ కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హోదా అంశంపై దాఖలైన పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది. విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక కార్యకర్త అహ్మద్ మాలిక్‌తో పాటు పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషనర్లు కోరారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పునరుద్ధరించాలని ఆ సమయంలో సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. జమ్మూ కశ్మీర్‌కు ముందస్తు రాష్ట్ర హోదా రాజ్యాంగపరమైన అవసరమని ఇర్ఫాన్ హాఫీజ్ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పిటిషన్‌లో వాది అయిన ఇర్ఫాన్ హాఫీజ్ లోన్ సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గతంలో 2024 సెప్టెంబర్ నాటికి జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని, త్వరలోనే రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ఆదేశించిందని తెలిపారు. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర హోదాను నిర్దిష్ట కాలపరిమితితో పునరుద్ధరించాలని కోర్టుకు ఒక ప్రతిపాదనను సమర్పించారు. జమ్మూ కశ్మీర్ మంత్రివర్గం ఆమోదించిన ఈ ప్రతిపాదన కాపీని కోర్టుకు సమర్పించామని ఆయన తెలిపారు. కేంద్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. ఈ అంశంపై జమ్మూ కశ్మీర్ పరిపాలనతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని, ఇందులో అనేక సున్నితమైన అంశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా కేంద్రపాలిత ప్రాంతాన్ని ప్రతికూల కోణంలో చిత్రీకరిస్తున్నారన్నారు.

# పాక్‌లో మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలు




లాహోర్, అక్టోబరు 10: పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్‌ఏలబ్బైక్ పాకిస్థాన్ (టీఎల్‌పీ) అనే మతతత్వ పార్టీ తలపెట్టిన భారీ ర్యాలీ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. శుక్రవారం జరగనున్న లబ్బైక్ యా అక్సా మిలియన్ మార్చ్ కారణంగా రాజధాని ఇస్లామాబాద్, రావల్పిండి నగరాల్లో మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిరవధికంగా నిలిపివేశారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, రాజధానికి వెళ్లే అన్ని ప్రధాన మార్గాలను మూసివేసి దిగ్బంధించారు. నగరంలోని రెడ్ జోన్‌ను పూర్తిగా సీల్ చేసి, కేవలం అధికారిక పాసులు ఉన్నవారిని మాత్రమే మార్గల్లా రోడ్డు మీదుగా అనుమతిస్తున్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రి మోహ్సిన్ నఖ్వీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. దీంతోపాటు, పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా 10 రోజుల పాటు 144 సెక్షన్‌ను అమలు చేశారు. దీని ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం విధించారు. ఈ ర్యాలీకి ముందే లాహోర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. టీఎల్‌పీ చీఫ్ సాద్ హుస్సేన్ రిజ్వీని అరెస్ట్ చేసేందుకు పోలీసులు వారి ప్రధాన కార్యాలయంపై దాడి చేశారు. దీంతో టీఎల్‌పీ కార్యకర్తలు రాళ్లు, ఇనుప రాడ్లతో పోలీసులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘర్షణల్లో ఐదుగురు పోలీసులు, పదుల సంఖ్యలో ఆందోళనకారులు గాయ పడినట్లు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అయితే, తమ కార్యకర్త ఒకరు మరణించగా, 20 మందికి గాయాలయ్యాయని టీఎల్‌పీ వర్గాలు ఆరోపించాయి. ప్రభుత్వ చర్యలను టీఎల్‌పీ తీవ్రంగా ఖండించింది. శాంతియుతంగా తలపెట్టిన మా ర్యాలీని అడ్డుకోవడానికి ప్రభుత్వం నీచమైన చర్యలకు పాల్పడుతోంది. గాజాలో యూదులు ముస్లింలను అణచి ఎ స్తుంటే, ఇక్కడ వారికి మద్దతిచ్చే వారు మ మ్మల్ని అణచివేస్తున్నారని టీఎల్‌పీ ప్రతినిధి ఆరోపించారు. పాలస్తీనాకు మద్దతు తెలపడం పాకిస్థాన్‌లో నేరంగా మారిందన్నారు.

# హెచ్1బి వీసాల్లో సమూల మార్పులకు ట్రంప్ కసరత్తు

## పరిశోధన విద్యార్థులలో తీవ్ర ఆవేదన




**వాషింగ్టన్, అక్టోబరు 10:** అమెరికాలో ఉద్యోగం చేయాలని ఆశించే వేలాది మంది భారతీయ విద్యార్థులు, యువ నిపుణులకు ఇది ఆందోళన కలిగించే వార్త. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసా కార్యక్రమంపై సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే వీసా రుసుము పెంపు ప్రతిపాదనలతో ఆందోళన నెలకొనగా, తాజాగా వీసాల జారీ, వినియోగం, అర్హత ప్రమాణాలపై మరిన్ని కఠిన నిబంధనలను విధించేందుకు సిద్ధమవుతోంది. ఈ మార్పులు అమల్లోకి వస్తే, భారతీయ నిపుణుల అమెరికా కల మరింత సంక్లిష్టంగా మారనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్), 'హెచ్1బీ నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా వర్గీకరణ కార్యక్రమ సంస్కరణ' పేరిట ఫెడరల్ రిజిస్టర్‌లో కొత్త ప్రతిపాదనలను నమోదు చేసింది. ఈ ప్రతిపాదనల ముఖ్య ఉద్దేశం "అమెరికా కార్మికుల వేతనాలు, పని పరిస్థితులను మెరుగ్గా పరిరక్షించడం,

హెచ్1బీ కార్యక్రమ సమగ్రతను పెంచడం" అని ప్రభుత్వం పేర్కొంది. ఈ సంస్కరణల్లో భాగంగా వీసా నిబంధనలను ఉల్లంఘించిన కంపెనీలపై మరింత నిఘా పెట్టడం, థర్డ్‌పార్టీ ప్లేస్‌మెంట్‌లను కఠినంగా పర్యవేక్షించడం వంటి అంశాలు ఉన్నాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు, లాభాపేక్ష లేని పరిశోధన సంస్థలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలకు వార్షిక వీసా పరిమితి (క్యాప్) నుంచి మినహాయింపులు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల్లో భాగంగా ఈ మినహాయింపులను కూడా ప్రభుత్వం పునఃసమీక్షించే అవకాశం ఉందని కథనాలు వస్తున్నాయి. అదే జరిగితే ఈ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ కొత్త నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ ఏడాది డిసెంబర్ నాటికి అధికారికంగా వెలువడవచ్చని రెగ్యులేటరీ నోటీసులో సూచించారు.

# శబరిమల బంగారం లెక్కల్లో అవకతవకలు

## కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని ఆదేశించిన కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** అయ్యప్పస్వామి కొలువుదీరిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై శుక్రవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. బంగారం లెక్కల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు కనిపిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంపై క్రిమినల్ కేసు నమోదుచేసి, దర్యాప్తు చేయాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించింది. అలాగే ఈ వివాదంపై ఇప్పటికే న్యాయస్థానం సిట్ ఏర్పాటుచేసి, నెలలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దానిని బహిర్గతం చేయొద్దని పేర్కొంది. శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూతపూసిన తాపడాలను అందిస్తానని ఉన్నికృష్ణన్ అనే దాత తీసుకెళ్లారు. ఈ పనిని చెన్నైలోని ఓ సంస్థకు అప్పగించారు. 2019లో వాటిని తొలగించే సమయంలో తాపడాల బరువు 42.8 కిలోలుగా ఉన్నట్లు రికార్డుల్లో ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## బగ్రాన్ ఎయిర్‌బేస్‌పై కూటమికి మద్దతు పలికిన భారత్

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలు అంతర్జాతీయ సమీకరణాలను సమూలంగా మార్చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడికి వ్యతిరేకంగా, చిరకాల ప్రత్యర్థులైన పాకిస్థాన్, చైనాకు మద్దతుగా కీలక నిర్ణయం తీసుకుంది. తాలిబన్‌పాలిత ఆఫ్ఘనిస్తాన్‌కు సంబంధించిన అంశం విషయంలో అమెరికాకు వ్యతిరేకంగా భారత్ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అఫ్గానిస్థాన్‌లోని బాగ్రామ్ ఎయిర్ బేస్ అమెరికాకు దక్షిణాసియాలో అతిపెద్ద వైమానిక స్థావరంగా చాలా కాలం కొనసాగింది. తాలిబన్లపై 20 ఏళ్ల యుద్ధంలో అమెరికా కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. అయితే అమెరికా వదిలేసి వెళ్లిపోయిన తర్వాత దానిని తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు.

## 'విద్యుత్ రక్షక్'కు పేటెంట్ హాక్కు కల్పించిన కేంద్రం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** ఇండియన్ ఆర్మీకి చెందిన సమీకృత జనరేటింగ్ మానిటరింగ్, ప్రొటెక్షన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ విద్యుత్ రక్షక్‌కు పేటెంట్ హాక్కు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇటీవల దీనిని మేజర్ రాజ్‌ప్రసాద్ ఆర్ఎస్ అభివృద్ధి చేశారు. సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యుత్ వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బహుళ జనరేటర్లు, పవర్ సిస్టమ్‌ల సమగ్ర పర్యవేక్షణ, రక్షణ, నియంత్రణలకు ఇది ఉపయోగపడుతుంది. భారత సైన్యానికి విద్యుత్ రక్షక్‌పై 2023 నుంచి 20 ఏళ్లపాటు ఈ పేటెంట్ హక్కును కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ భారత సైన్యం సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేసింది. ఆత్మనిర్భర్ భారత్‌వైపు దేశం అడుగులు వేస్తున్న సమయంలో మేజర్ రాజ్‌ప్రసాద్ రూపొందించిన విద్యుత్ రక్షక్‌తో భారత సైన్యం మరో ముందడుగు వేసిందని ఎడిజిపిఐ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## బాలీవుడ్ బాడీ బిల్డర్ వరీందర్‌సింగ్ మృతి



**ముంబయి, అక్టోబరు 10:** బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బాడీబిల్డర్, నటుడు వరీందర్ సింగ్ ఘుమన్ (42) గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. సల్మాన్ ఖాన్ హీరోగా 2023లో వచ్చిన టైగర్ 3 చిత్రంలో నటించి గుర్తింపు పొందిన ఆయన, చిన్న వయసులోనే కన్నుమూయడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. అమృత్‌సర్‌లోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వరీందర్ సింగ్, శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషాద వార్తను పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంపీ సుఖీందర్ సింగ్ రంధావా గురువారం సాయంత్రం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు.

## అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నం.. ఇస్లామాబాద్‌లో ఇద్దరి మృతి

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో చోటుచేసుకున్న ఆందోళనల్లో ఇద్దరు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబ్బైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు గురువారం నుంచి ఇస్లామాబాద్‌లో ఆందోళనలు చేపట్టారు. శుక్రవారం నిరసనకారులు ఇస్లామబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నించడంతో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులను కట్టడి చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్న క్రమంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారులు పలు వాహనాలు, దుకాణాలను ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండడంతో ఇస్లామాబాద్, రావల్పిండి ప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు.

## ఎయిరిండియా విమానంలో మళ్లీ సమస్యలు

**దుబాయి, అక్టోబరు 10:** టాటా గ్రూప్ ఆధీనంలోని దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా లో సాంకేతిక సమస్యలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆస్ట్రియాలోని వియన్నా నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండిమా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని దుబాయ్‌కి దారిమళ్లించారు. తనిఖీల అనంతరం దుబాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి విమానం ఢిల్లీకి బయల్దేరింది. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ఈనె 9న వియన్నా నుంచి న్యూఢిల్లీకి బయల్దేరిన ఎఐ154 విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని దుబాయ్‌కి దారి మళ్లించాం. అక్కడ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అవసరమైన తనిఖీల అనంతరం విమానం శుక్రవారం ఉదయం 8:45 గంటలకు న్యూఢిల్లీకి బయల్దేరింది' అని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది.

# అస్సామీ గాయకుడి మృతికేసులో ఇద్దరు భద్రతా సిబ్బంది అరెస్టు



**గువాహతి, అక్టోబరు 10:** అస్సాం గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు జుబీన్ మృతిపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ప్రమాద సమయంలో అక్కడున్న వారిపై నిఘా పెట్టారు. ఇప్పటికే జుబీన్ మేనేజర్ సిద్ధార్థశర్మ, నార్త్‌ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ చీఫ్ ఆర్గనైజర్ శ్యామ్‌కాను మహంత, జుబీన్ కజిన్ సోదరుడు సహా పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జుబీన్ గార్గ్ ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సిట్ బృందం అరెస్ట్ చేసింది. నందీశ్వర్ బోరా, పరేష్ బైశ్యాలను రోజులుగా ప్రశ్నించిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. గార్గ్ మృతిపై దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం గాయకుడి ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించారు. వారి ఖాతాల్లో దాదాపు రూ.కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీంతో గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందనే అనుమానంతో వారిని విచారించారు.

11-10pg6exHMNWJQE.qxd:11-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1





# వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భేష్!

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చక బృందం, డిప్యూటీ కమీషనర్, నల్లం సూర్య చక్రదరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్. కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్సై పి,రాంబాబు, వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులతో కలిసి ఆయన బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. మాడవీధులను, పార్కింగ్ ప్రదేశాన్ని, క్యూలైన్ల ఏర్పాటును పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బాగున్నాయన్నారు. గత ఏడాదిలో ఆలయం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. మాడవీధులు విశాలవంతమ య్యాయని, ఆలయ దక్షి ణ, ఉత్తర సింహ ద్వారాల వెడల్పుతో భక్తులకు సులభంగా దర్శనం అవుతుందన్నారు. శనివారం వచ్చే భక్తులు రద్దీ దృష్ట్యా ప్రత్యేకమైన భద్రత ఏర్పాటు చేస్తామని ఐజి అశోక్‌కుమార్ వెల్లడించారు.

# ఆ మార్గం తిరిగి ప్రారంభించాలి



వెంకటగిరి, అక్టోబరు 10 ప్రభాతవార్త: వెస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో దక్షిణం వైపు మార్గాన్ని తిరిగి ప్రారంభించాలని ఎంపీ డా. గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ వైపు మార్గం మూసివేత కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందుల గూర్చి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కి లేఖ రాయడంతోపాటు, ఫోన్ చేసి విషయం తెలియజేశారు. ఎం.ఆర్.పల్లి, శ్రీనివాసనగర్, పద్మావతి నగర్, ఎస్‌వి నగర్ ప్రాంతాల ప్రజలు ఈ మార్గాన్ని ప్రధానంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం మార్గం మూసివేత కారణంగా ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అంతేకాక, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భద్రతా కారణాల వల్ల ఉత్తర ద్వారం మూసివేయడం కూడా ప్రజలకు అదనపు ఇబ్బందులను కలిగిస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం దక్షిణ మార్గాన్ని తిరిగి ప్రారంభించి, రోటేటింగ్ గేట్ ఏర్పాటు చేసి నియంత్రిత ప్రవేశం కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన నిధులను తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు

# ఆయుష్‌ను పటిష్టం చేస్తాం

**- కేంద్రం రూ.166 కోట్లు మంజూరు - మంత్రి సత్యకుమార్ యాదవ్**




విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన ఆయుష్ శాఖను పటిష్ట పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్స్ స్టైఫండ్స్ పెంచినందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయుష్ శాఖను ఆదర్శంగా ఉంచేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం స్టైఫండ్ ను పెంచిందన్నారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్ర ఆయుష్ శాఖ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రూ.166 కోట్లు మంజూరు చేసిందన్నారు.. దర్మవరం, కాకినాడలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వం ఆయుష్ శాఖను పట్టించుకోకుండా నిరక్ష య్లం చేసిందన్నారు. కేంద్రానికి పంపించాల్సిన నివేదికలను పంపక పోవడం వల్ల మూడు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఆయుష్ శాఖకు కేటాయింపు జరగలేదన్నారు. ఎంతో ప్రాచీనమైన మన భారతీయ ఆయుష్, యునాని తదితర వైద్య విధానాలను సంరక్షి ంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు.. భావితరాలకు దీని విశిష్టతను తెలియ పరిచే విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఆయుష్ ప్రాధాన్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తించి దీనికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్‌లో భాగమైన యోగా, ప్రాణాయామం వంటి వాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించారన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ శాఖకు చెందిన ఐదు ఆస్పత్రులను, మూడు కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.. ఆయుష్ వ్యవస్థని మరింత పటిష్టపరిచే విధంగా బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 500 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. విజయవాడ ఆయుర్వేద కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆయుర్వేద కళాశాలలు విశాఖపట్నం, కాకినాడ లలో మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పూర్తి గా ఆయుష్ శాఖను నిర్వీర్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే మొదటి ఏడాది రూ. 83 కోట్లు, రెండో ఏడాది 166 కోట్లు మంజూరు చేశారన్నారు. గతంలో 2018 లో సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ ఫర్ యోగా అండ్ నేచరోపతికి భూమిని కేటాయించగా, గత ప్రభుత్వం ఆ స్థలాన్ని వేరే యాక్టివిటీస్‌కి ఇచ్చారని, అది కూడా నెరవేం లేదన్నారు. అంత ప్రతిష్టాత్మకమైన సంస్థను గత ప్రభుత్వం రాష్ట్రానికి రానివ్వకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి ప్రాంతమైన ప్రత్తిపాడులో ఆ సంస్థకు భూమిని కేటాయించి, రాబోయే 2 సంవత్సర కాలంలో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనివల్ల ఆయుష్‌లో అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి వచ్చి అధునాతనమైన పరిశోధనలు చేయడానికి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

ఆయుష్ శాఖ డైరెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీ విద్యార్థుల స్టైఫండ్ ను పెంచి రికార్డు సృష్టించారన్నారు. గతంతో పోల్చుకుంటే ఆయుష్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. వైద్య విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకుని మందడుగు వేయాలన్నారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ పి. సాయి సుధాకర్, డాక్టర్ నోరి రామాశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ కె. నిర్మలా జ్యోతి బాయ్, ఆయుర్వేద కళాశాల కు చెందిన పీజీ, హౌస్ సర్జన్స్ పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్‌కు ఉజ్వల భవిష్యత్తు



విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహమంది స్తోందన్నారు. అమరావతి లోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లోని తన కార్యాల యంలో ఏర్పాటు మంత్రి సవితను శుక్రవారం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులు కలిశారు. హిందూపురంలోని ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు డాక్టర్ చక్రవర్తి, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను తక్షణమే అందజేస్తున్నా మన్నారు. ముఖ్యంగా నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురావడంతో ఆ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున టెక్స్ టైల్స్ పార్క్ లో నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు.

# ఎయిడ్స్ మారథాన్

విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్తప్రతినిధి: యువతలో హెచ్‌ఐవి/ ఎయిడ్స్ పై పూర్తి అవగాహన పెంచే విధంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ శుక్రవారం నాడు 5కే మారథాన్‌ను డాక్టర్ కె నీలకంఠ రెడ్డి, ఐఎఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ మారథాన్ ద్వారా హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తూ, హెచ్‌ఐవితో జీవిస్తున్న వారికి ఆరోగ్యంగా జీవించేలా అన్ని గవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా ఏ ఆర్ టి మందును అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. ఈ మారథాన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, డా.కె.సుచిత్ర, ఐఈసి జాయింట్ 2డైరెక్టర్, డా.టి.మంజుల, డా.అంకినీడు ప్రసాద్, కృష్ణా జిల్లా ఏడిఎమ్ హెచ్ ఓ, డా.భాను నాయక్, ప్రిపర్ సంస్థ కో ఆర్డినేటర్, డా. రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, పోలీసు శాఖ మరియు ఇతర ఎన్ జి ఓ సంస్థలు పాల్గొన్నారు.

# ఉద్యోగులను దూరం చేసుకోకండి

**ప్రభుత్వానికి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సూచన**

విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త: రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డిఎలు, పిఆర్‌సి, పాత బకాయిలు గురించి చర్చిస్తారని ఊహించాం, కానీ చర్చించలేదని దీంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో వున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయినా ఇప్పటికే అనేకసార్లు కేబినెట్ సమావేశాలు జరిగిన కనీసం ఉద్యోగులకు రావలసిన బకాయిల గురించి, పెండింగ్ డిఎలు, పిఆర్‌సి కమిషన్ గురించి గానీ నిర్ణయం తీసుకోపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి చెంది ఉన్నారన్నారు. త్వరలో ఉద్యోగ సంఘాలు ఏకతాటి పైకొచ్చి రోడ్డు ఎక్కే ఆలోచనతో ఉద్యోగులు ఉన్నారు. కావున కూటమి ప్రభుత్వం ఉద్యోగులను ప్రభుత్వానికి దూరం చేసుకోకుండా ఉద్యోగుల సమస్యలపై చర్చించి న్యాయం చేయాలన్నారు.

# స్టాల్ ఇన్ మాల్‌తో హస్తకళాకారులకు నాబార్డ్ చేయూత

**డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా**

విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే లక్ష ్యంతో ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లోనూ స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) ఎంఎం బెహ్రా అన్నారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీవీపీ మాల్‌లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను శుక్రవారం నాబార్డ్ నాబార్డ్ డీజీఎం ఎంఎం బెహ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు కళాత్మక సంపదను భావితరాలకు అందజేయాలనే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చేనేత మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. నగర ప్రజలు హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. పట్టణ ప్రాంత ప్రజల అభిరుచులకు తగ్గట్లు అందుబాటులో ఉత్పత్తులు ఉండాలన్నారు.

## కాచిగూడ- గుంతకల్లు పాసింజర్

# రైలు వేళల్లో మార్పులు

**కర్నూలు- నంద్యాల రైలు వేళలు**

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 10 ప్రభాతవార్త: రాయలసీమ జిల్లాల మీదుగా కాచిగూడ-గుంతకల్లు, కర్నూలు- డోన్-నంద్యాల మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసుల వేళలను నేటి (శనివారం) నుంచి మార్పులు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్ళే 57412 పాసింజర్ రైలు శనివారం నుంచి ప్రతి రోజూ ఉదయం 11.45 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి, మహబూబ్ నగర్ మధ్యాహ్నం 02.06/08, గద్వాల 03.45/47, కర్నూలు సాయంత్రం 05.00/02, డోన్ 06.25/30, గుంతకల్లుకు రాత్రి 09.05 గంటలకు చేరుకుంటుంది. అలాగే కర్నూలు నుంచి నంద్యాల వెళ్ళే 77209 పాసింజర్ రైలు శనివారం నుంచి ప్రతి రోజూ సాయంత్రం 05.20 గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి డోన్ 06.40/50, నంద్యాలకు రాత్రి 0925 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్ళకు మార్గమధ్యంలో ఉన్న స్టేషన్లలో సైతం మార్పులు చేసినట్లు తెలిపారు.

# మానసిక వైద్యుల సేవలు వెలకట్టలేనివి



**- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలు అందిస్తున్న మానసిక వైద్యులు క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, అందులో భాగంగా ఇటీవలే ఇండ్లాస్ హాస్పిటల్ లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభించిందని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, విద్యావైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండ్లాస్ హాస్పిటల్స్ శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నిర్వాహకులు ఏర్పాటు చేసిన మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించి, వాక్‌లో మిగతా వారితో కలిసి నడిచారు. అనంతరం సదస్సులో మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రోజువారీ జీవనంలో వస్తున్న అనేక మార్పుల కారణంగా మనుషుల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. మానసిక సమస్యల వల్ల ఆ వ్యక్తి కుటుంబమే కాదు, సమాజం దేశం కూడా నష్టపోతుందన్నారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినేందుకు మానసిక జబ్బులు కూడా ముఖ్య కారణమని గణాంకాలతో వివరించారు. మానసిక వ్యాధి నిపుణుల కొరత తీర్చేందుకు మరిన్ని పీ.జీ సీట్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హాజరు కాగా, సదస్సుకు డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఇండ్లాస్ డైరెక్టర్ డా. విశాల్ ఇండ్ల, డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వి. రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్‌కు చెందిన ప్రముఖ ఇ.ఎన్.టి సర్జన్ డా. కృష్ణారెడ్డి, డి.ఎమ్.హెచ్‌వో డా. సుహాసిని, ఐఎమ్ఐ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణుల సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి చీఫ్ మాధవ్

# నాదస్వరం డోలు పోస్టులు భర్తీకి చర్యలు

**ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వెల్లడి**

విజయవాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: నాయీ బ్రాహ్మణుల గౌరవం, గుర్తింపు తీసుకుని రావడమే బిజెపి ధ్యేయంగా ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నాయీ బ్రాహ్మణుల సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాధవ్ నాయీ బ్రాహ్మణులకు హామీల వర్షం కురిపించారు. దేవాలయాలలో నాదస్వరం డోలు పోస్టులు భర్తీకి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తామన్నారు. నాయీ బ్రాహ్మణులకు రాజ్యాధికారంతో పాటు గౌరవం తీసుకుని వస్తామన్నారు. నాయీ బ్రాహ్మణుల వల్లనే భారతీయ సాంప్రదాయ భవిష్యత్తు తరాలకు అందించటానికి వీలు కలుగుతుందన్నారు. అణగారిన వర్గాల భవిష్యత్తు కాపాడడమే బిజెపి ధ్యేయమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అణగారిన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగొల గోపి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, నాయీ బ్రాహ్మణుల కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, బిజెపి చీఫ్ స్పోక్స్ పర్సన్ వల్లూరు జయప్రకాష్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం,బిఎస్ఆర్ పట్నాయక్, మురళీ నాయుడు, రామకృష్ణ, నంద బాబ్జీ, తాటి కొండ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐపై దాడి ఘటనకు మోడీదే బాధ్యత

**కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్**





తిరుపతి, అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ఘటనకు ప్రధాని మోడీ బాధ్యత తీసుకోవాలని, కర్నూలు పర్యటనకు రాకముందే దీనిపై స్పందించాలని కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దళిత ఐపిఎస్ అధికారి హర్యానాలో డిజిపి స్థాయిలో ఉంటే అక్కడి బిజెపి ప్రభుత్వం అత్యంత ఘోరంగా అవమానించడంతో తన రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోవడం అవమానించడమేనని అన్నారు. శుక్రవారం తిరుపతిలో గాంధీవిగ్రహం వద్ద ఈ ఘటనలపై కాంగ్రెస్ పార్టీ నిరసన తెలిపింది. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పువిసిరేసి దాడిచేయడం, హర్యానాలో డిజిపి స్థాయి అధికారిపై వేధింపులు దేనికి నిదర్శనమన్నారు. కాశ్మీరి నుండి కన్యాకుమారి వరకు దేశంలో 20శాతం దళితులు ఉన్నారని, వీరిపై విపరీతమైనదాడులు జరుగుతున్నాయని ఆందోళన చెందారు. ఈ నిరసనలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపిగౌడ్, రవి, రావణ్, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 10 ప్రభాతవార్త: ప్రభుత్వ సిబ్బంది ఉద్యోగానంతరం పొందే పెన్షన్ ఎవరో దయాదక్షణ్యాలతో పెట్టే బిక్షకాదని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని అఖిల భారత రిటైర్డ్ రైల్వే కార్మిక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్. వి.సుంకప్ప అన్నారు. ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన పెన్షన్ నిబంధనలు-2025 బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లకు సంబంధించి జాతీయ సమాఖ్యలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. డివిజనల్ అధ్యక్షుడు డాక్టర్ డి.జయంత్ కుమార్, కోశాధికారి డాక్టర్ జి.వీరన్న తదితరులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లందరికి 2026 జనవరి నుంచి వర్తించేలా కేంద్ర ఎనిమిదవ వేతన సంఘ సిఫార్సులను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కమ్యుటేషన్ పెన్షన్ కాల వ్యవధిని 12 సంవత్సరాలకు కుదించాలని, కోవిడ్ మహమ్మారి సమయంలో స్తంభింపచేసిన జేసిన మూడు విడతల కరువు భత్యాన్ని తక్షణం మంజూరు చేయాలని కోరారు. ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే అధికార వర్గాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని పంపారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఎఐఆర్‌ఆర్‌ఎఫ్ బ్రాంచిల నుండి అధిక సంఖ్యలో రైల్వే పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు తరలి వచ్చారు.


కో ఆపరేటివ్‌టౌన్ బ్యాంకు చైర్మన్ ప్రమాణ స్వీకారం సభలో ఎమ్మెల్యే, బిజెపి నాయకులు

# పార్టీ విధేయులకు పదవులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వారి ఇంటి తలుపు తట్టి పదవులు వస్తాయని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు కొత్త పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సదన్‌లో బ్యాంకు సిఇఓ ధనంజయులు సారధ్యంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సభలో చైర్మన్‌గా షేక్ ఖాదర్‌బాషా, సభ్యులుగా పలువురు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సభలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు, రాప్థి మునిరాజానాయుడు, కాసరం రమేష్, కంఠా రమేష్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# గన్నవరంలో క్రికెట్ బాక్స్



గన్నవరం(కృష్ణా), అక్టోబరు 10 ప్రభాతవార్త: రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో యువకులు క్రికెట్ ఆడుకునేందుకు వీలుగా కొత్తగా క్రికెట్ బాక్స్‌ను ఏర్పాటు చేయించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. గన్నవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రూ.13.5లక్షల ఖర్చుతో గన్నవరం సివిల్ కోర్టు సమీపంలోని ప్రభుత్వ భూమిలో క్రికెట్ బాక్స్‌ను ఏర్పాటు చేసారు. ఈ క్రికెట్ బాక్స్‌ను ప్రారంభించిన అనంతరం యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో యువతకు క్రీడావసతులు కల్పించి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మొట్టమొదటగా ఇక్కడ క్రికెట్ బాక్స్‌ని ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. రాబోయే మూడునెలల కాలంలో మరో 10 గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో క్రికెట్‌బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిలో నామమాత్రపు ఫీజుతో క్రికెట్ ఆడుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని, తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో వాలీబాల్, షటిల్, కబడ్డీ కోర్టులు ఏర్పాటు చేస్తామని యువతకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు.

# చేనేతకు ఫ్యాషన్ జోడించి !

ఫ్యాషన్‌పై ఇష్టం, పేరునన సంస్థల్లో చదువు, సాధించిన నైపుణ్యం.. తమకు ఉపాధినిస్తే చాలనుకోలేదు వాళ్లు. చేనేతకు చేయూత నివ్వాలను కున్నారు. తరతరాలుగా నేతపనిని నమ్ముకున్న హ్యాండ్‌లూమ్- హ్యాండ్ క్రాఫ్ట్స్ కళాకారులతో కలిసి పనిచేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపు తున్నారు. కొందరు నిఫ్ట్ పూర్వ విద్యార్థినులు. తాజాగా నిఫ్ట్-హైదరాబాద్ నిర్వహిం చిన ఛాప్-2025 కార్యక్రమంలో పాల్గొన్న వారిని గూర్చి తెలుసుకుందాం.

**ఉపాధి కల్పిస్తూ..** నేను బెంగళూరు నిఫ్ట్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ పూర్తి చేసి కొన్ని ఉద్యోగాలు చేశాను. అమ్మా నాన్నలకు మెత్తగా, అనుకూలంగా ఉండే చేనేత దుస్తులు కొనాలను కునేదాన్ని ఎప్పుడు వెతికినా చైనా సిల్క్ తయారై నవే ఎక్కువగా కనిపిం చేవి. దీనికి తోడు



మార్కెట్ అంతా చేనేత పేరుతో నకిలీలే. దీనితో నేనే నాణ్యమైన చేనేత వస్త్రాలను తయారు చేయాలనుకున్నా. ఇందు కోసం నేత కార్మికులతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నా. కర్ణాటకలో ఐదువేలమంది రిజిస్టర్డ్ వీవర్స్ ఉన్నారు. వీరిలో చాలామందికి ఉపాధిలేక వాచ్‌మెన్‌లుగా, సెక్యూరిటీ గార్డులుగా.. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వీరిలో 18 మందిని ఎందుచుని ఏడాదిన్నర నక్రితం పని మొదలుపెట్టా. మా యూనిట్‌లో తయారైన వస్త్రాల్లో పట్టుతో పాటు నూలు చీరలూ, ఇతర హ్యాండ్‌లూమ్ దుస్తులు ఉన్నాయి. వీటిని అమేనమందుకు నగరంలో 'సెవన్ శారీస్' పేరుతో ఓ స్టోర్ కూడా ప్రారంభించా. సంప్ర దాయ పనికి పదును పెట్టుకుని ఆధునికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నా. మా దుస్తులకు తక్కువకాలంలోనే ఆదరణ లభించడంతో నేతన్న లంతా పని ఆధారంగా నెలకు 18-40 వేల రూపాయలను సంపాదించు కోగలుగుతున్నారు.


**యువతకు చేరువగా..** -గిని జైన్, ముంబయి

మనదేశ నేత పనితనానికి ప్రపంచస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. అయితే, దానికి సరైన ఆదరణ దక్కాలంటే ఆధునిక పోకడలనూ అర్థం చేసుకుని ముందుకు సాగాలి.



2021లో జోధ్‌పూర్ నిఫ్ట్ నుంచి ఫ్యాషన్ మేనేజ్‌మెంట్‌లో పట్టా అందు కున్నా. చేనేతను పాశ్చాత్య, ఫ్యూజన్ శైలిలోకి మార్చి ప్రపంచ స్థాయి వినియోగ దారుల్ని ఆకట్టుకోవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నా. ఇంజీనియస్ క్లాతింగ్ పేరుతో సంస్థను ఆరంభించి వివిధ ప్రాంతాల్లోని నేత్ కారులతో కలిసి పనిచేస్తున్నా. ప్రధానంగా గుజరాత్‌లోని భుజ్ ప్రాంతంలో వర్షాధార పంట అయిన కాలా కాటన్, పశ్చిమబంగలో చేనేత కార్మికులు నేసే హ్యాండ్‌స్పన్, చేత్తో నేసిన లినెన్‌తో అందమైన డిజైన్లతో యువతకూ దగ్గరవుతున్నాం. మేం తయారుచేసే ప్రతి వస్త్రానికి ప్రత్యేకం గా ట్యాగ్ ఉంటుంది. దీన్ని స్కాన్ చేస్తే వాడిని చేనేత వస్త్రం, ఏ ప్రాంతా నికి చెందినది ప్రత్యేకత ఏమిటి? సహా పూర్తి వివరాలు ఉంటాయి. ఇది విశ్వసనీయతకు కీలకం. □

# మచాడోకు నోబెల్ శాంతి బహుమతి..



'నా దేశం కుప్పకూలుతుంటే. నేను ఇంట్లో కూర్చుని చూడలేను. ప్రజల జీవితాల్లో మార్పు రావాలి. బుల్లెట్ల బదులు ఎంచుకుందాం" దాదాపు పాతికేళ్ల క్రితం మరియా కొరీనా (మరియా కొరీనా మచాడో) చెప్పిన మాటలివి. నాటి నుంచి ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం ఆమె నిరంతరం పోరాడుతున్నారు.

అణచివేతలకు వెరవకుండా ప్రజల తరపున గళం వినిపిస్తూనే ఉన్నారు. నియంతృత్వ శృంఖలాల నుంచి దేశాన్ని కాపాడేందుకు ఆమె చేస్తోన్న ఈ పోరాటమే. ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని అందించింది. ఈ ఏడాది నోబెల్ శాంతిమ (నోబెల్ శాంతి బహుమతి 2025)ని వెనెజువెలా విపక్ష నేత మరియాకు అవార్డులు అవార్డు ప్రకటించారు.

**స్వచ్ఛంద సంస్థతో మొదలై..** మరియా కొరీనా మచాడో 1967 అక్టోబరు 7న జన్మించారు. తల్లి కొరీనా పరిస్కా



సైకాలజిస్ట్. హెన్రిక్ మచాడో జులావోగా స్టీల్ వ్యాపారవేత్త. ఆమె పూర్వీకులు వెనెజువెలా స్వత పోరాటంలో కొనసాగుతుంది. మరియా ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ఫైనాన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. 1992లో వీధి బాలలు, అనాథ చిన్నారుల కోసం అటెనియా ఫౌండేషనన్‌ను స్థాపించారు. ఆ సమయ దేశద్రోహం, కుట్ర కేసులను ఎదుర్కొన్నారు.

**అత్యధిక మెజార్టీతో పార్లమెంట్..** 2002లో సుమేట్ అనే స్వచ్ఛంద సంస్థకు సహ వ్యవస్థాపకరాలిగా పనిచేశారు. ఓటింగ్ హక్కులను కాపాడటం, పారదర్శక ఎన్నికల నిర్వహణ కోసం పనిచేసిందో ఈ స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేసిన ఆమె.. సొంతంగా వెంటే వెనెజు లిబరల్ పొలిటికల్ పార్టీని స్థాపించారు. 2010లో జాతీయ అసెంబ్లీకి పోటీ చేశా అత్యధిక ఓట్లు సాధించి విజేతగా నిలిచిన అభ్యర్థిగా చరిత్ర సృష్టించారు. 2011లో అసెంబ్లీలో అడుగుపెట్టారు.

**బహిష్కరణకు గురై..** 2014 మార్చిలో వెనెజువెలలో తీవ్ర స్థాయిలో ఆందోళనలు జరుగుతున్నాయి జరిగిన ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ సదస్సులో జరిగింది. అక్కడ వెనెజు గురించి ప్రసంగించారు. ఇది స్వదేశంలో పాలకులకు ఆగ్రహం తెప్పించింది. అన్ని నుంచి ఆమెపై ఒత్తిడి రావడంతో మరో ఏడాది పదవీకాలం ఉండగానే మరియాన అసెంబ్లీ నుంచి బహిష్కరించారు. అనంతరం ఆమెపై పలు కేసులు నమోదు చేశారు.

**నికోలస్ మదురోపై పోటీకి దిగి..** 2014 నుంచి 2021 వరకు స్థానిక రేడియో స్టేషన్‌లో ప్రసారకర్తగా పనిచేశారు. రా విశ్లేషణలకు సంబంధించిన టాక్ షోకు హోస్ట్ గా వ్యవహరించారు. 2023లో మళ్లీ రావచ్చారు. ప్రతిపక్ష పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో 90 శాతం మెజార్టీ సాధించారు. 2024లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురోకు పోటీగా ఆమె అభ్యర్థిత్వం కూడా ఖరారైంది. కానీ, కేసులు ఇతరత్రా ఆరోపణలు చూపించి వెనెజువెలా ప్రభుత్వం ఆమెపై 15 ఏళ్ల పాటు అనర్హత వేటు వేసి, దీన్ని ఆ దేశ సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోల్పోవాల్సి వచ్చింది.

**అజ్ఞాతంలో ఉంటూనే...** అనర్హత కారణంగా వైదొలిగిన ప్రజల పక్షాన పోరాడటం మాత్రం ఆమె ఆపలేదు. ప్రజాస్వామ్య హక్కుల కోసం డిమాండ్ చేస్తూ నియంతృత్వ పాలనపై ఆమె ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో మరియాను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆమెను విడిచిపెట్టి, సురక్షి త తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, నాటి నుంచి ఆమె ప్రజా జీవితంలో కన్పించట్లేదు. కానీ, సామాజిక మాధ్యమాల వేదికగా ప్రజలను చైతన్యపర్చేందుకు పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రజల కోసం ఆ చూపిన తెగువ ఎంతో మందిలో స్ఫూర్తి నింపిందని నోబెల్

# నచ్చిన రంగులో మెచ్చిన పైథానీ

ఫ్యాషన్ ఫ్యాషన్



పరిచయమున్న ఫ్యాషనే అయినా... ఎన్నోసార్లు చూసినా తారలు ధరించారంటే వాటిపై మనసు పారేసుకునే అమ్మాయిలే ఎక్కువ. ఆకుపచ్చ గళ్లకు ఎరుపు, బంగారువర్ణాల బోర్డరు... దానిమీద నెమళ్ల మోటిఫ్లున్న చీరలో... నుదుటిన బొట్టు, ముక్కుకు ముక్కెరలో అచ్చమైన తెలుగమ్మాయిలా కనిపిస్తారు. 'క్వీన్ ఆఫ్ సిల్క్స్'గా పిలిచే పైథానీ మహారాష్ట్ర చేనేత. అక్కడి పైథాన్, నాసిక్ సమీపంలోని యోలా పట్టణాల్లో ఈ చీరలు రూపొందించబడ్డాయి. స్వచ్ఛమైన సిల్క్, బంగారు, వెండి దారాలు, భారీ జరీవర్క్, భిన్న ప్యాటర్న్ లతో వీటిని రూపొందించారు. వీటిని చీరలు కాదు 'మాస్టర్ పీస్'లు, మన సంస్కృతికి చిహ్నాలు అని చెబుతారంతా. ఇవి శాతవాహనుల కాలం నాటి నుంచి ఉన్నాయి. ఆదరణ పెరిగింది మాత్రం పేష్వాల కాలంలోనని చెబుతారు చరిత్రకారులు. పైథానీని ధరించడాన్ని ఒకప్పుడు గౌరవంగా తమ హోదాకు గుర్తుగా భావించేవారట.వీటిలోనూ వాడే జరీ డిజైన్లు, రంగుల ఆధారంగా యోలా,మహారాణి, పేష్వాయి, హిమరూ.. ఇలా భిన్న పేర్లతో పిలుస్తుంటారు. గద్వాల నేతను కలగలుపుతూ వచ్చే 'గద్వాల పైథానీ'కూడా ఉంది.









# పల్లీలు పాడవకుండా..



ఇడ్లీ, దోశ.. ఎందులోకైనా సూపర్గా ఉంటుంది. పల్లీపొడి కూరల్లో వేస్తే వాటికి రెట్టింపు రుచి వచ్చేస్తుంది. ఈ టేస్టీ టేస్టీ పీనట్స్ ఎక్కువకాలం నిలవుండవు. వీటిల్లో ఉన్న ఫ్లేవొనాయిడ్స్, ఎమినో యాసిడ్స్ వల్ల పాడవుతాయి కనుక బాగుండడం కొనుక్కోవడమే మంచిది. తెచ్చినవి ఫంగస్ రాకుండా కొన్నాళ్లు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలి..

.పల్లీలను చల్లటి, పొడి ప్రదేశంలో భద్రం చేయాలి. వేడి కానీతడి గానీ తగలకూడదు. ఫ్రిజ్లో ఉంచితే ఎక్కువ కాలం నిలవుతాయి.గాలి చొరబడని సీసాల్లో ఉంచాలి. పల్లీలు ఇటుకరంగులో మెరుస్తుంటాయి. బదులుగా పేలవమైన రంగులోకి మారితే బాగాలేవని అర్థం. వీటి వాసన బాగుంటుంది. అలా లేకుంటే పాడైనట్లు. రుచిలో ఏ మాత్రం తేడా వచ్చినా వాడకూడదు. □

# కరివేపాకు ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

కరివేపాకు యొక్క ఉష్ణదేశలైన ఇండియా, చైనా, శ్రీలంకలో పెరిగే గుబురు పొద అని చెప్పాలి. దీనిలో 12 రకాలున్నాయి దీని శాస్త్రీయనామం ముర్రయా కినిగీ. ఇది రూటేసియా ఫ్యామిలీకి చెందినది. ఇది కరి అనే పదం నుండి వచ్చింది. దీని అర్థం స్పైస్డ్ సాస్ అని అందుకే దీన్ని అన్ని రకాల వంటకాల్లో సువాసనకోసం, రుచికోసం వేస్తుంటారు కాని తినేటప్పుడు తీసిపారేస్తుంటారు. కరివేపాకులోని కోయిన్‌జి అనే రసాయనం వల్లనే దీనికి రుచి, సువాసన కల్గించే గుణం ఉంది. దీని సువాసనవల్లనే నోట్లోలాలాజలం ఊరి తిన్నది అరిగేటట్లు చేస్తుంది. దీని వగరు, చేదు, కారం (3రుచులు) అనినన రకాల వంటకాల్లో రుచిని కల్గిస్తుంది. కరివేపాకు చూడడానికి వేపాకు వలె ఉండడం వల్ల దీన్ని తీపివేప ఆకులు అని అంటారు. కరివేపాకుని మీరా నీమ్ కాలశాక, నరసింగ, గిరినింజిక, మహానింబ, మీఠావేప కరివెంపు, పూల వెలగ, కామినీ, వనమల్లకా, కడిపట్టా, డటమ్, కర్రీలీవ్స్, స్వీట్‌నీమ్ లీవ్స్, చైనీస్ బాక్స్‌ట్రీ, కళ్యామాకు, కరివేము అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు.

కరివేపాకు చౌకైన, అత్యధిక పోషక, ఔషధ విలువలు కల్గిన మ్యాజికల్ హెర్బ్ అని చెప్పవచ్చు.

పోషకవిలువలు: 100 గ్రాముల కరివేపాకులోని పోషకాలు: తేమ: 66.3 మి.గ్రా. కేలరీలు : 108 కె, ప్రోటీన్స్: 6.1 మిగ్రా. క్రొవ్వు : 6.4 మి.గ్రా. ఫాస్పరస్: 600మి.గ్రా, కాల్షియం : 810 మి.గ్రా, ఐరన్: 4.మి.గ్రా. విటమిన్ ఎ: 12,600 ఐయు, విటమిన్ సి : 4 మి.గ్రా.



**ఆరోగ్యప్రయోజనాలు :** కరివేపాకులోని అనేక మ్యాటిమెంట్స్ 100 రోగాలు రాకుండా చెక్ పెట్టే న్యూటియెంట్ పవర్ హౌస్ మరియు ఆరోగ్యనిధి అని చెప్పవచ్చు.

**జుట్టు సమస్యలు :** కరివేపాకు అద్భుతమైన కేశవర్థిని శరీరంలో అధికవేడి ఉన్నప్పుడు వెంట్రుకలు తెల్లబడడాన్ని, వేడిని తగ్గిస్తుంది. కరివేపాకులోని అధిక ప్రోటీన్స్, బీటాకెరోటిన్, అమినో ఆసిడ్స్ జుట్టు పెరుగుదలకి, జుట్టు మూలాల్ని బలపరిచి వెంట్రుకలు రాలడాన్ని, చుండ్రు, దురదలు, స్కాల్ప్ ఇన్ఫెక్షన్స్, బట్టతల, పేనుకొరుకుడు వంటి సమస్యల్ని తగ్గించే హెయిర్ టానిక్ లాంటిది.

**జీర్ణసమస్యలు :** ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. కరివేపాకులోని ఫైబర్ వల్ల అధిక ఆకలి తగ్గి జీర్ణక్రియ సక్రమంగా జరగడం వల్ల ఎసిడిటీ, అజీర్తి, అధిక ఆసిడ్స్ ఉత్పత్తిని నివారిస్తుంది. అంతేగాకుండా ఆకలి తగ్గిన, వికారం, వాంతులు, కడుపులో మంట, ఉబ్బరం, మలబద్ధకం కలరా, నీళ్ళ విరేచనాలు, అమీబియాసిస్, మెలలు, బంక విరేచనాలు వంటి పలు జీర్ణకోశ సమస్యల్ని అరికట్టే ఔషధం. మలవిసర్జనసాఫీగా జరిగేట్లు చేసే విరేచనకారి కరివేపాకు అని చెప్పవచ్చు. ఇది గట్‌హెల్త్‌కి ప్రేవుల్ని శుభ్రం చేసే బలాన్ని చేకూర్చుతుంది.

**చర్మసమస్యలు :** కాలిన, కమిలిన గాయాలు, తెగిన గాయాలు, పుండ్లు మంటలు, దురదలు, సెగ్గడ్డలు, వేడి వల్ల వచ్చే చెమటకాయలు, గుల్లల్ని తగ్గిస్తుంది. శరీరంలోని అధిక వేడిని తగ్గించడమేకాకుండా అధిక చెమటల నుండి, చెమట దుర్వాసనల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. అంతేగాకుండా దీర్ఘకాలిక వ్యాధులైన బొల్లి, సోరియాసిస్ మొటిమలు, పాదాల పగుళ్ళు, చర్మం ముడతల నుండి కాపాడి చర్మ సంరక్షణ కరివేపాకు అని చెప్పవచ్చు. □

# అన్నమయ్య



నారాయణ సూరి, లక్కమాంబ దంపతులకు వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో వైశాఖ పూర్ణిమనాడు. కడప జిల్లా తాళ్లపాకలో జన్మించాడు అన్నమయ్య. ఎనిమిదెళ్లకే ఎవరికీ చెప్పకుండా తిరుమలకు బయల్దేరాడు. ఆ యాత్రలో ఆకలిగొన్న అన్న మయ్యకు అలమేలు మంగమ్మ వృద్ధురాలిగా కనిపించి పాయసం అందించింది. తిరుమల చేరి స్వామిని దర్శించుకున్నాక.. అలమేలు మంగమ్మను కీర్తిస్తూ 'శ్రీమేకటేశ్వర శతకం' రచించాడు. ఆ మహాక్షేత్రంలోనే ఉంటూ.. స్వామిని దర్శించుకుంటూ కాలం గడపసాగాడు.

అన్నమయ్య ఆచూకీ తెలిసిన తల్లిదండ్రులు తిరుమల వెళ్లి అన్నమయ్యను తాళ్లపాకకు తెచ్చుకోగలిగారు. కానీ ఆయనలో స్వామి ధ్యాస తగ్గలేదు. భార్య వల్ల దారికి వస్తాడని వివాహం చేశారు. ఒకటి కాదు రెండు పెళ్లిళ్ల చేసుకున్నా.. శ్రీవేంకటేశునిపై అపార భక్తి తగ్గలేదు. కనుకనే.. తిరుమల వెంకన్నను 'స్వామీ! నీకు తిరుమల లడ్డూ కావాలా? అన్నమయ్య పాట కావాలా?' అనడిగితే ఆ కోనేటిరాయడు రెండోదే కోరుకుంటాడు. ఆయన పాట స్వామికి అంత ఇష్టం మరి. దక్షిణాదిన పదకవితాశైలి, భజన సంప్రదాయాలకు ఆద్యుడు అన్నమయ్య. తన జీవితకాలంలో " వేలాది కీర్తనలు రచించాడు. విజయనగరమయ్య సామ్రాజ్య ప్రతినిధి అయిన సాళువ నరసింగరాయలు.. తనపై కూడా కీర్తనలు రచించమని కోరగా తిరస్కరించాడు అన్నమయ్య, శ్రీహరిని స్తుతించిన ఈ నోరు మానవమాత్రులను కీర్తించదు అన్నాడు. అన్నమయ్య సంకీర్తనల ప్రవాహం సెలయేరుల ప్రవహించింది. తిరుమల హుండీకి ఎదురుగా ఉన్న రాతి పలకల గదిలో సంకీర్తనల బాండాగారం బయటపడింది. అలా వేలాది అన్నమయ్య కీర్తనలు. మరెన్నో అమూల్య సంకీర్తనల సంపద అందుకోగలిగాం. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే' కీర్తనలో సమాజంలోని అసమానతలను చీల్చి చెండాడాడు అన్నమయ్య. నిండారరాజు నిదురించే నిద్రయు ఒక్కటే. అంటూ రాజు, బంటులకు తేడా ఏముందని ప్రశ్నించాడు. ఏనుగు మీద అయినా, శునకం మీద అయినా సూర్యకిరనాలు ఒకేరీతిలో పడతాయి అన్నాడు. పంచభూతాలకు లేని ఈ పట్టింపులు నీకెందుకు? అంటూ ఆనాడే చురక పెట్టాడాయన. అన్నమయ్య పరమభక్తుడే కాదు గొప్ప సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక విప్లవ చైతన్యమూర్తి. □



ఆధ్యాత్మికం

# ఐ-లైనర్ చెదిరిపోకుండా..

కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐలైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే.. కష్టమే అని చెప్పాలి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమే నంటున్నారు నిపుణులు. అవేంటంటే..!



. ముఖానికి మాయిశ్చ రైజర్ రాసుకునే కళ్ళు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ త్వరగా చెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు, కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలనుకుంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది.

పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐలైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐలైనర్ ఫీచర్ మేలు.

.అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్ని ఉపయోగిస్తే ఐలైనర్ మెరుపు తగ్గకుండా చూసుకోవచ్చు. అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్నా ఫలితం ఉంటుంది.

ముఖానికి మేయ్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. ఐలైనర్ పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల చక్కటి ఫలితం.

ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమంలో ఐ-లైనర్ వేసుకోవడం పూర్తయ్యాక. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన తీర్చిదిద్దితే సరిపోతుంది.

ఐ-లైనర్ అప్లై చేసుకున్న తర్వాత ఫైనల్‌గాగా కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. □

# ఆరోగ్యానికి ముల్లంగి

మునక్కాడలతో పుప్పుచారు ఎంత మహత్తరంగా ఉంటుందో.. ముల్లంగి జోడించినా అంతే అదిరిపోతుంది. ఇది రుచిలోనే కాదు. ఆరోగ్యపరంగానూ మేలు చేస్తుందని, దొరికే సీజన్‌లో తింటుండాలని చెబుతున్నారు ఆహార నిపుణులు.

.ముల్లంగి తినడం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం, జింక్, కాపర్, పీచు, థియామిన్, రిబోఫ్లెవిన్, బి6, సి, కె అందుతాయి. .మొలల వ్యాధికి ఇది దివ్యమైన ఔషధం. గ్లాసుడు రసం చొప్పున 5 రోజులు త్రాగితే అద్భుతంగా ఉంటుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

శరీరాన్ని శుద్ధి చేయడంలో తోడ్పడుతుంది. కాలేయానికి మంచిది. 5. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. గుండెని సంరక్షిస్తుంది. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. చర్మం పొడిబారదు, మెరుపు వస్తుంది. వయసు మీదపడినట్లు అనిపించదు. ముల్లంగితో కూర, పచ్చడి, సలాడ్ పొడి చేయొచ్చు. □



11-10pg10.qxd:11-10pg10.qxd 1/1/02 6:42 AM Page 1



# వెస్టిండీస్‌తో రెండో టెస్టు.. భారత్ భళా!



**• తొలి రోజే భారీ స్కోరు • సెంచరీతో కదంతొక్కిన జైస్వాల్ • రాణించిన సాయి సుదర్శన్ • పటిష్ట స్థితిలో టీమిండియా • తొలి ఇన్నింగ్స్ 318-2**

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత యువ బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుత ఫామ్ కొనసాగిస్తూ సెంచరీతో కదం తొక్కాడు. మరో ఓపెనర్ కెఎల్ రాహుల్ విఫలం కాగా, వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ తనదైన శైలిలో బ్యాట్‌ను ఝులిపించారు. బౌండరీలతో హోరెత్తించాడు. సెంచరీకి చేరవవుతున్న సమయంలో వికెట్ల ముందుకు దొరికిపోయాడు. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి భారత్ 2 వికెట్లు కోల్పోయి 318 పరుగులు చేసి, పటిష్ట స్థితిలో నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే... టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కలిసి తొలి వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి శుభారంభం అందించారు. ఆ తర్వాత రాహుల్ (38) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించాడు. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో సుదర్శన్ (87) తన తొలి టెస్టు శతకానికి చేరువలో వికెట్ చేజార్చుకున్నాడు. జోమెల్ వారికన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోవడంతో నిరాశగా పెవిలియన్ చేరాడు. మరోవైపు, ఆరంభంలో ఆచితూచి ఆడిన యశస్వి జైస్వాల్, క్రీజులో కుదురుకున్న తర్వాత తన దూకుడు పెంచాడు. చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన టెస్టు కెరీర్‌లో ఐదోసారి 150 పరుగుల మార్కును దాటిన జైస్వాల్, డబుల్ సెంచరీ దిశగా సాగుతున్నాడు.

సుదర్శన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (20నాటౌట్)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి వీరిద్దరూ క్రీజులో ఉన్నారు. ఇక రెండో రోజు కూడా జైస్వాల్ ఇదే జోరు కొనసాగిస్తే, కెరీర్‌లో మరో డబుల్ సెంచరీ సాధించే అవకాశం ఉంది. అతడు ఉన్న ఫామ్‌కు ఈ మార్క్ ఈజీగా అందుకోవచ్చు. అటు గిల్ కూడా క్రీజులో ఉండడం, ఇంకా బ్యాటింగ్ లైనప్ ఉండడంతో భారత్ భారీ స్కోర్ సాధించడం పక్కా! వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

**జైస్వాల్ రికార్డు**

ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సూపర్ సెంచరీతో రాణించాడు. ఈ క్రమంలోనే ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డును బ్రేక్ చేశాడు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి జైస్వాల్ చక్కటి షాట్లతో అలరించాడు. బౌండరీతో అదరగొట్టాడు. ఈ క్రమంలోనే 145 బంతుల్లో శతకం అందుకున్నాడు. టెస్టు కెరీర్‌లో జైస్వాల్‌కు ఇది ఏడో సెంచరీ. ఓవరాల్‌గా చూసుకుంటే ఎనిమిదోది. అతడు టీ20ల్లో ఇప్పటికే సెంచరీ నమోదు చేశాడు. దీంతో జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో జైస్వాల్ మరో ఘనత అందుకున్నాడు. టెస్టుల్లో తొలి రోజే అత్యధిక పరుగులు సాధించిన భారత ఓపెనర్లలో నాలుగో స్థానం దక్కించుకున్నాడు. అయితే మూడో స్థానంలో రికార్డ్ కూడా జైస్వాల్‌దే. అతడు 2024లో ఇంగ్లాండ్‌పై ఓపెనర్‌గా వచ్చి తొలి రోజే 179 పరుగులు చేశాడు.



## ముంబై రంజీ టీమ్ కెప్టెన్‌గా శార్దూల్

### రహానే, సర్ఫరాజ్‌లకు చోటు

**ముంబయి, అక్టోబరు 10:** రంజీ ట్రోఫీ 2025-26 టోర్నమెంట్ కోసం ముంబయి సెలెక్టర్లు 16 సభ్యులతో జట్టును ప్రకటించారు. శార్దూల్ ఠాకూర్‌కు కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. అజింక్యా రహానే, ఖాన్ బ్రదర్స్ సర్ఫరాజ్, ముషీర్ ఖాన్‌లకు చోటు లభించింది. ఆసియా కప్‌లో సత్తా చాటిన ఆల్‌రౌండర్ శివం దూబే సైతం స్క్వాడ్‌లో ఉన్నాడు. గత కొంతకాలంగా ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్న షామ్స్ ములానీ, తనుష్ కొఠియాన్, తుషార్ దేశ్‌పాండేలు సైతం ఎంపికయ్యారు.ముంబై రంజీ జట్టు: శార్దూల్ ఠాకూర్(కెప్టెన్), ఆయుశ్ మాత్రే, ఆకాశ్ ఆనంద్ (వైస్ కెప్టెన్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), సిద్దేశ్ లాడ్, అజింక్యా రహానే, సర్ఫరాజ్ ఖాన్, శివం దూబే, షామ్స్ ములానీ, తనుష్ కొఠియాన్, తుషార్ దేశ్‌పాండే, సిల్వెస్టర్ డిసౌజా, ఇర్ఫాన్ ఉమైర్, ముషీర్ ఖాన్, అఖిల్ హెర్వాడ్కర్, రొయ్‌స్టాన్ డియాస్.ఎలైట్ గ్రూప్ డీలో దేశవాళీ క్రికెట్‌లో వరల్డ్ కప్‌తో సమానమైన రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుది తిరుగులేని ఆధిపత్యం. రికార్డు స్థాయిలో 42 సార్లు రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా ముంబయి నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా ముంబయి జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఎలైట్ గ్రూప్-డిలోని ముంబయి జట్టు రంజీ ట్రోఫీ తొలి పోరులో జమ్ము కశ్మీర్‌ను ఢీకొట్టనుంది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 18 వరకూ శ్రీనగర్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. గ్రూప్-డిలో హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హైదరాబాద్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పాండిచ్చేరి జట్లు ఉన్నాయి.

## రోహిత్ నెట్ ప్రాక్టీస్



**ముంబయి, అక్టోబరు 10:** ఆస్ట్రేలియా వన్డే టూర్‌కు భారత జట్టు సన్నద్ధమవుతోంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌కు 38ఏళ్ల శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పుకున్న సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ, మరో సీనియర్ విరాట్ కోహ్లీ కూడా ఆస్ట్రేలియా పర్యటనకెళునున్నారు. ఈ నేపథ్యంలో స్పెషలిస్ట్ బ్యాటర్ రోహిత్ శర్మ శుక్రవారం ముంబయిలోని శివాజీ పార్క్‌లో నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పలువురు టీమిండియా క్రికెటర్లతోపాటు రోహిత్ శర్మ రితికా సజ్దే కూడా హాజరయ్యారు. భారత క్రికెటర్లు ప్రాక్టీసు చేస్తుండటంతో శివాజీ పార్క్ అభిమానులతో నిండిపోయింది.

## డిసెంబరు 15న ఐపిఎల్ వేలం!

**కోల్‌కతా, అక్టోబరు 10:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ అభిమానులకు గుడ్‌న్యూస్. మహిళల ప్రీమియర్ లీగ్ వేలం తేదీలను ప్రకటించిన బిసిసిఐ, ఐపీఎల్‌కు కూడా పచ్చజెండా ఊపింది. డిసెంబర్ 14 లేదా 15వ తేదీన పంతొమ్మిదో సీజన్ వేలం నిర్వహణకు బిసిసిఐ సిద్ధమవుతోంది. అయితే.. వేలం తేదీని ఫ్రాంచైజీలతో మాట్లాడి బిసిసిఐ ఖరారు చేయాల్సి ఉంది. ఈ మేరకు ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వర్గాలు ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించినట్లు వార్తలు వస్తున్నాయి. గత రెండు సీజన్లుగా విదేశాల్లో జరుగుతున్న వేలంపాట, ఈసారి మళ్లీ స్వదేశానికి తిరిగి రానుంది. గతంలో దుబాయ్, జెడ్డాలలో వేలం నిర్వహించగా, ఈసారి భారత్‌లోనే జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు. వేలానికి ఆతిథ్యం ఇచ్చే నగరాల జాబితాలో ముంబై, బెంగళూరు ముందువరుసలో ఉన్నాయి. ఆటగాళ్ల రిటెన్షన్‌కు సంబంధించి ఫ్రాంచైజీలు తమ తుది జాబితాను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది. గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌ను వదులుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబి), 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రజత్ పాటిదార్ కెప్టెన్సీలో తొలిసారి టైటిల్‌ను ముద్దాడింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ, తమ జట్టును మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ వేలంపై దృష్టి సారించనుంది. మరోవైపు, గత సీజన్‌లో పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ఈ వేలం కీలకంగా మారింది.



వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంతో చెన్నై పర్సులో భారీగా డబ్బు చేరనుంది. దీంతో కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు సీఎస్‌కేకు మంచి అవకాశం లభించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ తమ కెప్టెన్ సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా మరో జట్టుకు పంపే ఆలోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. ఐపిఎల్ వేలం వస్తోందంటే చాలు.. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు రెఢీ అవుతుంటాయి. రికార్డు ధర పలికేది ఎవరు? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది.

### బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ టీమ్ చాంపియన్‌షిప్స్

## భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ కాంస్యం పతకం కైవసం చేసుకుంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఆతిథ్య జట్టు ఇండియా తీవ్రంగా పోరాడినప్పటికీ డిఫెండింగ్ చాంపియన్స్ ఇండోనేషియాను అధిగమించలేకపోయింది. సెమీఫైనల్‌లో భారత్ 35-45, 21-45 తేడాతో ఇండోనేషియా జట్టు చేతిలో పరాజయం పాలైంది. భారత్ జట్టు ఓటమిని చవిచూసినప్పటికీ జట్టు అంతటా దృఢసంకల్పంతో స్ఫూర్తిదాయక ఆటతీరును కనబరిచింది. ఏదిఏమైనా గురువారంనాడు మాజీ చాంపియన్స్ కొరియాను ఓడించి టోర్నీలో తమ తొలి పతకాన్ని కైవసం చేసుకుంది.

# డాలర్ వర్సెస్ రూపాయి 88.69గా చెలామణీ



**న్యూఢిల్లీ, అక్టోబరు10:** డాలరుతో రూపాయి మారకం విలువలు శుక్రవారం 88.69గా నమోదయ్యాయి. వారాంతంలో కొంతమేర రూపాయి పదిపైసలు పటిష్టం అయింది. దేశీయ మార్కెట్లు లాభాలు, ముడిచమురు ధరల్లో తగ్గుదల రూపాయి చెలామణిని మెరుగుపరిచింది. విదేశీ కరెన్సీ ట్రేడర్ల వివరాలప్రకారం రూపాయి ఎక్కువగా దేశీయ మార్కెట్లపరంగానే స్థిరపడిందని కమోడిటీ ధరల్లో ఒక్కసారిగా తగ్గుదల రూపాయిని పటిష్టపరిచిందని చెపుతున్నారు. అలాగే కేంద్ర బ్యాంకు సరైన సమయంలో జోక్యంచేసుకుని డాలర్ల విక్రయాలు చేయడం కూడా కొంత కలిసొచ్చింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్ఛేంజిలో రూపాయి 88.80 వద్ద ట్రేడింగ్ ప్రారంభం అయింది. ఒకదశలో 88.50 నుంచి 88.80వద్దకు కూడా వెళ్లింది. చివరు 88.69వద్ద స్థిరపడింది. ముందురోజు డాలరుతో రూపాయి మారకం విలువలు 88.79వద్ద ముగిసింది. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్‌ప్రభావం డాలర్ మార్కెట్‌పై ఎక్కువచూపించింది. అమెరికా ఫెడ్‌రిజర్వు మరింతగా ఫండ్‌రేట్లు కట్‌చేయవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని మిరాయే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చి విశ్లేషకులు అనూజ్ చౌదరి అన్నారు. డాలర్ భారత్ రూపాయి స్పాట్ ధరలు 88.40 నుంచి 88.85వరకూ రావచ్చన్న అంచనాలున్నాయి. బ్రెంట్ ముడిచమురుధరల పరంగా చూస్తే 0.61శాతం దిగువన అంటే బ్యారెల్‌కు 64.85 డాలర్లవద్ద స్థిరపడింది. ఇక దేశీయ మార్కెట్లపరంగా బెంచ్‌మార్క్ సూచీ సెన్సెక్స్ 327.72 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా 103.55 పాయింట్లు ఎగువకు ఎగబాకింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో 1308.16 కోట్లవిలువైన ఈక్విటీలు కొనుగోలుచేసినట్లు ఎక్ఛేంజి గణాంకాలు చెపుతున్నాయి.



## మూడునెలల్లోనే 20 వేల మందికి టిసిఎస్ ఉద్వాసన

**ముంబయి, అక్టోబరు 10:** భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థ అయిన టీసీఎస్ తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన ఆ సంస్థ, ఇదే సమయంలో తమ ఉద్యోగుల సంఖ్యలో భారీ తగ్గుదల ఉన్నట్లు వెల్లడించింది. కేవలం మూడు నెలల వ్యవధిలోనే దాదాపు 20 వేల మంది ఉద్యోగులు తగ్గడం ఐటీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కంపెనీ అధికారికంగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో టీసీఎస్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,13,069గా ఉండగా, సెప్టెంబర్ నాటికి ఆ సంఖ్య 5,93,314కు పడిపోయింది. అంటే, కేవలం జులై-సెప్టెంబర్ త్రైమాసికంలోనే ఏకంగా 19,755 మంది ఉద్యోగులు తగ్గారు. ఇది ఐటీ రంగంలో ఇటీవలి కాలంలో నమోదైన అతిపెద్ద తగ్గుదలలో ఒకటిగా నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే, నికర లాభంలో స్వల్ప వృద్ధి మాత్రమే నమోదైంది. ఈ త్రైమాసికంలో టీసీఎస్ రూ. 12,075 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది కేవలం 1.39 శాతం మాత్రమే ఎక్కువ. ఇక, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 2.39 శాతం పెరిగి రూ. 65,799 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంఖ్యలో ఈ భారీ తగ్గుదలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎలాంటి సరైన సమాచారం ఇవ్వకుండా టీసీఎస్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించిందని ఉద్యోగుల సంఘం నైట్స్ ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను టీసీఎస్ సీహెచ్ఆర్ఓ సుదీప్ కున్నుమల్ తోసిపుచ్చారు. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా కేవలం ఒక శాతం మందిని, అంటే దాదాపు 6 వేల మందిని మాత్రమే తొలగించినట్లు ఆయన వివరించారు.

### వాణిజ్యం

## ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒకు భారీ స్పందన

**ముంబయి, అక్టోబరు 10:** భారత పబ్లిక్ ఇష్యూ మార్కెట్ చరిత్రలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ సరికొత్త అధ్యాయాన్ని నమోదుచేసింది. పెట్టుబడిదారుల నుంచి అపూర్వ స్పందనను అందుకున్న ఈ కంపెనీ ఐపీవో, బిడ్ల విలువ పరంగా ఆల్ టైమ్ రికార్డును సృష్టించింది. ఈ పబ్లిక్ ఇష్యూకు ఏకంగా రూ.4.4 లక్షల కోట్ల విలువైన బిడ్లురావడం మార్కెట్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ రూ.11,607 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో ఐపీవోకు





వచ్చింది. ఇష్యూలో భాగంగా 7.13 కోట్ల షేర్లను జారీ చేయగా, చివరి రోజు ముగిసే సమయానికి ఏకంగా 3.85 కోట్ల షేర్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. అంటే, ఇష్యూ పరిమాణం కంటే 54.02 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయింది. ఇప్పటివరకు ఏ భారతీయ ఐపీవోకి ఇంత భారీ స్థాయిలో స్పందన లభించలేదు. గత ఏడాది బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపీవోకు వచ్చిన రూ.3.24 లక్షల కోట్ల బిడ్ల రికార్డును ఎల్జీ ఎలక్ట్రానిక్స్ తాజాగా అధిగమించింది. మరోవైపు, బులియన్ మార్కెట్లో వెండి ధర రికార్డుల మోత మోగిస్తోంది. ఒక్కరోజే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.6,000 పెరిగి రూ.1.63 లక్షల వద్ద సరి కొత్త గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు వెండి ధర 72 శాతం పెరిగినట్లయింది. అయితే, పది గ్రాముల బంగారం ధర మాత్రం రూ.1,23,600 వద్ద స్థిరంగా కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా ఔన్స్ వెండి ధర 50 డాలర్ల మార్కును దాటింది.

## ఒక్క నెలలో గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.8363 కోట్లు..





**న్యూఢిల్లీ,అక్టోబరు 10:** భౌగోళిక అనిశ్చితులు, అమెరికా షట్‌డౌన్ ప్రభావాలకు తోడు కరెన్సీ మార్కెట్ ఒడిదొడుకులు బంగారంధరలు ఒక్కసారిగా పెరుగుతుండటం వంటి అంశాలపై ఇన్వెస్టర్లు ఎక్కువగా గోల్డ్ ఈటిఎఫ్‌లపట్ల ఆసక్తిచూపించారు. ఒక్క ఆగస్టులోనే రూ.2190 కోట్ల ఇన్‌ఫ్లో ఉన్న గోల్డ్ ఈటిఎఫ్‌లు సెప్టెంబరులో నాలుగు రెట్లుపెరిగి రూ.8363 కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇదే అత్యధిక నెలవారీ ఇన్‌ఫ్లో అని చెప్పుకెవచ్చు. గోల్డ్ ఇటిఎఫ్‌లమొత్తం నిర్వహణ ఆస్తులు రూ.90వేల కోట్ల మార్కును దాటాయి. వెండి ఈటిఎఫ్‌ల్లో కూడా పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. భారత్ మ్యూచువల్ ఫండ్స్ సంఘం ఆంఫీ తాజా గణాంకాలు ప్రకారంబంగారం, వెండి కేటాయింపులు పెరగడంతో మల్టీ అసెట్ ఫండ్లు కూడా సుమారు రూ.5వేల కోట్ల ఇన్‌ఫ్లో నమోదుచేసినట్లు శ్రీరాం ఎఎంసి ఎండి కార్తీక్ జైన్ తెలిపారు. మరోవైపు ఈక్విటీఫండ్‌ల ఇన్‌ఫక్ష్ల రెండోనెలలోకూడా తగ్గాయి. ఆగస్టులో రూ.33,430 కోట్లు ఉంటే సెప్టెంబరులో 9శాతం తగ్గి రూ.30,421 కోట వరకూ ఉన్నట్లుఆంఫీ ప్రకటించింది. ఫ్లెక్సీ క్యాప్; మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్‌లు ఇన్‌ఫ్లోల్లో ముందున్నాయి. డెట్‌ఫండ్‌లనుంచి మాత్రం ఎక్కువ నిధులు విత్‌డ్రా కావడం గమ నార్హం. ప్రస్తుత తరుణంలో గోల్డ్‌సిల్వర్ ఈటిఎఫ్‌లకే ఇన్వెస్టర్లు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

## పిఎస్‌యు, ఐటి రంగం మద్దతు.. రెండోరోజూ లాభాల్లోనే ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇన్వెస్టర్లు రెండోత్రైమాసిక ఫలితాలపై ఎక్కువ ఫోకస్ పెంచారు. ఐపిఓ లావాదేవీలపైనా వారి నజర్ పెరిగింది. నిఫ్టీ వారాంతంలో 25,250 మార్క్ ఎగువన ముగిసింది. పిఎస్‌యు బ్యాంకు, రియాల్టీ, ఫార్మారంగ షేర్లు భారీగాపెరిగితే మెటల్, ఐటి రంగ షేర్లు క్షీణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 328.72 పాయింట్లుపెరిగి 82,500.82 వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 103.55 పాయింట్లుపెరిగి 25,285.35 పాయింట్లవద్దట్రేడింగ్‌ముగించింది. గడచిన రెండు సెషన్లలోను సెన్సెక్స్ నిఫ్టీలు 0.89శాతం, 0.96శాతంచొప్పున పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 0.36శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.59శాతంగా పెరిగింది. మార్కెట్లపరంగా సానుకూల ట్రేడింగ్‌కనిపించింది. బిఎస్ఇలో 2482 షేర్లు పెరిగాయి. 1695 కంపెనీల షేర్లు దిగజారితే మరో 173 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. వియ్‌వర్క్ ఇండియా షేర్లు 624.75గా కొనసాగాయి. రూబికాన్ రీసెర్చి 2,07,86,340 షేర్లకు బిడ్లు స్వీకరించింది. కెనరా రోబెకో అసెట్‌మేనేజ్‌మెంట్‌కంపెనీ కూడా 1,52,98,192 వాటాలకు బిడ్లు రాబట్టింది. కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ కంపెనీ తొలివిడతగా 1,37,68,160 షేర్లకు బిడ్లు వచ్చాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో యుకోబ్యాంకు 3.48, ఐఒబి 2.91శాతం, పీఎన్బీ 2.78శాతం, పంజాబ్ సింధుబ్యాంకు 2.76శాతం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.28శాతం, ఎస్బీఐ 2.16శాతం, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 1.64 శాతం, ఇండియన్‌బ్యాంకు 1.55శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 1.14శాతం, యూనియన్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియాలు 1.12శాతం లాభపడ్డాయి. ఇక టిసిఎస్ 1.11శాతం దిగజారింది. టాటా ఎలిక్సీ కూడా 3.01శాతం క్షీణించింది, ఫైవ్‌పైసా క్యాపిటల్ 6.32శాతం, జెఎస్‌డబ్ల్యూస్టీల్ 0.91శాతంచొప్పున క్షీణించాయి. గ్లోబల్ మార్కెట్ల పరంగా యూరోపియన్ మార్కెట్లు మిశ్రమంగా కొనసాగాయి. ఆసియా మార్కెట్లు వారాంతం ప్రభావాలను ఎదుర్కొన్నాయి. దక్షిణ కొరియా కోస్పీ కూడా ఫ్లాట్‌గానే ముగిసింది. ఇక వాల్‌స్ట్రీట్‌లో భారీ యుఎస్ సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. ఎస్ అండ్‌పి 500 0.28శాతం, నాస్‌డాక్ కాంపో జిట్ 0.08శాతం, డోజోన్స్ పారిశ్రామిక సగటు 243.36 పాయింట్లు చొప్పున దిగజారాయి.

## రూ.451 కోట్ల సమీకరణకు మిడ్‌వెస్ట్ ఐపిఒ..





**న్యూఢిల్లీ, అక్టోబరు 10:**మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒకు వస్తోంది. రూ.451 కోట్ల నిధులు సమీకరించే లక్ష్యంతో ఐపిఒలో ఒక్కోషేరుకు ధరను రూ.1014నుంచి రూ.1065గా నిర్ణయించింది. ఐపిఒలో ఈనెల 15న ప్రారంభం అయి 17వ తేదీముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బుకింగ్ 14న ప్రారంభిస్తారు. రూ.250 కోట్లు సమీకరించేందుకు కొత్తషేర్లు జారీచేస్తున్నది. ఆఫర్‌ఫర్‌సేల్ కిందమరో రూ.201 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఈ నిధులతో 130.3 కోట్లు మిడ్‌వెస్ట్ నియోస్టోన్ అనుబంధ సంస్థకు ఉన్న క్వార్ట్జ్‌యూనిట్ రెండోదశ విస్తరణకు ఖర్చుచేస్తారు. రూ.25.7 కోట్లు విద్యుత్ డంప్‌ట్రక్కుల కొనుగోలు, రూ.3.2 కోట్లు ఎంపికచేసిన గనుల వద్ద సౌరవిద్యుత్ సమీకరణకోసం వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది. మరో 562కోట్లు రుణాల చెల్లింపులకు వినియోగిస్తుంది. మిగిలిన నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయిస్తామన్నారు. ఈ సంస్థ గ్రానైట్‌తోపాటు క్వార్ట్జ్‌శుద్ధి విభాగంలోకి ప్రవేశించింది. అలాగే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ప్రాసెసింగ్‌లోకి కూడా వస్తోంది. బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగా డిఎఎం క్యాపిటల్ అడ్వయిజర్స్ మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసులు వ్యవహరిస్తున్నాయి. కెఫిన్ టెక్నాలజీస్ రిజిస్ట్రారుగా ఉంది. ఈనెల 24నస్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది.

## ఒక్కనెలలోనే బిజినెస్ ప్రీమియంలు రూ.40,206 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ బీమాసంస్థల్లో కొత్త బిజినెస్ ప్రీమియంలు గతనెలలో 14.81శాతంపెరిగి 35,020 కోట్లనుంచి 40,206 కోట్లకు పెరిగింది.వ్యక్తిగత సింగిల్ ఈబీమా ప్రీమియంలు కూడా 4515.78 కోట్లుగా ఉన్నాయి. వార్షిక పద్దతిలోచూస్తే 4.99శాతం వృద్ధి ఉన్నట్లు కంపెనీలు చెపుతున్నాయి. అలాగే బిజినెస్ ప్రీమియంలపరంగా కూడా గత ఏడాది 1,89,214 కోట్లనుంచి ఈఏడాది 2,03,668 కోట్లకు పెరిగినట్లు వెల్లడి అయింది. వార్షిక పద్దతిలోచూస్తే వ్యక్తిగత నాన్ సింగిల్‌ప్రీమియం 10,837 కోట్లుగా ఉంది. వార్షిఖ పద్దతిలో 2.16 శాతం వృద్ధి నమోదయింది. ఇక గ్రూప్ పాలసీపరంగా సింగిల్‌ప్రీమియంలు 32.39 శాతంపెరిగితేనెలవారీ వసూళ్లు 22,574 కోట్లుగా ఉన్నాయి. గ్రూప్ పాలసీ కేటగిరీలో 35.23శాతం వృద్ధినమోదయింది. గతంలో బీమా పట్ల అవగాహాలేని ప్రాంతాలకు సైతం ఇపుడు భారత్‌లో బీమా సంస్థలు విస్తరించి బీమాపట్ల అవగాహనను



పెంచి వారిని వ్యక్తిగత ప్రీమియంలవైపు ఆకర్షిస్తుండటంతో బీమారంగంలో ప్రీమియం మార్కెట్‌మరింతగా పెరుగుతున్నది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 5,39,804 మంది వ్యక్తిగత బీమా ఏజెంట్లు ఉండగా వార్షికపద్దతిలో 3.71శాతం ఏజెంట్ల సంఖ్యాపరంగా కూడా వృద్ధినమోదయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ఏపీ ఎయిర్ కార్గో ఫోరం ఇండియా చాప్టర్ చైర్మన్‌గా డాక్టర్ జి.సాంబశివరావు

విశాఖపట్నం, అక్టోబర్ 10. ప్రభాతవార్త

ఎయిర్ కార్గో ఫోరం ఇండియా (ఏసీఎఫ్ఐ), ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌కు చైర్మన్‌గా డాక్టర్ జి.సాంబశివరావు ఎన్నికయ్యారు. ఏసీఎఫ్ఐ రిజిస్టర్డ్ కార్యాలయం టెర్మినల్%-%2 అరైవల్, ఐజిఐ ఎయిర్‌పోర్ట్, న్యూ ఢిల్లీ 110037 వద్ద వుండగా.. ఈ చాప్టర్ ప్రధాన కార్యాలయం విశాఖపట్నంలో ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి(నాలుగు) అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో ఎగుమతి మరియు దిగుమతి కార్గో కార్యకలాపాలకు అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఫార్మా ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు (రొయ్యలు, చేపలు), పూలు, మొక్కలు, పరిశ్రమల, నౌకా స్పేర్స్ వంటి 10వ పేజీలో

## 'మహా' విశాఖ..

# ఇక మినీ ముంబై..!



**విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక -ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం -గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం -రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రశాంతమైన విశాఖ.. ఎటు చూసినా ఎత్తైన కొండలు.. పచ్చదనం.. మరో పక్క కడలి సొయగాలు. అటువంటి ప్రశాంత నగరం ఆర్థికంగా ఇప్పుడిప్పుడే బలమైన పునాదులు వేసుకొంటోంది. గతం వరకూ.. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న మహా నగరం విశాఖ.. ఆర్థిక రాజధాని విశాఖ.. పరిపాలన రాజధాని విశాఖ.. అంటూ ప్రచారం జరిగింది. అయితే.. అభివృద్ధి పరంగా గతం వరకూ ఆర్థికపరంగా విశాఖలో 30 శాతం కూడా అభివృద్ధి జరగలేదన్నది ఇక్కడున్న నిపుణులకు.. మేధావి వర్గానికి తెలియంది కాదు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో హైదరాబాదుపై అత్యధిక శ్రద్ధ అప్పట్లో పెట్టారు. అప్పటి రెండో ప్రాధాన్యత నగరమైన విశాఖపై అంతటి శ్రద్ధ గత ప్రభుత్వాలు పెద్దగా పెట్టలేదన్నది పలువురి అభిప్రాయం. అప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు విశాఖ అభివృద్ధికి ఏదో ప్రచారానికి పరిమితమైన విధంగా ప్రగల్భాలు పలికినప్పటికీ.. చేసింది మాత్రం కాస్త శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే.. ముందు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తరువాత ఏర్పడే ప్రభుత్వం అమలుచేయకపోవడం.. ఐటి పరం అభివృద్ధి పరంగా గతంలో పునాదులు పడినా.. దాన్ని భేఖాతర్ చేయడం జరిగిందన్నది విశాఖ వాసులకు తెలిసిన 10వ పేజీలో

## ఏపీ ఆర్థికాభివృద్ధి పరిస్థితుల నేపథ్యంలో..

# పీపీపీ విధానంపై మొగ్గు

**మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కావడం లేదు -పీపీపీకి ప్రైవేటుకు తేడా తెలియని జగన్ -ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కానివ్వం : జనసేన నగర అధ్యక్షులు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సీతంపేట, జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సంక్షేమము, అభివృద్ధితో ముందుకి దూసుకు పోతున్నారన్నారు. గత ఐదేళ్లలో కోల్పోయిన వాటిని పొందుతున్నామని రాష్ట్ర ప్రజలు ఇప్పుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వందేళ్లు ఉండాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం అవుతున్నాయని వైసీపీ ప్రచారం చేస్తుందని, అది సరి కాదని అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కావడం లేదని వివరించారు. పీపీపీకి ప్రైవేటుకు జగన్‌కి తేడా తెలియడం లేదన్నారు. పేద ప్రజలకు అత్యున్నతమైన మెరుగైన వసతులు అందించాలని, పేదల ఆరోగ్యం కోసం ఆసుపత్రులను, మెడికల్ కళాశాలలను తీర్చి దిద్దుతున్నారన్నారు. గత ప్రభుత్వ జీవోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఏమైనా మార్పులు జరిగాయా అని వైసిపి నేతలను నిలదీశారు. మెడికల్ కళాశాలల నామ్స్ కు అనుగుణంగా అన్ని జరుగుతున్నాయన్నారు. అంతే గాని ప్రైవేటు వ్యక్తులకు గాను, సంస్థలకు గాను మెడికల్ కళాశాలను ఆసుపత్రులను 10వ పేజీలో

# కొన్ని దశాబ్దాలుగా మచ్చలేని నాయకుడు స్పీకర్ అయ్యన్న

**జగన్ హయాంలోనే మెడికల్ కాలేజీల టెండర్లలో అవినీతి -దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడు : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్**



అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అదే తీరు కొనసాగిస్తున్నారని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గారు తీవ్రంగా విమర్శించారు. అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై జగన్ లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పీపీపీ విధానం సాఫీగా నడుస్తోందని, జగన్ అక్కడి మోడల్ చూసి మాట్లాడితే మంచిదని అన్నారు. జగన్ హయాంలోనే ఈ కాలేజీల టెండర్ల పేరుతో అవినీతికి పాల్పడ్డారని 10వ పేజీలో

## రూ.84 వేల కోట్లతో..

# రైడెంటో డేటా సెంటర్ ఏర్పాటుకు చర్యలు

**14న ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం**




# మనవడే ప్రధాన నిందితుడు

**కంచరపాలెం దోపిడీ కేసులో బిగ్ ట్విస్ట్ -సొంత ఇంట్లోనే దోపిడీకి ప్రణాళిక -అప్పులు తీర్చుకొనేందుకు స్నేహితులతో కలిసి పథకం -నేరం అంతరాష్ట్ర దొంగల ఖాతాలో వేసేందుకు హిందీలో మాట్లాడిన కేటుగాళ్లు -కారును మారికవలస నిర్మానుష ప్రాంతంలో విడిచిపెట్టిన వైనం -పరారై తిరిగి వచ్చి చోరీ సొత్తు పంచుకొంటుండడగా పోలీసులకు చిక్కిన నేరస్తులు -ప్రధాన నిందితుడితో పాటుగా ముగ్గురు అరెస్ట్ -రూ.2 లక్షల 10 వేలు నగదు, 12 తులాల బంగారం, కారు స్వాధీనం -అత్యుత్తమమైన నైపుణ్యం కనబరిచిన పోలీసులకు ప్రశంసలు**




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంచరపాలెం దోపిడీ కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకొంది .. మనవడే ప్రధాన నిందితుడిగా వ్యవహరించి సొంత ఇంటిలోనే దోపిడీకి ప్రణాళిక రచించాడు.. స్నేహితులతో కలిసి పధకం పన్ని భారీ దోపిడీ చేయించాడు.. పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి రెండు రోజుల వ్యవధిలోనే కంచరపాలెం దోపిడీ కేసులోని నేరస్తులను అరెస్ట్ చేసారు. శుక్రవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కేసుకు సంభందించిన వివరాలను తెలియజేసారు. ఎల్లమ్మ అనే వృద్ధురాలు తన కోడలు, మనవడు, మనవరాలతో కలిసి ఇంద్రానగర్ 5వ వీధి, కంచరపాలెంలో నివసిస్తున్నారు. ఆమె కుమారుడు ఈ నెల 4వ తేదీన శుభకార్యం నిమిత్తం హైదరాబాద్ వెళ్ళాడు . మరుసటి రోజు రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో, గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తన ఇంటి వెనుక తలుపు పగలగొట్టి లోనికి ప్రవేశించి ఆమెను తన 10వ పేజీలో



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

ఔషధాల తయారీలో నాణ్యత పాటించకపోతే దగ్గుమందు వంటి విషాదాలు ఎదురవుతాయని ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో ముడి పదార్థాల ఎంపిక నుండి తుదిప్యాకింగ్ వరకు ప్రతి దశలో అత్యుత్తమ భద్రత ప్రమాణాలు పాటించాల్సిందేనని 'గీతం' స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ ఉత్తమ ఔషధ తయారీ విధానాల దినోత్సవం లో భాగంగా శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ ఆరోగ్యం మరియు రోగుల భద్రత కోసం మందుల నాణ్యతపై రాజీ లేకుండా ఉండటం ఎంతో ముఖ్యమని

## ఔషధాల తయారీలో నాణ్యత పాటించకపోతే..

# దగ్గుమందు వంటి విషాదాలు

**'గీతం' ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్**

అన్నారు. రాజస్థాన్‌లో డైఇథిలీన్ గ్లైకాల్ కలుషితత వల్ల జరిగిన దగ్గు మందు విష ఘటనను ఉదాహరణగా చూపిస్తూ, ఔషధ తయారీ నిబంధనలను ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అలాగే, సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ చేసిన తాజా సవరణలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు పాటిస్తున్న నాణ్యతా విధానాల గురించి ఆయన చర్చించారు. గౌరవ అతిథిగా హాజరైన మాజీ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా),ఔషధ శాస్త్రవేత్త సోమనాథ్ బసు ఆధునిక ఆరోగ్యరంగంలో మరియు ఔషధ ఉత్పత్తిలో నాణ్యత ప్రాముఖ్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ రంగంలో రెగ్యులేటరీ ప్రమాణాలు, నాణ్యతపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఫార్మాస్యూటికల్ సైన్స్ విద్యార్థులు ప్రొఫెషనల్ నైతిక ప్రమాణాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. రోగుల భద్రతను కాపాడటం, నైతిక విలువలను పాటించడం, వృత్తి పరమైన నిజాయితీని నిలబెట్టుకోవడం పట్ల తమ కట్టుబాటును వారు వ్యక్తం చేశారు. ఓరల్ ప్రెజెంటేషన్,క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఈ సంవత్సరపు థీమ్‌కు అనుగుణంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. డా.జి.వి.రాధా, డా.సాగర్ సుమన్ పండా, డా.అన్నమ్మాదేవి, డా.ఆర్.బి.నలందా సంధానకర్తలుగా వ్యవహరించారు.

## రుషికొండ ప్యాలస్ వినియోగంపై

# ప్రజాభిప్రాయం కావాలి

**మంత్రివర్గ ఉపసంఘం**




## హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్

# ముసుగులో వ్యభిచారం

**దువ్వాడ పీఎస్ పరిధిలోని లావైసీ హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్‌పై టాస్క్ ఫోర్స్ దాడులు -ముగ్గురు నిర్వాహకులు, ఒక సహాయకుడు, ముగ్గురు విటులు అరెస్ట్ -సంరక్షణ కేంద్రానికి ముగ్గురు బాధిత మహిళలు**



## కొన్ని దశాబ్దాలుగా మచ్చలేని నాయకుడు స్పీకర్ అయ్యన్న

9వ పేజీ తరువాయి ..

ఆరోపించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కాక, వైద్య విద్యార్థులకు న్యాయం జరిగేలా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. చంద్రబాబు గారు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంటే, జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు. జగన్‌కు అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా లేదని ఆయన వ్యాఖ్యానించారు. "పరిశ్రమలు పెట్టే వారిని బెదిరిస్తూ, తన అనుచరులతో కంపెనీ ప్రతినిధులు కు బెదిరింపు మెయిల్స్ చేయిస్తున్నారు అని విమర్శించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ కార్యదీక్షతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. రాష్ట్రం అభివృద్ధి చెందు తుంటే, జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొన్ని దశబ్దాల కాలం నుండి మచ్చ లేని నాయకుడి గా ఉన్నారు అని ఆయన్ని విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డికి లేదని, అదేవిధంగా స్పీకర్ ని పర్మిషన్ అడిగి అసెంబ్లీలోకి వచ్చి మెడికల్ కాలేజ్ అంశాల గురించి చర్చించాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

## రూ.84 వేల కోట్లతో..

విశాఖపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గూగుల్ అనుబంధ సంస్థ రైడెంటో డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటుపై ఈనెల 14న ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ఈ మేరకు 13న వీరు ఢిల్లీ బయలుదేరి వెళ్ళనున్నారు. రూ.84 వేల కోట్లతో రైడెంటో డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఈ ఒప్పందం జరగనుంది. ఈ డేటా సెంటర్ ప్రారంభమైతే అనేక వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు అనేకమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా కూడా ఉపాధి కలుగుతుంది.

## మనవడే ప్రధాన నిందితుడు

9వ పేజీ తరువాయి ..

మనవడిని ప్లాస్టర్, ప్లాస్టిక్ ట్యాగ్ వైర్లతో కట్టేసి నిర్బంధించి,ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలు, మనవడి డైమండ్ ఉంగరం, బీరువాలో ఉన్న రూ.50 వేలు నగదు దోచుకున్నారు. తర్వాత ఇంటి ముందు పార్క్ చేసిన కారును కూడా దొంగలించి అక్కడ నుంచి పరారయ్యారు. ఈ ఘటన అనంతరం బాధితులు తమ కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, ఆయన కంచరపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీపీ శంఖబ్రత భాగ్చిఆదేశాల డీసీపీ క్రైమ్స్ లతా మాధురి ఆధ్వర్యంలో ఇంచార్జ్ క్రైమ్స్ ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, ప్రత్యేక పరివేక్షణలో దర్యాప్తు అధికారి వెస్ట్ క్రైమ్ ఎసిపి మీసాల చంద్రమౌళి ఆధ్వర్యంలో కంచరపాలెం క్రైమ్ ఎస్సై షేక్ అబ్దుల్ మరూఫ్ అతని సిబ్బంది సీసీఎస్ బృందంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసారు. సీసీ కెమెరా ఫుటేజ్లు,మొబైల్ కాల్ డేటా, సాంకేతిక ఆధారాలను విశ్లేషించగా, ఈ దోపిడి ఇంటిలో ప్రణాళికతోనే జరిగినట్టు తేల్చారు. వృద్ధురాలి మనవడు ధర్మల కృష్ణ కాంత్ తన ముగ్గురు స్నేహితులతో కలిసి ఒక పథకం ప్రకారంఈ దోపిడీ చేయించినట్లు తేల్చారు.

### నేరం చేసిన తీరు..

వృద్ధురాలి మనవడు ధర్మల కృష్ణకాంత్ (19 ) తండ్రి వలే వ్యాపారంలో సక్సెస్ అవ్వాలని, తొందరగా ఎదగాలని ఆన్లైన్ ట్రేడింగ్ చేసి భారీ నష్టాలు ఎదుర్కొని, అప్పుల్లో కూరుకున్నాడు. అప్పులు తీర్చుకునేందుకు తన స్నేహితులు పరపతి ప్రమోద్ కుమార్ (30 ), షేక్ అభిషేక్ (21 ),అవసరాల సత్య సూర్య కుమార్ (22) లతో కలిసి తన సొంత ఇంట్లోనే దొంగతనం చేయాలనిప్రణాళిక వేసుకున్నాడు. నేరానికి ఏమి ఉపయోగించాలి నేరం తరువాత ఎలా తప్పించుకోవాలి అని ప్రణాళిక చేసుకున్నారు. కృష్ణకాంత్ , ప్రమోద్ ఆన్లైన్ లో నేరానికి ఉపయోగించడానికి వాడే ప్లాస్టిక్ ప్యాకేజీ కి ఉపయోగించే ప్లాస్టిక్ ట్యాగ్ వైర్స్ చూసి వాటిని విశాఖపట్నంలో కొనుగోలు చేసుకొని సిద్ధం చేసి పెట్టుకున్నారు. హెల్మెట్ లోపల వుండే బ్లాక్ క్లాత్ ను తీసి, మాస్క్ లాగా ఉపయోగించడానికి సిద్ధం చేసుకొని, మెడికల్ షాప్ లో దొరికే సర్జికల్ మాస్కులు అండ్ సర్జికల్ గ్లోవ్స్ కొనుగోలు చేసి పెట్టుకొని ప్రతిరోజు ఫోన్ ద్వారా ప్రణాళిక చేస్కుంటూ ఇంట్లో వున్న సిసి కెమెరాలు కుడా పని చెయ్యక పోవడంతో ఆ విషయం కుడా మాట్లాడుకొని నేరం చేస్తున్న సమయంలో హిందీ తప్ప ఏ బాష మాట్లాడకుడదు అని చెప్పుకొని అలా వేరే రాష్ట్రం నేరస్థులు అనుకొనే విధంగా వీరంతా అక్టోబర్ 5న రాత్రి, కృష్ణ కాంత్ తండ్రి హైదరాబాద్లో పని మీద వెళ్లిన సమయంలో, తన నాయనమ్మ ను కట్టేసి, బీరువాలో ఉన్న బంగారం, నగదు దోచుకుని, నేరం చేస్తున్న లో సమయం లో తన నాయనమ్మ తో పాటు తనని కూడా కాళ్ళు చేతులు కట్టి, తనను కూడా కొట్టమని కృష్ణకాంత్ ప్లాన్ లో బాగంగా తెలియ చేశాడు. దొంగతనం అనంతరం నిందితులు ముందు పార్క్ చేసిన కారు లో సిసి ఫుటేజ్ కు దొరకకుండా వెళ్లిపోవాలనే ఉద్దేశంతో పోలీస్ చెకింగ్ తక్కువగా వున్న ప్రాంతం నుండి వెళ్ళడానికి నిర్ణయించుకుని ఎన్ఏడి మీదుగా,గోపాలపట్నం,ప్రహ్లాదపురం, అడవివరం , హనుమంతవాక వైపు నుండి వెళ్ళి మారికవలస వద్ద నిర్మానుష్య ప్రాంతంలో రోడ్డు ప్రక్కన కారు నీ విడిచిపెట్టి అక్కడ నుండి ఆటో ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వచ్చి విజయవాడకు పారిపోయి అక్కడ నుండి హైదరాబాద్ పారిపోయారు. ఈ మేరకు కందరపాలెం పోలీస్ లు టెక్నికల్ అసిస్టెన్స్ ద్వారా నిందితులను కనిపెట్టి వారివెంటపడడంతో తప్పించుకునే ప్రయత్నంలో తిరిగి తిరిగి విశాఖపట్నంకు వచ్చి బంగారం, నగదు పంచుకుంటుండగా నిందితులను పోలీసులు వల పన్ని పట్టుకున్నారు.నేరస్తుల నుండి రూ.2లక్షల 10 వేలు నగదు, 12 తులాల బంగారం, కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నలుగురిని అరెస్ట్ చేసారు.

### అత్యుత్తమమైన నైపుణ్యంప్రదర్శించిన పోలీసులు ...

కంచరపాలెం దోపిడీ కేసును ఛేదించడానికి పోలీసుకేలు అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించారు. నిందితులుకోసం ఒక పక్క సీటీ లో గాలింపు చర్యలు ముమ్మరం చేసారు . మొబైల్ డేటాలో అనుమానాస్పద యాప్లు, డిలీట్ అయిన చాట్స్, ట్రేడింగ్‌కి సంబంధించిన హిస్టరీ, ప్లాస్టర్ సెర్చ్ హిస్టరీ లాంటి ఆధారాలను గుర్తించి, టెక్నికల్ విస్లేష్ణ ద్వారా కేవలం రెండు రోజుల్లోనే కేసును విజయవంతంగా ఛేదించారు. విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో శోధన చర్యలు చేపట్టి, నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు. తమ దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందినివిశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ అభినందించారు.

### యువత తప్పుదారులు పెట్టొద్దు : సీపీ శంఖబ్రత బాగ్చి

ఆన్లైన్ ట్రేడింగ్, ఫాస్ట్ మనీ ఆకర్షణలతో చాలా మంది యువత తప్పుదారులు పడుతున్నారనీ కష్టపడి సాధిం చిన విజయం మాత్రమే శాశ్వతం అనీ షార్ట్ కట్ లాభాలు జీవితాన్ని నాశనంచేస్తాయనీ సీపీ శంఖబ్రత బాగ్చి యువతుకు సూచించారు. జీవితంలో సమస్యలువచ్చినప్పుడు చట్టవ్యతిరేక మార్గంకాకుండా, కుటుంబ సభ్యులతో మాట్లాడి సరైన దారిఎంచుకోవాలన్నారు.ఒక తప్పు నిర్ణయం మీ భవిష్యత్తుని చీకటిలోకి నెడుతుందన్నారు.

## ఏపీ ఎయిర్ కార్గో ఫోరం ఇండియా చాప్టర్ చైర్మన్‌గా డా.జి.సాంబశివరావు

9వ పేజీ తరువాయి ..

వస్తువుల ఎగుమతికి, అలాగే బంగారం, వెండి, వజ్రాలు వంటి వస్తువుల దిగుమతికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. వీటి ద్వారా రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలు పెరగడంతో పాటు స్థానిక యువతకు, ముఖ్యంగా మహిళలకు, లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి.ప్రస్తుతం విశాఖపట్నం ఫార్మా ఎస్ ఇ జెడ్, వీ ఎస్ ఇ జెడ్, ఏ పీ ఎస్ ఇ జెడ్ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న ఔషధ ఉత్పత్తులు ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాల ద్వారా ఎగుమతి అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ కార్గో కనెక్టివిటీ మెరుగుపడితే, పరిశ్రమలు, ఎంఎస్ ఎంఈలు, మహిళా వ్యాపారులు, స్టార్టప్‌లకు ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది, రాష్ట్రంలో సమగ్ర ఎయిర్ కార్గో ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ఎసీ ఎఫ్ ఐ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిఎమ్మార్, కస్టమ్స్, జీఎస్టీ, ఎయిర్ కార్గో క్యారియరు, ఇతర భాగస్వాములతో సమన్వయం చేస్తూ సులభమైన వ్యాపార వాతావరణం (ఈజీ అఫ్ డూయింగ్ బిజినెస్) కోసం పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాలను ప్రపంచవ్యాప్తంగా అనుసంధానించడం ఎసీఎఫ్ఐ ప్రధాన లక్ష్యం. దీని ద్వారా మామిడి, పండ్లు, కూరగాయల ఎగుమతి పెరిగి, రైతులు, వ్యవసాయ రంగానికి లాభం చేకూరుతుంది.

## ఇక మినీ ముంబై..!

9వ పేజీ తరువాయి ..

విషయమే. గత అభివృద్ధి మాటేమో కానీ.. ప్రస్తుతం ఏపీ(విభజన తరువాత)లో విశాఖ నగరం ప్రాధాన్యతను సంతరించుకొంది. ఓ మినీ ముంబై నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు తీవ్ర కృషిచేస్తారు.

### విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించింది. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడులకు ఆమోదంతో పాటు సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. కేబినెట్ సమావేశంలో ఏ సంస్థకు ఆమోదం తెలుపుతున్నామో సంబంధిత శాఖ సమన్వయం చేసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నప్పుడు వాటి ఫలాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలపై చర్చ అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చంద్రబాబు మాట్లాడారు.

## ఏపీ ఆర్థికాభివృద్ధి పరిస్థితుల నేపధ్యంలో..

9వ పేజీ తరువాయి ..

ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం, పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేయడం వైసీపీ నేతలు చేశారని ఇప్పుడు కూడా అదే పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అదే విధంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, విశాఖ ప్రజల ఆస్తి స్టీల్ ప్లాంట్ అని, ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కాదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా ప్రతిపక్ష నాయకుడిలాగా వ్యవహరించాలని జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డిలో మార్పు రావాలని, లేనిపక్షంలో ఆ 11 సీట్లు కూడా రానున్న ఎన్నికల్లో రావని జోష్యం చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే ఉండాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరావు, కార్పొరేటర్లు కందుల, నాగరాజు, బిసెట్టి వసంతలక్ష్మి, జనసేన నేతలు జగదీష్, శివ ప్రసాద్ రెడ్డి, మాసి భోగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలస్ వినియోగంపై..

విశాఖపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

రుషికొండ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడంపై మంత్రివర్గ ఉపసంఘం తీర్మానం చేశారు. శుక్రవారం మంత్రివర్గ ఉప సంఘం భేటీలో రిషి కొండపై మాట్లాడారు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై చర్చించిన తర్వాత ప్రజల అభిప్రాయాన్ని కూడా తీసుకోవాలని నిర్ణయించారు. ఈ భవనాన్ని ప్రయోజనకరంగా వినియోగించేందుకు సిఫార్సులు చేయాలని కోరారు. భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, డీబీవీ స్వామి, కందుల దుర్గేశ్ పాల్గొన్నారు.రుషికొండ భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసే అంశంపై కసరత్తు చేశారు. భవనం నిరుపయోగంగా ఉండటం వల్ల ఖర్చులు ప్రభుత్వం భరించాల్సి వస్తోందని మంత్రులు అన్నారు. నెలకు లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటెనెన్స్ ఖర్చులు పెట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ కమిటీ త్వరలో ప్యాలెస్ వినియోగంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

## హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్ ముసుగులో వ్యభిచారం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్కోఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడు నేతృత్వంలోనే ఎస్సై భరత్ కుమార్ రాజు తన సిబ్బందితో కలిసి దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లావైసీ హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్‌లో నిర్వహించిన ఈ దాడుల్లో ముగ్గురు బాధిత మహిళలతో వ్యభిచారం చేస్తున్నట్టు గుర్తించారు. హెయిర్ అండ్ బ్యూటీ సెంటర్ నిర్వాహకులు కిల్లాడ ప్రవీణ్(28), యెజ్జపురపు దమయంతి(38),కొసనం హైమవతి(30) లను సహాయకుడు అమిత్ గౌతమ్(28),ముగ్గురు విటులతో పాటుగా ముగ్గురు భాదిత మహిళలను సేఫ్ కస్టడీ నిమిత్తం అదుపులోనికి తీసుకొని దువ్వాడ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు దువ్వాడ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. బ్యూటీ సెంటర్స్ నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ, వ్యభిచారం నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ,నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో ముమ్మర తనిఖీలు జరుగుతుంటాయనీ ఈ సందర్భంగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరవాసులు వారివారి పరిసరప్రాంతాలలో, స్పా సెంటర్ లలో అనధికారిక వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అనుమానం ఉంటే నేరుగా డయల్ -100/112కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి, స్పా సెంటర్‌లలో అనధికారిక వ్యభిచార కార్యకలాపాలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## జెడ్ ప్లస్ సెక్యూరిటీ తెలియదా?

### సీపీ హుందాగా మాట్లాడాలి : మాజీ మంత్రి అమర్ నాథ్



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఉత్తరాంధ్ర పర్యటనను విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో విశాఖ సీపీ వ్యఖ్యలపై అమర్నాథ్ మండిపడ్డారు. వైఎస్ జగన్ జెడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్నారనే విషయం సీపీకి తెలియదా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మెడికల్ కాలేజీలపై తమ విధానం ఏంటో మరోసారి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కోట్లాది మంది ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనేది వైస్ జగన్ విధానం. వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు. ఉచితంగా ఇవాల్సిన మెడికల్ సీటును పీపీపీ పద్ధతిలో 66 లక్షలకు కొనుక్కోవాల్సిన పరిస్థితి విద్యార్థులకు ఏర్పడింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకమని జగన్ చెప్పారు. చిరు వ్యాపారులు తమ కష్టాన్ని జగన్ కి చెప్పుకున్నారు. గోవాడ రైతులు ఫ్యాక్టరీ దుస్థితిని జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో షుగర్ ఫ్యాక్టరీకి 89 కోట్లు సహాయం చేశారు. రైతులకు అండగా ఉంటామని జగన్ హామీ ఇచ్చారు. బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు జగన్ను కలిసి తమ వేదన చెప్పుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారమే బల్క్ డ్రగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తన పర్యటనలో కేజీహెచ్ చికిత్స పొందుతున్న చిన్న పిల్ల పరామర్శించారు. చనిపోయిన వారికి ఐదు లక్షలు పరిహారం పార్టీ తరపున అందించారు అని తెలిపారు. అలాగే, వైఎస్ జగన్ పర్యటనకు పోలీసులు అనేక ఆంక్షలు పెట్టారు. పర్యటనకు ప్రజలు రాకుండా అడ్డుకోవాలని చూశారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా భారీ స్థాయిలో ప్రజలు వచ్చారు. విశాఖ నగర కమిషనర్ చాలా సీనియర్ ఐపీఎస్ అధికారి. సీపీ హుందాగా మాట్లాడాలి. మాజీ సీఎం జగన్ జెడ్ ప్లస్ కేటగిరిలో ఉన్నారనే సంగతి సీపీకి తెలియదా?. వైఎస్ జగన్ను ఉద్దేశించి ఎమ్మెల్యే అంటూ సీపీ మాట్లాడడం సరికాదు. తన వ్యాఖ్యలను ఆయన ఉపసంహరించుకోవాలి. ఎమ్మెల్యేకు అయితే ఎందుకు మూడువేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు?' అని ప్రశ్నించారు.

## కోలాహలం నడుమ బాస్కెట్ బాల్ టోర్నమెంట్

### అన్నేపు రామచందర్‌ను ప్రశంసించిన డిఇఓ డా. ఎన్ ప్రేమకుమార్.. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

శ్రీ పుట్టా మన్మధరావు స్మారక క్లబ్ తరుపున శుక్రవారం బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం అయ్యింది. 56 గ్రూపులకు 82 మ్యాచ్‌ల నడుమ ఉత్సాహంగా ఈ టోర్నమెంట్ మొదలయ్యింది. డియివో డా.ఎన్. ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా, 4వ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రూపాయి కూడా ఫీజ్ తీసుకోకుండా రామచందర్ గత 19 ఏళ్లుగా ఉచితంగా బాస్కెట్ బాల్ లో ఎందరికో తర్ఫీదు ఇచ్చిన వైనాన్ని ప్రశంసిస్తూ గుర్తు చేశారు. ఈ గ్రౌండ్ లో శిక్షణ పొంది నేషనల్ ఇంటర్నేషనల్స్ కు ఆది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు రామచందర్ దగ్గర శిక్షణ పొందిన ఎందరో స్థిరపడడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా బాస్కెట్బాల్ పితామహులు బొజ్జ రామయ్య, లలిత్, రామమోహన్, విజయ్, డా.కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు మాట్లాడారు. శివకుమార్, మహేష్, చంద్రశేఖర్ తదితరులు సహకరించిన కార్యక్రమంలో అన్నేపు రామచందర్ మాట్లాడుతూ ఉచితంగా బాస్కెట్ బాల్ శిక్షణ ఇస్తున్న తనకు వెన్నంటిప్రోత్సహిస్న్ను ఎయు డా. విజయమోహన్, డా. పల్లవి, క్రీడాకారుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 15 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## దేశంలో అతిపెద్ద కుంభకోణం కల్తీ మద్యం

### వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరదు కళ్యాణి



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

దేశంలో అతిపెద్ద కుంభకోణం కల్తీ మద్యమనీ వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరదు కళ్యాణి అన్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్తీ మద్యంపై సిబిఐ విచారణ జరిపించాలన్నారు. ఈ కుంభకోణంలో ఉన్న పెద్దలు అందరూ బయటికి రావాలన్నారు. టిడిపికి నిజంగా సంబంధం లేకపోతే ఎందుకు సిబిఐ విచారణకు వెనకాడుతున్నారో చెప్పాలన్నారు..సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఇంటి సమీపంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారన్నారు. కల్తీ మద్యానికి సూత్రధారులు పాత్ర దారులు టిడిపి నేతలే విమర్శించారు.. నాణ్యమైన విద్య వైద్య ఆంధ్ర ప్రదేశ్ గా వైయస్ జగన్ రాష్ట్రాన్ని మార్చారనీ అన్నారు. కల్తీ మద్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని చంద్రబాబు మార్చారనీ, కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతుంది అన్నారు కల్తీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా టిడిపి నేతలు మార్చుకున్నారన్యాస్ ఊరూరా కల్తీ మద్యానికి టిడిపి నేతలు పాల్పడుతున్నారన్యాస్ నారావారి పాలన కల్తీ సారా పాలనగా మారిందన్నారు. కల్తీ మద్యానికి ఎంతోమంది బలయ్యారనీ, నకిలీ మద్యం మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై లేదన్నన్నారు ప్రతి మూడు బాటిల్ లో ఒకటి కల్తీ మద్యమే అన్నారు.

## బాల్యం విద్యా పథకం.. మరింత పటిష్టం

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల్యం విద్యార్థులను అభినందించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త

బాల్యం కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పెందుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో సెప్టెంబర్ 7, 2025 తేదీన జాతీయస్థాయిలో లైవ్ కాంపిటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జీవీఎంసీ బాల్యం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాల్యం విద్యార్థులకు మంచి వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. దేశంలో 20 రాష్ట్రాలకు సంబంధించి 150 జిల్లాల నుండి 250 మంది 3 నుండి 5 సంవత్సరాలలోపు విద్యార్థినీ విద్యార్థులు ఈ జాతీయస్థాయి లైవ్ కాంపిటీషన్ పోటీలలో పాల్గొన్నారని మేయర్ తెలిపారు. సెప్టెంబర్ 7, 2025న జాతీయస్థాయిలో లైవ్ కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్కాపురం, చెంగాల రావు పేట బాల్యం కేంద్రాలలోని 4 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు కారే హరి లిశిక, దోమానా గ్రీష్మ లు ఆంగ్ల పద్యాల కేటగిరిలో విజేతలగా నిలిచారని, ఆర్. పి. పేట, ప్రగతి నగర్ బాల్యం కేంద్రాలలోని 4 సంవత్సరాల వయసు గల చిటికెల హాన్విక, పిల్లి ప్రణతి లు ఫాన్సీ డ్రెస్ కేటగిరీలో విజేతలగా నిలిచారని, వీరిని ఢిల్లీలోని "చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్"నిర్వాహకులు మెడల్స్, షీల్డ్స్, ప్రతిభా ధ్రువీకరణ పత్రాలు అందించారని నగర మేయర్ విద్యార్థులకు ఆశీస్సులు అందిస్తూ ఆయా బాల్యం కేంద్రాల అధ్యాపకులను అభినం దించారు. ఇదే స్ఫూర్తితో బాల్యం కేంద్రాల లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగాను, భావి పౌరులుగా తీర్చిదిద్దాలని నగర మేయర్ ఉపాధ్యాయు లకు సూచించారు. 8వ జోనల్ కమిషనర్, బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ హెచ్. శంకర్రావు, బాల్యం ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ తోపాటు బాల్యం కేంద్రాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టిడిపి నాయకులు సేనాపతి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక బూటకం..

విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరగనున్న వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం దక్షిణ వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బకాయిలు చెల్లిస్తేనే వైద్యం చేస్తాం

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి సంబంధించి రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా విశాఖ నగరంలో కూడా పలు ఆసుపత్రుల యాజమాన్యాలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. విశాఖలోని 63 ఆసుపత్రులు నెట్ వర్క్ పరిధిలో ఉండగా, వీటిలో 23 ఆసుపత్రులు శుక్రవారం ఓపీ తీసుకోకుండా బంద్ పాటించాయి. కేవలం అత్యవసర సేవలు మినహా మిగిలిన ఓపి సేవలు అన్ని నిలిపివేశాయి. దీంతో సుదీర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బంద్ పాటిస్తున్న ఆసుపత్రుల యాజమాన్యాలతో ఓవైపు చర్చలు నడుపుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో పెండింగ్ బిల్లులు చెల్లిస్తే తప్ప సేవలందించేందుకు ససేమేరా అని ప్రకటించడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇక విశాఖలో ఉన్న నెట్వర్క్ కార్పొరేట్ ఆసుపత్రుల విషయాని పరిశీలిస్తే సుమారు 400 నుంచి 500 కోట్ల వరకు బకాయిలు గత ప్రభుత్వం నుంచి పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని, ప్రస్తుతం అప్లోడింగ్ విధానంలో ఉన్న వాటిపై కూడా సకాలంలో తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వైద్యస్వీ స్పెషాలిటీ ఆసపత్రుల అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. మరోవైపు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఉన్న ఈ కోఆర్డినేటర్లు అంతా రోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా మిగిలిన ఆసుపత్రులలో ఆయా సేవలు పొందే విధంగా రోగులకు సూచిస్తున్నప్పటికీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. అయితే ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు వారి ఇబ్బందలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కనీసం స్పందించకపో వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాము ఈ నిరసన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకొని ఆదుకోవాలని ఆశ ప్రతినిధులు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెండింగ్ బకాయిలు మంజూరు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు.

## విఎంఆర్‌డిఏ గార్డెన్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు డిమాండ్

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



విఎంఆర్‌డిఏ పార్కుల్లో అక్రమంగా తొలగించిన గార్డెన్ కార్మికులను తక్ష ణమే విధుల్లోకి తీసుకోవాలని విఎంఆం "డిఏ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వి.కృష్ణారావు డిమాండ్ చేసారు. సెంట్రల్‌పార్కు, కైలాస్‌గిరి, ఉడాపార్కు, తెన్నేటిపార్కులలో పనిచేస్తున్న గార్డెన్ కార్మికులను డిఎఫ్ఓ అధికారి అన్యాయంగా 18 మంది కార్మికులను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ, కార్మికచట్టాలు గార్డెన్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం అక్కయ్యపాలెం వద్దనున్న డిసిఎల్ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా నిర్వహించింది. అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకునే విధంగా డిసిఎల్ అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు.కార్మికులు సిహెచ్ దుర్గఅప్పారావు, సింహాద్రి, రాంబాబు, శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

ANNOUNCEMENT

★ నేను, సుమన్ కుమార్ రాజు వుద్దరాజు, ఫ్లాట్ 406, ఎస్ఎస్ ఇగ్నేష్ రెసిడెన్సీ, మిథిలాపురి కాలనీ, మధురవాడలో నివసిస్తున్నాను, నా కొడుకు శ్రీ విష్ణు వుద్దరాజు యొక్క UK అధికారులు జారీ చేసిన OCI కార్డ్ (నం. A4639002) మరియు UK పాస్‌పోర్ట్ (నం. 564716085) పోగొట్టుకున్నాను. దొరికితే, దయచేసి నన్ను 9063654341 నంబర్‌లో సంప్రదించండి. పోలీసు ఫిర్యాదు దాఖలైంది. (Ro.No.25977)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జోకర్ ఇకనైనా ఆగేనా....?

### రోడ్డున పడుతున్న కుటుంబాలు..-జూదాలకు అడ్డాగా మారిన మండలం..-నిద్ర మత్తులో నిఘా వ్యవస్థ



ఎటపాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిసర ప్రాంతాల్లో జూదాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. పేకాటను సరదా కోసం కొందరు ఆడితే, డబ్బు సంపాదనే ధ్యేయంగా రాత్రి పగలు అనే తేడా లేకుండా జోరుగా సాగిస్తున్నారు. మరికొందరు వ్యసనంగా మార్చుకొని ఆడుతున్నారు. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఎటపాక మండలం ఇందుకు అడ్డాగా మారిందని బాహాటంగానే చర్చ నడుస్తోంది. దీనిని కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని బొజ్జిగుప్ప, తునికిచెరువు అటవీప్రాంతం, చోడవరం, రాయనిపేట, గుండాల అలాగే గోదావరి పరివాహక ప్రాంతాల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు కలిసి మచ్చటగా మూడు ముక్కలటా జోరుగా సాగిస్తున్నారు. ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అవసరాన్ని బట్టి పేకాట ఆడే ప్రదేశాలను సైతం నిర్వాహకులు మారుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దుగా మండల కేంద్రం ఉండడంతో వివిధ ప్రాంతాల అయిన తిరువూరు భద్రాచలం, ఖమ్మం, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, జూలూరుపాడు, సూర్యాపేట దూర ప్రాంతాల నుంచి పేకాటకు వస్తున్నారు. జూదంలో లక్షలు చేతులు మారుతున్నాయి. జూదగాళ్లు పేకాటను అలవాటుగా మార్చుకొని తీవ్రంగా నష్టపోతున్నారు. అన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఆంధ్ర ప్రాంతంలో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూదాట వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఎన్నో పచ్చని సంసారాలు నాశనమవుతున్నాయని మహిళలు ఆవేదన చెందుతున్నారు.ఇంత జరుగుతున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జూదాలపై తగుచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## 40 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు



రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త

ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా శుక్రవారం జడ్డంగి పి.హెచ్.సిలో 40 మంది గర్భిణీలకుఆరుగురు యం.ఎల్.హెచ్.పిలు స్కానింగ్ వైద్య పరీక్షలను చేశారు. బి.పి., సుగర్, ఎత్తు, బరువు పరీక్షలను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందించే పోషకాహారంతో బాటు సహజంగా దొరికే ఆకుకూరలు, జామ, బొప్పాయి పండు ఇలా అన్నింటినీ తినాలని హెచ్.వి.లు భూముల వెంకటరమణ, నీలాద్రి లక్ష్మీ గర్భిణీలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం తల్లి, బిడ్డకు సురక్షితమని యం.ఎల్.హెచ్.పిలు సరస్వతి అన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ ఇ ఓ గొడుగు నాగవాసు, హెచ్.విలు బి.వెంకటరమణ, నీలాద్రి లక్ష్మీ, యం.ఎల్.హెచ్.పిలు మురళీ, సరస్వతి, కుమారి, భవాని, రమ్య, స్టాఫ్ నర్స్ సత్యవేణి, ఏ.ఎన్.యం.లు శేషారత్నం, లక్ష్మీ, లీలావతి, రామలక్ష్మీ, సుజాత, కన్నయ్యమ్మ, కుమారి, ఆశలు రాజులమ్మ, కృష్ణకుమారి, వెంకటలక్ష్మీ, పార్వతి, చంద్రకళ ఏసమ్మ, నూరత్నం, అంగన్వాడీ వర్కర్స్ ఎస్. వరలక్ష్మి, డి.కుమారి పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సొసైటీని అధికారులు తనిఖీలు



రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు ఎంపిడిఓ, మండల వ్యవసాయాధికారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలను చేశారు. సొసైటీ ద్వారా 1,876 మంది రైతులకు రూ. 9.28 కోట్లు రుణాలు ఇచ్చి రూ.4 కోట్లు వసూలు జరిగినట్లు సి.ఇ. ఓ గోపాలకృష్ణ రికార్డులను అధికారులకు చూపించారు. 80 మెట్రిక్ టన్నుల యూరియా, 10 మెట్రిక్ టన్నుల పోటాష్ ఎరువులు ప్రభుత్వ ధరలకే రైతులకు అమ్మడం జరిగిందని, ఇంకా 10 మెట్రిక్ టన్నుల పోటాష్ నిల్వ ఉందని గుర్తించినట్లు ఏ.ఓ చక్రధర్ తెలిపారు. రూ. 8.40 లక్షలు ఎరువులు వ్యాపారం జరిగిందన్నారు.

## రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

రాజవొమ్మంగి,అక్టోబరు 10, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు అంజిఆకొండి కాత్రేనికోన అమలాపురం వారు ఇటీవల చిల్డ్రన్స్‌కు నిర్వహించారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు మిరియాల కొండబాబుకు గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డ్ తో సత్కరించారు. పాఠశాల విద్యార్థులు 60 మంది చిత్రలేఖన పోటీల్లో పాల్గొనగా వారిలో జె.లలితాభాను (10 వ తరగతి) విద్యార్థిని గ్రేట్ క్రియేటివ్ ఆర్ట్ స్టూడెంట్ అవార్డ్ గెలుపొందారు. బి.జీవన్ దుర్గేంద్ర (6వ తరగతి ), ఎ బాలసూర్య (9వ తరగతి) విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. పాఠశాలలో శుక్రవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.ఆదిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుతో పాటు సాంస్కృతిక కళలు, ఆటలు మొదలగు వాటిలో ప్రావీణ్యం పొందాలని, రాష్ట్రస్థాయిలో చిత్రలేఖనంలో పాఠశాలకు గుర్తింపు లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ హెచ్ శివకృష్ణ, టి.భోజ్జయ్య, మిరియాల కొండబాబు, సత్యబాబు, ఎ అప్పారావు, హరిచంద్రప్రసాద్, స్వామి, సింహాచలం, శాంతిప్రియ, డి ఆశా ప్రిస్సిల్లా పాల్గొన్నారు.

## జడ్డంగి..కరుదేవపాలెం గ్రామాల మధ్య రహదారి సమస్య తీరేదెప్పుడో..

### 20 గ్రామాలకు అత్యవసర రహదారి ఇదే

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాత వార్త



రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి.. కరుదేవపాలెం గ్రామాలు మధ్య 20 గ్రామాలకు అత్యవసర రహదారి సమస్య దశాబ్ద కాలంగా తీరడం లేదు. జడ్డంగి, అమినాబాద్ చికిలింత, వంచంగి, మారేడు బాక పంచాయతీల్లో గల 20 గ్రామాలకు చెందిన గిరిజనులు విద్య, వైద్యం, నిత్యవసరాలకు ఇదే రహదారి కీలకంగా వినియోగిస్తారు. వీటితో బాటు గ్రామాలను కలిపే పలు రహదారులు సమస్యతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చికిలింత.. పెదగర్రంగి, దుర్గానగర్.. మద్దిబంధ, కొండలింగంపర్తి.. జి.కొత్తపల్లి, చికిలింత... వాతంగి, కిమ్మలగడ్డ.. మద్దివానిపేడి రహదారుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

## గిరి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి..

హుకుంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



టైలరింగ్ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించి అభివృద్ధి పథంలో నడవాలని రోటరీ క్లబ్ జిల్లా స్పెషల్ ఇన్వైటీ బుగ్గ శ్రీనివాసరావు కోరారు.హుకుంపేట మండలం గరుడ పల్లి గ్రామంలో అనకాపల్లి రోటరీ క్లబ్ జస్సిల్ ఇండియా మిషన్ వారి సహకారంతో60 మంది గిరిజన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత టైలరింగ్ విద్య ఉపాధి కల్పిస్తూ స్వాతంత్రంగా నిలబడటానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మూడు నెలల్లో శిక్షణ తరగతులు పూర్తయిన వెంటనే ఒక ప్రొడక్షన్ యూనిట్ ప్రారంభించి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. అలాగే మహిళలకు కుట్టే మెటీరియల్ కూడా మేమే మార్కెటింగ్ చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో ఆర్థిక అభివృద్ధి సాధించి అభివృద్ధి పథంలో నడుస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్లబ్ ట్రైనర్ బుద్ధ సత్యనారాయణ క్లబ్ కార్యదర్శి సర్వారావు ,గుడపల్లి గ్రామ సర్పంచ్ జేస్, సోషల్ వర్కర్ కామరాజు, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు కాఫీ రైతుల రిలే నిరాహార దీక్ష

### మద్దతు తెల్పిన మండల ప్రజాప్రతినిధులు..

గూడెం కొత్తవీధి,అక్టోబర్ 10(ప్రభాతవార్త



మండలంలోని పెదవలస కేంద్రంగా పెదవలస–చాపరతిపాలెం గ్రామాల రైతులు జాతీయ రహదారి నిర్మాణంలో రోడ్డు విస్తరణలో కాఫీ తోటలు కోల్పోయిన ఆదివాసీ గిరిజన కాఫీ రైతులు చేపట్టిన 5వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా తెలుపుతూ కాఫీ తోటల రైతుల విషయమై ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అని మండల ఎంపీపీ బోయిన కుమారి మండిపడ్డారు. ఈ దీక్షను ఉద్దేశించి సీపీఎం నాయకులు అప్పల భోజ్జిబాబు మాట్లాడుతూ రోడ్డు ఇరువైపుల కాఫీ తోటలు కోల్పోయిన్న రైతులకు న్యాయం చేసేంత వరకు ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని అందుకు పూర్తి మద్దతు తెలుపుతామని ఆయన అన్నారు. 14వ తేదీన మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే పైనే రోడ్డు కారణంగా కాఫీ తోటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వేగవంతంగా చేసి సహకాలంలో నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తాం అని చెప్పారు. ఈ రిలే నిరాహార దీక్షకు గూడెం కొత్త వీధి మండల ప్రజాప్రతినిధుల సంఘీభావం తెలపడం వల్ల రైతులకు మరింత ఉత్సాహం పెరిగిందని అధికారులు దిగివచ్చి మా నష్టపరిహారం చెల్లించేంతవరకు ఈ దీక్షలు ఆపమని వారన్నారు.

## గొంటువానిపాలెం రహదారి సమస్య కోసం మరో ఉద్యమం : సీపీఎం నేతలు



రాజవొమ్మంగి., అక్టోబరు 10, ప్రభాతవార్త

అద్వాన భరితంగా ఉన్న గొంటువాని పాలెం రహదారి నిర్మాణం చేపడతామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన హామీ నెరవేర్చక పోవడంతో చలో గొంటువానిపాలెం కార్యక్రమం తేదీ త్వరలో ప్రకటించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు శుక్రవారం తెలిపారు. మండలంలోని కేశవరం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ సభ్యులు కుంజం జగన్నాథం అధ్యక్షతన గురువారం జరిగింది. సిపిఎం నాయకులు కొండ్ల సూరిబాబు మాట్లాడుతూ.సెప్టెంబర్ 12న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు. పిలుపుమేరకు ఆదివాసి జేఏసీ,ఆదివాసీ గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, వందలాది మంది స్వచ్ఛందంగా ఛలో గొంటువానిపాలెం కార్యక్రమంలోపాల్గొని 12గంటలు బాటు రహదారిపై పట్టువదలకుండా ఆందోళన కొనసాగించిన నేపథ్యంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో.పోలీస్ ఉన్నతాధికారులు గత నెల 28న కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు 9వ తేదీలోగా రహదారి నిర్మాణం చేపట్టే లాగా చర్యలు చేపడతామని ఉన్నత అధికారులు హామీ ఇచ్చారన్నారు. నేటికీ ఆ హామీను అమలు చేయకపోవడంతో మరోసారి ఉద్యమం చేపట్టాలని సిపిఎం మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తదుపరి తేది త్వరలో ప్రకటించడం జరుగుతుందని సూరిబాబు తెలిపారు. మరోసారి చలో గొంటువానిపాలెం కార్యక్రమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ, కె దొరబాబు,కె గంగరాజు, రాంబాబు,టి శ్రీను, సింగిరెడ్డి అచ్చారావు, రామరాజు, ఎం గంగరాజు పాల్గొన్నారు.

## టిఆర్ఎల్ రెండవ రోజు శిక్షణా తరగతుల్లో ఆకట్టుకున్న గణితంలో స్థాన విలువల ఆట

ముంచంగిపుట్టు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



టిఆర్ఎల్ రెండవ రోజు శిక్షణా తరగతులలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాముంచంగిపుట్టు మండలంలో మండలంలో టిడబ్ల్యూఏహెచ్ బాలుర నెంబర్ 2 స్కూలు నందు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గణితంలో సులభ పద్ధతిలో బోధించడానికి, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు ఆటపాటలతోనూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించడం వలన విద్యార్థులు ఆసక్తిగా పాల్గొంటారని ఎస్ఆర్పి ఉప్పే మహా లక్ష్మయ్య అన్నారు. తెలుగులో అభినయ గేయాలు ద్వారా,ఆటపాటలు ద్వారా,కథలు చెప్పడం ద్వారా, కృత్యాలు చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించవచ్చుని ఎస్ ఆర్ పి తులసి లక్ష్మి అన్నారు. టిఏఆర్ఎల్ మూడు రోజుల శిక్షణకు వచ్చిన ఎస్ఆర్పిలు ఉప్పే మహా లక్ష్మయ్య, తులసీ లక్ష్మిలు శిక్షణార్థులచే అనేక కృత్యాలను ఆటపాటలను అభినయ గేయాలను ఆడిస్తూ బోధనలో మెలకువలను తెలియజేస్తూ శిక్షణార్థులను ఎంతగానో ఆకట్టుకున్నారని మండల విద్యాశాఖ అధికారి 1 కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి 2 త్రినాథ్‌లు అన్నవారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నిటిని పాఠశాలలో తూచా తప్పకుండా అమలు చేయాలని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కోరారు.

## ఆగిపోయిన ఆర్టీసీ బస్సు.. సాంకేతిక లోపాలే కారణం..



గూడెం కొత్తవీధి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం నుండి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు రింతాడ సమీపంలో సాంకేతిక లోపాలవల్ల మొరాయించింది. విశాఖపట్నం ,నర్సీపట్నం, చింతపల్లి, గూడెం కొత్త వీధి, సీలేరు, డొంకరాయ్ మీదుగా భద్రాచలం వెళ్లే బస్సు (ఏపీ 31 జెడ్ 0340) రింతాడ సమీపంలో ఆగిపోయింది. సమాచారం అందుకున్న ఆర్టిసి సిబ్బంది చింతపల్లి టూస్టాప్ బస్సుని ఏర్పాటు చేసి ప్రయాణికుల గమ్యస్థానానికి పంపేలా ఏర్పాట్లు చేశారు. తరచుగా సాంకేతిక లోపాలవల్ల ఆగుతున్న బస్సులను పంపకుండా ప్రయాణికుల భద్రత నిమిత్తమై సాంకేతిక తనిఖీలు క్రమంగా నిర్వహించాలని ఆర్టీసీ అధికారులను కోరారు.

## సంకాడ కొత్తూరు ఆది కర్మయోగి అభియాన్‌లో వెల్లువెత్తిన గ్రామ సమస్యలు

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



సంకాడ కొత్తూరు గ్రామంలో ఆది కర్మ యోగి అభియాన్‌లో వెల్లువెత్తిన సమస్యలు. సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన అధికారులకు వివరించిన గ్రామస్తులు, మొదటిగా గ్రామానికి 1000 మీటర్ల సిసి రోడ్లు, తాగునీటి సమస్య, కరెంటు స్తంభాలు, స్మశాన వాటికకు వెళ్లే దారికి 1000 మీటర్ల సిసి రోడ్డు, కొత్త ఇల్లు కట్టుకోవడానికి స్థలాలను, డ్రైనేజీ నిమిత్తమై 1500 మీటర్లు, కొత్త స్కూల్ బిల్డింగ్ మొదలైన సమస్యలను పరిష్కరించాలని సంకాడ కొత్తూరు ఎస్టీ సెల్ అధ్యక్షుడైన చిన్న శివకేశవ, కమిటీ అధ్యక్షుడైన ముట్టడం రాజారావు, యూత్ అధ్యక్షుడు ముట్టడం రమేష్ బాబు, గ్రామ పెద్దలు అలాగే టిడిపి నాయకుడు ముట్టడం రాంబాబు, గ్రామస్తులు సమస్యలను వివరించారు.

## మావోయిస్టుల సమాచారం తెలపండి : సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్



చింతూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఏడుగురాళ్లపల్లి సంతలో శుక్రవారం చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సంతకు వచ్చిన ప్రజలతో మమేకమై వివిధ గ్రామాల ప్రజలతో మావోయిస్టుల ఉనికిని పసిగట్టి తమకు తెలపాలని కోరారు. తెలిపిన వారి పేర్లను గొప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరాల గురించి, ట్రాఫిక్ నియమ నిబంధనలు గూర్చి తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నెపంతో ఫోను ద్వారా బెదిరించి చేయు ఆర్థిక నేరాలు, మోసాలు గూర్చి అవగాహన కల్పించారు. ఇతర ఆర్థికంగా జరిగే మోసాల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఏడుగురాళ్ళ పల్లి సంత మార్కెట్ ఏరియా లోను, సర్వేల గ్రామంలోనూ డ్రోన్ కెమెరాలతో ఏరియాను సర్వే చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల బిల్లులు ప్రభుత్వమే భరించాలి

కూనవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



పంచాయతీలకు సంబంధించిన విద్యుత్ చార్జీల భారాన్ని ఆయా పంచాయతీలపై భారం మోపవద్దని, వాటిని ప్రభుత్వమే భరించాలని కూనవరం మండలంలోని పలు గ్రామపంచాయతీల సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం రోజున ఈ మేరకు స్థానిక మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పంచాయతీకి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతోందని అంటూ ఇప్పటికే గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. నిధుల కొరత కారణంగా త్రాగునీటి సమస్య, వీధి దీపాల సమస్య రోడ్లు నిర్మాణ పనుల సమస్యలు పూర్తి చేయలేని విధంగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో పంచాయతీలకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలు భారం మోపడం సరికాదని, ఇందుకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వమే భరించాలని కోరారు. ఎంపీడీవో జగన్నాథరావుకు వినతి పత్రం అందజేసిన వారిలోపెదా ర్యూర్ సర్పంచ్ మడకం నాగమణి, రేగులపాడు సర్పంచ్ బొగ్గా రామారావు, చిన్నార్యూర్ సర్పంచ్ సున్నం అభిరామ్‌లు పాల్గొన్నారు.

## ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, త్రాగునీరు, సమస్యలపై టిడిపి ఆధ్వర్యంలో గ్రామసభ

చింతూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త



చింతూరు మండలం లోని ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న మౌలిక సమస్యలపై శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ లా ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మఠం భాస్కర్ల ఆదేశానుసారం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా ప్రజా సమస్యలు కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య, రోడ్లు, మారుమూల గూడేలకు విద్యుత్ సౌకర్యం తదితర సమస్యలపై చర్చించడం జరిగింది. సమస్యలపై సంబంధిత అధికారులకు తెలియ జేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీలోని గ్రామాల్లో నెలకొన్న అనేక రకాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్ని స్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కనితి వెంకయ్య. జోగారావు. ముర్రం సీతారామయ్య. వల్లాల రెడ్డి. పి సాల్మన్ రాజు, మంగ వేణి, భూక్య మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత తరల్ శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన పాడేరు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ స్వామి నాయుడు



ముంచంగిపుట్టు,అక్టోబర్ 10,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్నరెండవ విడిత "తరల్ "శిక్షణ కార్యక్రమాన్ని పాడేరు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా కలెక్టర్ అల్లూరి జిల్లాను అగ్ర పదములో నడిపించుటకు విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యంలు పెంచుటకు తరాల్ "శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థుల యొక్క లెర్నింగ్ లెవెల్స్ పెంపుదలకు శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ స్టూడెంట్ కిట్ అందజేశామని తెలిపారు. గత 10వ తరగతి పరీక్షల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం వల్ల ఈ తరాల్ శిక్షణ కార్యక్రమం పిల్లలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని వచ్చే విద్యా సంవత్సరం గ్రౌండ్ లెవెల్‌లో విద్యార్థులకు నేర్పించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అన్నారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో 39 వసతి గృహాలకు నివేదించడం జరిగిందని ప్రపోజల్ పెట్టగా 33 వసతి గృహాలు మంజూరు చేశారన్నారు.అల్లూరి జిల్లాలో 373 పాఠశాలలకు భవనాలు లేవని అల్లూరి జిల్లా కలెక్టర్ చొరవతోఎక్కడ కూడా భవనాలు లేకుండా పాఠశాలలు ఉండకూడదని ఉద్దేశంతో 45 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది అని అన్నారు.. అదేవిధంగా పి వి టి జి హేబిటేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 34 వస్తే గృహాలు మంజూరు అయ్యాయని దీనికి 170 కోట్లు ప్రాజెక్టు మంజూరు అయిందని. కేజీబీవీ లో 18 బిల్డింగులు మంజూరు అయ్యాయని. 33 న్యూ ప్రైమరీ బిల్డింగ్స్ మంజూరు అయ్యాయని అన్నారు. పి ఎఫ్ ఎం ఎస్ గ్రాండ్స్ అన్ని స్కూల్స్‌లో విడుదల చేశామన్నారు. అన్ని స్కూల్ కాంప్లెక్స్‌లకు లక్ష రూపాయలు గ్రాంటు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్, గవర్నమెంట్ హైస్కూల్స్‌లో చదువుతున్న బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్‌లు మంజూరు చేసామని అరకువేలిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటిగా ప్రారంభించామని. జోలాపుట్‌లో ఎన్నో సంవత్సరాల నుండి శిధిలావస్థలో ఉన్న బిల్డింగ్ స్థానంలో కొత్తగా హాస్టల్ బిల్డింగ్‌ను 200మందికి విద్యార్థులకు సరిపడ బిల్డింగ్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతీ మండలంలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కళాశాలలో ఎన్ సీసీ యూనిట్ ఏర్పాటు కు కలెక్టర్ ప్రతి పాదనలు ప్రభుత్వంకు పంపించారని. ఎన్ సీసీలో ఎ,బి.సి సర్టిఫికెట్‌లు ఇవ్వడం జరుగుతుందని, ఎన్ సీసీలో సి సర్టిఫికెట్ ఉంటే ఎయిర్ పోర్స్‌లో, డిఫెన్స్, ఆర్మీలో పరీక్షలు రాయకుండానే ఉద్యోగం పొందవచ్చు అన్నారు. గిరిజన విద్యార్థులు మైదాన ప్రాంత ఏరియా వారి కంటే చాలా దృఢంగా వుంటారని, కాబట్టి ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్సె లో తొందరగా ఉద్యోగం వస్తుందన్నారు. అల్లూరిజిల్లా కు ప్రత్యేక ఎన్ సీసీ ట్రైబల్ బేటాలియన్ "ఏర్పాటు కు కలెక్టర్ ద్వారా ప్రతీ పాదనలు పంపించారన్నారు.అదేవిదంగా ప్రతీ మండలం కు "మండల్ రిసోర్స్ సెంటర్ "(ఎం ఆర్ సి) కు 55 లక్షలు మంజూరు కు కలెక్టర్ ద్వారా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, అమరావతి వారికి ప్రతిపా దనలు పంపించామని గిరిజన విద్యార్థులకు ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలాలు అందివ్వాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లు మహాలక్ష్మయ, తులసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్ పీ లు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రగతిపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమీక్ష

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాత వార్త



మండలంలో వివిధ ప్రభుత్వ పదకాల అమలుపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షను మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులుతో నిర్వహించారు. శుక్రవారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సీజనల్ వ్యాదులు, ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణ ప్రగతి, ఆది కర్మయోగి, పి.4లో బంగారు కుటుంబాల ధత్తత కార్యక్రమాలపై స్థితిగతులను తెలుసుకొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టల్స్, పాఠశాలల్లో పారిశుధ్య పరిశీలన చేసి ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటి త్రాగాలని అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ. 2 టి. సూరయ్య రెడ్డి, హౌసింగ్ ఏ. ఇ అడపా శ్రీకాంత్, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు శిరీష, వరప్రసాద్, రవికుమార్, కిషోర్, మురళీ, సంధ్యారాణి, మహలక్ష్మీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ వినియోగదారులు ఇ.కె.వై.సి చేయించుకోవాలి



రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త

భారత్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఇ.కె.వై.సి చేయించుకోవాలని అడ్డతీగల జి.సి.సి భారత్ గ్యాస్ గోడౌన్ ఇన్‌ఛార్జి కె.బుచ్చిరాజు తెలియ జేస్తున్నారు. నాలుగు మండలాల్లో గల 19, 200 మంది భారత్ గ్యాస్ వినియోగదారుల్లో ఇంకా 3,081 మంది ఇకె.వై.సి చేయించుకోవాలని అన్నారు. 5 కిలోలు భారత్ గ్యాస్ బండను వినియోగిస్తున్నవారు కూడా చేయించుకొంటేనే ప్రభుత్వ ప్రోత్సాహం వస్తుందన్నారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం, వై. రామవరం మండలాలకు చెందిన భారత్ గ్యాస్ వినియోగదారులు సకాలంలో ఇ.కె.వై.సి చేయించుకోవాలని బుచ్చిరాజు సూచిస్తున్నారు.


## బంధ వీధిలో గ్రౌండింగ్ మేళా...

గూడెం కొత్త వీధి,అక్టోబర్ 10 (ప్రభాతవార్త)



గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బంధ వీధి గ్రామంలో పీఎం జాన్ మాన్ గృహాలకు సంబంధించి 16 గృహాలకు గాను ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో, బిహెచ్వి రమణబాబు, సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ సారాధ్యంలో కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా గ్రౌండింగ్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీఎం జాన్ మాన్ పథకం ద్వారా గ్రామంలో పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలకు స్థిరమైన నివాసం కల్పించడం జరుగుతుందని దీనిని లబ్ధిదారులు అందిపుచ్చుకొని గృహ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఎంపీడీవో రమణబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మరింత మంది గ్రామస్తులకు తమ సొంత ఇల్లు కలగటం ఒక గొప్ప అవకాశం. దీనివల్ల గ్రామాభివృద్ధికి తోడ్పడటంతో పాటు పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఏఈ పసుపులేటి లక్ష్మీవిమల మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు, పసుపులేటి చిట్టి పడాల్,కూటమి నాయకులు పంద్ర నూకరాజు, విరోజి త్రిమూర్తులు,గిరిజన సంఘం నాయకులు కొర్ర బాలయ్య, వైసీపీ నాయకులు నారాయణ, గ్రామ పెద్దలు చంటి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యసేవలను వినియోగించుకోవాలి : డా.ప్రమీల



రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త

జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న ఆయుర్వేద ఆసుపత్రి వైద్యసేవలను అనారోగ్య సమస్య లతో సతమతమవుతున్న ప్రతీ ఒక్కరూ వైద్యసేవలను పొందాలని డా.ప్రమీల తెలియజేస్తున్నారు. శుక్రవారం జడ్డంగి ఆసుపత్రికి పుష్కలంగా మందులు వచ్చాయన్నా రు. ఏడాది పాటు మందులు కొరత లేదన్నారు. జ్వరం, జలుబు, రక్తహీనత, కీళ్ళనొప్పులు, చర్మరోగాలు, బలహీనత, మూత్ర సమస్యలు, కిడ్నీ సమస్యతో బాటు అన్ని రకాల వ్యాధులకు చూర్ణలు, ఆయిల్, సిరఫ్, పౌడర్లు కలిపి 28 రకాల మందులు ఉన్నాయని అన్నారు. జడ్డంగి పై.హెచ్.సిలో ప్రతీ రోజూ ఉదయం 9 గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటలు వరకూ వైద్యపరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరుగుతుందని డా. ప్రమీల తెలియజేస్తున్నారు.

## పిడుగుపాటుకు ఆరు మూగజీవాలు మృతి..

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితులు..

ముంచంగిపుట్టు అక్టోబర్ 10 (ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో శుక్రవారం సాయంత్రం వారి ఉరుములు మెరుపులు పిడుగులతో కూడిన భారీ వర్షం కురవడంతో పిడుగుపాటుకు ఆరు మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ అరబీరు గ్రామానికి చెందిన పశువుల కాపరి శుక్రవారం దగ్గరలో ఉన్న కొండపైకి మేతకు తీసుకువెళ్లగా సాయంత్రం ఐదు గంటల సమయంలో తెలివి పశువుల మందను ఇంటికి తీసుకొస్తున్న క్రమంలో భారీ వర్షం పిడుగులు పడడంతో ఈ ఘటనలో అరబీరు గ్రామానికి చెందిన కిరసాని. జయరాం కు చెందిన నాలుగు ఆవులు, బలరాం కు చెందిన ఒక ఆవు, సీతారాం కు చెందిన ఆవు నాలుగు ఆవులు ఒక దుక్కి ఎద్దు పిడుగుపాటుకు మృతి చెందాయి అయితే ప్రాణ నష్టమేమీ జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే జీవనాధారమైన తమ ఆవులు విరిగిపాటుకు మృత్యువాత పడటంతో ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వరదలతో పంట నష్టం జరిగిన పొలాలను సందర్శించిన అధికారుల బృందం

కూనవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :



ఇటీవల సంభవించిన వరదల కారణంగా కూనవరం మండలంలో పంటలు నష్టపోయిన రైతుల పొలాలను మండల స్థాయి అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. మండలంలోని పెదార్కూర్ గ్రామంలో వరదలతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ దేవి, తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు. వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో రైతులు నష్టపోయిన పంటలను అంచనా వేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ఆయా గ్రామాలలో గ్రామస్థాయి కమిటీలను వేయడం జరిగిందని అన్నారు. ఈ గ్రామ స్థాయి సంఘంలో గ్రామ రెవెన్యూ అధికారితో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి వరద ప్రభావిత పంట పొలాల్లో అంచనాలు వేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరానికి 33 సెంట్లు కన్నా ఎక్కువ నష్టం జరిగితే దీనిని పంట నష్టంగా పరిగణించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈనెల 16వ తేదీలోపు వివరాలు సేకరించి రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ నిర్వహించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. మండల రెవెన్యూ అధికారి జల్లి సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి రాజారావు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ తరగతులను సందర్శించిన అల్లూరి జిల్లా డీఈవో బ్రహ్మాజీ

గూడెం కొత్తవీధి,అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని జి.టి.డబ్ల్యూ.ఏ.హెచ్ బాలికల పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు జరుగుతున్న రెండవ విడత ఉపాధ్యాయ శిక్షణ తరగతులను అల్లూరి సీతారామరాజు జిల్లా డీఈవో బ్రహ్మాజీ సందర్శించారు. శిక్షణ జరుగుతున్న జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో బ్రహ్మాజీ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల పురోగతికి ఈ ప్రోగ్రాం ఎంతగానో దోహద పడుతుందని ఇక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలలో తప్పనిసరిగా అమలు జరపాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేపట్టి ఉపాధ్యాయుల ఆన్లైన్ హాజరు సక్రమంగా జరగడంలేదని అందుకు సరైన పర్యవేక్షణ చేయడం లేదని ఎంఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు,సిఆర్పిలు మరియు డిఆర్పిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాల రాకతో కాంద్రంగివలస సమీపంలో కృంగిన వంతెన

ముంచంగిపుట్టు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో బాబుశాల పంచాయతీ కాంద్రంగివలస సమీపం లో ఉన్న వంతెన శుక్రవారం కృంగిపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహనాలు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడంతో భారీ ట్రక్కులో గ్రావెల్ లోడుతో వంతెన పైనుండి వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వంతెన కృంగిపోయింది. దీంతో నాలుగు చక్రాల వాహనాలు తిరిగేందుకు వీలు లేకుండా పోయింది. వంతెన నిర్మాణం చేపట్టి కనీసం రెండు సంవత్సరాల గడవకముందు వంతెన కృంగిపోవడంతో సంబంధిత గుత్తేదారులపై స్థానికులు మండిపడుతున్నారు. నాణ్యత లోపంగానే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెన కృంగిపోవడంతో కుమడ, బాబుశాల, రూడకోట పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వంతెనను పరిశీలించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ఐకమత్యంతో పోరాడి గిరిజన హక్కులను సాధించుకుందాం

### గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్

వి.ఆర్.పురం,అక్టోబర్10,ప్రభాతవార్త




ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతి, యువకుల్లారా, ఐక మత్యంతో పోరాడి గిరిజన హక్కులు, రిజర్వేషన్లను సాధించుకుందామని, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ ఆదివాసీలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం రేఖపల్లిలో గిరిజన సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 13 వ తేదీన చింతూరు పట్టణంలో జరగనున్న ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతీ, యువకుల ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ధర్నాకు గ్రామ గ్రామం నుండి హలో ఆదివాసీ, చలో చింతూరు కు పెద్ద సంఖ్యలో యువత తరలి వెళ్లాలన్నారు. ధర్నాకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. పాలక ప్రభుత్వాలు జీవో నెంబర్ 3 ను తీసివేయడం వలన ఆదివాసీ యువతీ, యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ ఉద్యోగ నియమకాల్లో గిరిజన యువతి, యువకులు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన జిఒ నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ జిఒ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కారం.సుందరయ్య, కారం.సత్తిబాబు, పొడియం.శ్రీరామమూర్తి, మోసం.చంద్రరావు, చిక్కాల.పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పంచాయతీలో సమస్యల పరిష్కారం కోరుతూ జాయింట్ కలెక్టర్ వి.అభిషేక్ గౌడ్‌ను కలిసిన లక్ష్మీపురం పంచాయతీ ప్రజలు, సర్పంచ్ కొర్రా త్రినాథ్

### సమస్యలు పరిష్కారం కాకపోతే ఐటీడీఏను ముట్టడిస్తాం -లక్ష్మీపురం పంచాయతీ ప్రజలు

ముంచంగిపుట్టు,అక్టోబర్ 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, ప్రతి మారుమూల పంచాయతీ లక్ష్మీపురం పంచాయతీ గ్రామానికి చెందిన పలు గ్రామాల ప్రజలు, లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా. త్రినాథులు శుక్రవారం పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుంగాపుట్టు పీవీర్ రోడ్డు నుండి చుట్టుగొంది వరకు మంజూరు అయిన పీఎం జన్ మన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించేయాలని, లక్ష్మీపురం పంచాయతీ లక్ష్మీపురం పాత వీధిలో రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అల్లాయుపుట్ జంక్షన్ నుండి బొర్రాయిగూడ వరకు బీటీ రోడ్డు మంజూరు అయిన, లక్ష్మీపురం, బుంగాపుట్టు సచివాలయం భవన నిర్మాణం పూర్తి చేయా లని విజ్ఞప్తి చేస్తూ జాయింట్ కలెక్టర్ వి.అభిషేక్ గౌడ్‌కి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. తమ సమస్యలను విన్నజేసి స్పందించి ఆ సమస్య తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం చేయా లని గతంలో అనేక సార్లు స్పందనలో జిల్లా కలెక్టర్, పీఓలకు వినతులు ఇచ్చిన పరిష్కారం దక్కలేదని, అందుకు ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని, సమస్య పరిష్కారం కానిపక్షంలో లేదంటే ప్రజలతో ఐటీడీఏ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వార్డుసిపా సభ్యులు పి.చందర్ రావు,కె.గోపాల్, కె.రాముర్తి, సురేష్,చైతాన్, పి.జట్టు, కె.అద్దు, కె.భాస్కర్, వి.భాస్కర్, మహేష్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై అప్పలసూరికి ఘన సన్మానం

గూడెంకొత్తవీధి అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఏజెన్సీలో ఉద్యోగ బాధ్యత కత్తి మీద సాము వంటిదని అటువంటి పరిస్థితులలో ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ఉద్యోగ బాధ్యతలను నెరవేర్చడం ఒక పోలీసు శాఖకు చెందుతుందని గూడెం కొత్త వీధి సీఐ వరప్రసాద్ అన్నారు. గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై అప్పలసూరి వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ ఎస్సై అప్పలసూరి విధి నిర్వహణలో ఎటువంటి రిమార్కులు లేకుండా అటు ప్రజలతోనూ ఇటు అధికారులతోనూ ఉద్యోగ బాధ్యతలను నెరవేర్చుకు ముందుకు వెళ్లారని, ప్రజలతో నిత్యం ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికి చొరవ చూపిస్తూ ముందుకు కదిలారని గూడెం కొత్త వీధి మండలంలో ఎస్సైగా అప్పలసూరి ప్రజా మధ్య కలిసిమెలిసి సమస్య పరిష్కారానికి చొరవ చూపారని సిఐ వరప్రసాద్ అన్నారు. ఎస్సై అప్పలసూరి మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాల పాటు గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు సమర్థవంతంగా నెరవేర్చాలని ఇందుకు ముఖ్యంగా తన పై అధికారు లందించిన తోడ్పాటు సహాయ సహకారాలు తనకు అన్ని రకాల ఉపయోగపడ్డాయని అన్నారు. సిఐ వరప్రసాద్ తనకు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నెరవేర్చడం తోపాటు తనకు దిశా నిర్దేశం చేసేవారని ఆయన చేసిన దిశా నిర్దేశం ప్రకారమే కార్యక్రమాల అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎస్సై కె సురేష్, సీలేరు ఎస్సై తోపాటు సిఆర్పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## వంచంగి పంచాయితీలో ఆదికర్మయోగి అభియాన్

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త




వంచంగి పంచాయితీ వంచంగి, జి.కొత్తపల్లి గ్రామాల్లో సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన ప్రత్యేకాధికారి, సి.డి.పి. ఓ సుజాత ఆధ్వర్యంలో ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమం జరిగింది. కొత్తపల్లి గ్రామ సమీపంలో రహదారి మధ్యలో వాగుపై బ్రిడ్జి, వంచంగి గ్రామంలో త్రాగునీటి పథకం, సీసీ రోడ్లు, డ్రైన్ లు అవసరమని ప్రజలు అధికారులను కోరి అర్జీలను ఇచ్చారు. ఆదికర్మ యోగి అభియాన్ ర్యాలీని కూడా చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి, ప్రత్యేకాధికారి సుజాత, ఎంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, మాజీ సర్పంచ్ తమదాల సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి ఎస్. శ్యామ్ కుమార్, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## అండర్ 17, 14, కబడ్డి, వాలీబాల్ జిల్లా టీంలకు ఎన్నిక..

ఏటపాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఎస్‌జిఎఫ్ డివిజన్ లెవెల్ సెలక్షన్స్ రంపచోడవరం నందు అండర్ 17 అండర్ 14 కబడ్డీ వాలీబాల్ కోకో లాంగ్ జంప్ హైజామ్ షార్ట్ ఫుడ్ డిస్కస్ త్రో మొదలైన ఆటలను రంపచోడవరం డివిజన్ నందు అన్ని మేనేజ్మెంట్ మండల టీంసుగా హెూరవూరిగా వారి యొక్క ప్రతిభ చాటడం జరిగింది ఎటపాక మండలం నుంచిఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిగాంపాడు ఎటపాక మండలం నుంచి కే సుదీప్ అండర్ 17 కబడ్డీ పోటీల్లో డిస్టిక్‌లో సెలెక్ట్ అయ్యారు ఏ హెచ్ ఎస్ కేఎన్ పురం పాఠశాల నుండి అండర్ 17 వాలీబాల్ నందు మడకం చేరన్ అపక శివమణి డిస్టిక్ సెలక్ట్ అవ్వడం జరిగింది జడ్.పి.హెచ్. ఎస్ నెల్లిపాక పాఠశాల నుండి అండర్ 14 కుంజ విశ్వేశ్వర, జడ్.పి.హెచ్.ఎస్ పినపల్లి పాఠశాల నుండి అండర్ 14 కబడ్డీ నందు డిస్టిక్ కి రేవంత్ ఎన్నిక కావడం జరిగింది జడ్పీహెచ్ఎస్ నెల్లిపాకపాఠశాల నుంచి అండర్ 17 కబడ్డీ నందు సోయం నవక్రాంత్, అండర్ 14 కోకో నుండి వివేక్ నాగచైతన్య డిస్టిక్ ఎంపికయ్యారు సీతాపురం నుంచి పండా మోజేష్ అండర్ అందరూ కోకోనందు సెలెక్ట్ కావడం జరిగింది. ఎటపాక మండల పిఈటిపీడీలు పాల్గొన్నారు. డివిజన్ ఎస్జీఎఫ్ సెక్రటరీ రమేష్, లక్ష్మణరావు, కన్నారావు, రాందాస్ అనిల్, రవి పాల్గొన్నారు.

## మందు గుండు సామాగ్రి అమ్మకాలు జరిపే వారికి అనుమతులు తప్పనిసరి

### ఎటువంటి ప్రమాదకర సంఘటనలు చోటుచేసుకునకుండా జాగ్రత్తలు పాటించాలి : ముంచంగిపుట్టు సబ్ ఇన్స్పెక్టర్ జే.రామకృష్ణ

ముంచంగిపుట్టు అక్టోబర్ 10, ప్రభాతవార్త



రాబోవు దీపావళి పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అనుమతులు తీసుకుని క్రింది జాగ్రత్తలు పాటించాలని ముంచిగిపుట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జే. రామకృష్ణ సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో బాణాసంచా మందు గుండు సామాగ్రి విక్రయాలు జరిపేవారు , దీపావళి పండగ జరుపుకునే ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. మందు గుండు సామాగ్రి అమ్మే వారు ఈ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణసంచా, మందుగుండు సామగ్రి తయారు చేసేవారు ఫార్మ్ 20 ప్రకారం అన్ని అనుమతులు తీసుకోవాలని, మందుగుండు సామగ్రి అమ్మాలని అనుకునే వారు సంబంధిత శాఖల నుండి అనుమతి పత్రాలు తీసుకోవాలని, తయారీ కేంద్రాలు మరియు నిలువ ఉంచే ప్రదేశాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు, సేఫ్టీ మెజర్మెంట్స్ తీసుకోవాలని, చిన్న పిల్లలు, వృద్ధులను తయారీ, విక్రయ కేంద్రాలు వద్ద ఉంచరాదని, విక్రయ కేంద్రాలు వద్ద ఒకవేళ ప్రమాదం సంభవిస్తే దానిని నిలువరించేందుకు అన్ని జాగ్రత్తలు ముందుగా సిద్ధం చేసుకోవాలని ఉదాహరణ: ఇసుక, మంచినీరు, వంటి ప్రమాదాలను నివారించే వస్తువులను సిద్ధం చేసుకుని దగ్గర ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ ఉన్నవారు లైసెన్స్ లేని వారికి మందు గుండు సామగ్రి అమ్మినట్లు ఐతే అక్కడ ఏమైనా ప్రమాదం సంభవిస్తే పూర్తి బాధ్యత ఆ సామగ్రి అమ్మినవారు వహించాలని హెచ్చరించారు. ప్రజలు అందరూ కూడా మందు గుండు సామగ్రి వినియోగించే సమయంలో క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని పూరి గుడెసెలు సమీపంలో పేల్చరాదని, మద్యం సేవించి వినియోగించరాదని, చిన్న పిల్లలకు ప్రమాదకరమైన మందుగుండు అప్పగించరాదని, ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 100, 102, 108 వంటి అత్యవసర సర్వీస్ లకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

### బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా -మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన సన్యాసమ్మ

ముంచంగిపుట్టు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలానికి చెందిన ముగ్గురు నిరుపేద గిరిజనులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సీస పరశురాం, వాంతల లక్ష్మి, కాంతరి ఉపేంద్రను, ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) శుక్రవారం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో వార్డులో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించాలని, త్వరగా కోలుకోవాలని భరోసాని ఇచ్చారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని అక్కడ వైద్యులను ఆమె కోరారు.

## వైసీపీ రెడ్ బుక్‌లో పోలీస్ అధికారులు?..ఓవరాక్షన్ కారణమా ?

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



జిల్లాలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన పర్యటనలో కొందరు పోలీస్ అధికారులు చేసిన ఓవరాక్షన్ ఇపుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒక విధంగా చెప్పాలంటే జగన్ పర్యటనలో పోలీసులు హుందాగానే వ్యవహరించారు. శృతిమించిన వైసీపీ కార్యకర్తలపై లాఠీచార్జి చేసి పోలీస్ జులుం ప్రదర్శించవచ్చు. కానీ పోలీసులు సంయమనం ప్రదర్శించి ఎటువంటి అల్లర్లు జరుగకుండా విధి నిర్వహణ చేపట్టారు. అయితే కొంతమంది పోలీస్ అధికారులు మాత్రం ఓవరాక్షన్ చేసారని, అవసరానికి మించి అతిగా ప్రవర్తించారని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీలు సైతం రూల్స్ ను అతిక్రమించకుండా పర్యటనను సజావుగా చేయాలని సూచించారని, కానీ కొంతమంది పోలీస్ అధికారులు మాత్రం తాము శాంతి భద్రతలు కాపాడాల్సిన అధికారులమనే విషయం మరిచిపోయి కూటమి నాయకుల మెప్పు కోసం ఎగిరెగిరి పడ్డారని, వారిని గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లి వారి పేర్లు రెడ్ బుక్‌లో నమోదు చేయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జగన్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఈ రగడకు కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి ఫ్లెక్సీలు అంశం పోలీసు శాఖ పరిధిలోకి రాదు. పంచాయతీ పరిధి అయితే సచివాలయం, జీవీఎంసీ పరిధి అయితే సంబంధిత అధికారులు చూసుకుంటారు. కానీ కొందరు పోలీస్ అధికారులు మాత్రం ఈ విషయంలో ఓవరాక్షన్ చేసారని, వారికి ఎటువంటి సంబంధం లేని విషయంలో తలదూర్చారని, వారి లెక్కలు తర్వాత తేలుస్తామని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొంతమంది ట్రాఫిక్ విభాగానికి చెందిన పోలీసులు ప్రజల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం, దురుసుగా వ్యవహరించడం కూడా చర్చనీయాంశమైంది.

## కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

### స్థానికులకే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి

ఎలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నియోజకవర్గ అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి వద్ద ఏపీఐఐసీ కార్యాలయంలో శుక్రవారం అన్ని కంపెనీల ప్రతినిధులు హెచ్ఆర్‌లతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహిం చారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లా డుతూ కంపెనీలలో ఉద్యోగాలను స్థానికులకు ఎక్కువగా ఇచ్చే విధంగా ప్రణాళికల రూపొందించుకోవాలని సూచించారు. కంపెనీల కోసం వారి భూములను అప్పగించి ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వవలసిన బాధ్యత ఆయా కంపెనీలపై ఉందని గుర్తు చేస్తూ, దానితో పాటుగా కంపెనీలకు భూములు ఇచ్చిన వారి గ్రామాలలో సిఎస్ఆర్ నిధులతో మౌలిక సదుపాయాలను కల్పించి, గ్రామాల అభివృద్ధి చేస్తే గ్రామస్తులు కూడా సంతృప్తి చెందుతారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం నియోజకవర్గంలో నిరుద్యోగులు ఉండకుండా కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు. భూములు ఇచ్చిన రైతులకు వారి పిల్లలకు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని కంపెనీల హెచ్ఆర్‌లతో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన బుద్ధ

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్ పాలాభిషేకం చేసారు. నాగ జగదీష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా 8 సంవత్సరాల 255 రోజులు పనిచేసి, నవ్యాంధ్ర సీఎంగా ఆయన పదవీకాలం నేటికీ 6 సంవత్సరాల 110 రోజులు వెరసి 15 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసుకున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ 15 సంవత్సరాల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు సంక్షోభాలను ఎదుర్కోవడం సంస్కరణలతో ముందుకు సాగడం చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. హైదరాబాదును ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, ఐటీ హబ్ హైదరాబాదు ను తీసుకు రావడంతో హైదరాబాదు రూపురేఖలు మారిపోయాయని, అదే విధంగా నేడు అమరావతిని రూపుదిద్దడానికి అనేక ప్రణాళికలతో విజన్ 2047 పేరుతో మరో చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. ఒక క్రియాశీలక కార్యకర్తగా ప్రస్తావన మొదలుపెట్టిన నన్ను పెద్దల సభకు శాసనమండల సభ్యులుగా నాకు అవకాశం కల్పించి సమాజంలో సేవ చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్, కాంద్రేగుల సత్యనారాయణ, దాడి అప్పారావు, గుడాల సత్యనారాయణ, మల్ల గణేష్, కర్రీ మల్లేశ్వరరావు, రేఖ రమణమూర్తి, రేబాక ఈశ్వర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ

ఎలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం నాయకులకి కార్యకర్తలకి పంచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతదేశానికి విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఇలాంటి నాయకుడు దొరకడం తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త చేసుకున్న అదృష్టమని అన్నారు. రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి, అచ్చుతాపురం మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

ఎలమంచిలి,అక్టోబర్ 10,ప్రభాతవార్త



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం చిప్పాడ గ్రామంలో లబ్ధిదారులకు ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా 45 మందికి ఇల్లు పట్టాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యమైన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఎప్పుడు అందుబాటులో ఉంటూ, ఎంత కష్టమైనా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. వివిధ అభివృద్ధి పనులకు భూములు ఇచ్చిన నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. నియోజవర్గ అధికారులు పనితీరును అభినందించారు. పాలనలో ప్రజలకు నిస్వార్థంగా వేగవంతమైన భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా విధంగా అన్ని పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్‌ను విమర్శించే స్థాయి గుడివాడకు లేదు: 'రవిరాజు'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



గత ప్రభుత్వంలో మంత్రిగా ఉండి జిల్లా అభివృద్ధి విషయంలో ఆలోచించిన వ్యక్తి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అని అటువంటి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, అభివృద్ధికి చిరునామా సీఎం రమేష్ అన్నారు సీఎం రమేష్‌ను విమర్శించే స్థాయి నీకు లేదని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు అన్నారు. నక్కపల్లి ఆయన విలేకరులతో శుక్రవారం సాయంత్రం మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్ మంత్రిగా ఉండి జిల్లాలో ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేని వ్యక్తి సీఎం రమేష్ విమర్శిస్తే సిగ్గుగా ఉందని, విమర్శించడానికి తన మనస్సు ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని అన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి భారత ప్రధాని నరేంద్ర మోడీతో శంకుస్థాపన చేసిన చరిత్ర కలిగిన వ్యక్తి సీఎం రమేష్ అని, మీలాగా పక్కదారుల్లో ఆస్తులను కూడా పెట్టుకున్న వ్యక్తి కాదని, సీఎం రమేష్ అంటే ఒక బ్రాండ్ అని అన్నారు. అభివృద్ధికి నిరంతరం ఆలోచించే వ్యక్తిని అటువంటి వ్యక్తినే మీరు విమర్శించేదని ప్రశ్నించారు. ముందు మీ పరిస్థితులు తెలుసుకొని మాట్లాడితే మంచిదని రవిరాజు అన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎలమంచిలి ,అక్టోబర్ 10 ,ప్రభాతవార్త



మండలంలోని షేకిల్లపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం రూరల్ ఎస్సై ఉపేంద్ర తన సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా అనకాపల్లి వైపు నుండి తుని వైపు వెళుతున్న మార్గంలో మోటార్ సైకిల్ మూటతో వెళ్తుండగా అనుమానంతో మోటర్ బైక్ను ఆపి తనిఖీ చేయగా సుమారు 15 కేజీల గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఆర్ సంతోష్, జె కార్తీక్, ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకుని 17 కేజీల గంజాయిని ఒక మోటార్ సైకిల్ ని ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి, ఇద్దరి మధ్య రిమాండ్‌కు తరలించడం అయినదని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఈ గంజాయిని ఒడిశా ఏజెన్సీ నుండి తమిళనాడు గంజాయిని తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు.

## నక్కపల్లిలో ఎస్.జి.ఎఫ్ అండర్ 19 హాకీ జట్లు ఎంపిక

(నక్కపల్లి, ప్రభాతవార్త)



హాకీ మైదానంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డి.ఐ.ఈ.ఓ.ఎమ్. వినోద్‌బాబు ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాల బాలికల అండర్ 19 హాకీ ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి విశాఖ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.పుష్పలత పరివేక్షణలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె క్రీడా ఎంపికలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూఈ ఎంపికలలో అత్యంత ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎస్.జి.ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోయే క్రీడాకారులు రాణించేటట్లు కృషి చేయాలని సూచించారు. దాదాపుగా 120 మంది క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనగారాష్ట్ర స్థాయికి బాలికల నుండి ఒక జట్టు, బాలురు నుండి ఒక జట్టు ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక అయిన క్రీడాకారులకు బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, పిడి శ్రీ లక్ష్మి, పిడి తరుణ్, పూర్వపు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జి. రాంబాబు, ఏ. సుధాకర్,రామచంద్ర రావు, కోచ్ రాంబాబు, రంజిత్, నానాజీ తదితరులు అభినందనలు తెలిపారు.

## 6వ రోజు పోలీసుల నిర్బంధంలో సిపిఎం 'అప్పలరాజు'

నక్కపల్లి, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండ లం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం అప్పలరాజు పోలీసుల గృహ నిర్బంధంలో కొన సాగుతున్నారు. నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని 28 రోజులుగా చేస్తున్న నిరసనలో పాల్గొన్న కుండా అడ్డుకోవడం దారుణమని అప్పలరాజు అన్నారు. ఆరు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చడమే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్: పప్పల చలపతిరావు



ఎలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గించడం వలన నిత్యవసర వస్తువులు బైక్లు, కార్లు, మెడిసిన్, గృహ ఉపకరణ అన్ని రకముల వస్తువులపై జిఎస్టి తగ్గించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ప్రతి వార్డులోనూ తీసుకువెళ్లి జిఎస్టి తగ్గింపును ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు ఉపయోగపడే పనిముట్లు జీఎస్టీ తగ్గించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొట్టారు సాంబశివరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, ఐ టి డి పి పి రామకృష్ణ, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, గొర్లె బాబురావు, ఆడారి రమణబాబు, బి చిన్నారావు, నాగేశ్వరరావు, కరెడ్ల మల్లికార్జున్ రావు, ఎల్లపు శ్రీను, పిల్లా ఆదిబాబు, దాడి రమేష్, బి సత్యనారాయణ, గంగాధర్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయదారులు నియమ నిబంధనలు పాటించాల్సిందే : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



దీపావళి పండుగతో పాటు ఇతర వేడుకల సందర్భంగా బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారు ప్రభుత్వ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఇటీవల జిల్లాలోని కోటవురట్ల మండలం, కైలాసపట్నం గ్రామం, కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వి.సవరం గ్రామంలో చోటుచేసుకున్న ప్రమాదకర ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణ భద్రత కోసం బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనుమతులు లేకుండా లేదా భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణాసంచా తయారు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బాణాసంచా గోదాములు, తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయని, భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించినా, ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకుండా లేదా తగిన భద్రతా సిబ్బంది లేకుండా బాణాసంచా నిల్వ లేదా తయారీ జరిగితే, సంబంధితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనధికారిక బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయం జరుగుతున్నట్లు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## చైతన్యవంతంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని గోడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య కుమార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యాన్ని సైతం మానసిక పరిస్థితే నిర్దేశిస్తుందని అన్నారు. అవగాహన లేని ఎందరో మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తు న్నారని తెలిపారు. గడచిన దశాబ్దకాలంగా మానసిక సమస్యలు అధికంగా నమోదవుతున్నాయని అన్నారు. పాఠశాల ప్రత్యేక బోధన ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న పరీక్ష ఒత్తిడి సమస్య,ఆందోళన, నిద్రా భంగం వంటి సమస్యలపై విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసంతో మానసిక ఆరోగ్యంతో ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

## 28వ రోజుకు చేరిన మహా శాంతియుత దీక్ష.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాజయ్య పేట వద్ద ఏర్పాటు చేయబోతున్న బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చెయ్యాలి కోరుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత దీక్షలు శుక్రవారం నాటికి 28 రోజుకి చేరుకున్నాయి. మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం, ఏపీ మత్స్యకార సంఘాల పాల్గొని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద, పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దీనివల్ల మత్స్యకారులు రైతులు బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే జీవన మరణ సమస్యతో బాధపడతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బల్క్ డక్స్ పార్క్ రద్దు చేయాలని శుక్రవారం దీక్షలో పాల్గొన్న దీక్షలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు అనకాపల్లి జిల్లా జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాల్టి, సిపిఎం ఎం.బీరాజేష్, ఏపీ మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కర్రి.చంద్ర శేఖర్, నాయకులు సత్తిబాబు, మత్స్యకార నాయకులు నానాజీ, సోమేష్, షామీ, మహేష్, పీక్కి స్వామి, అప్పలరాజు, సూరి, తాతీలు, కాశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే క్షమించేది లేదు

### ఆహార కమీషన్ సభ్యులు డా.కాంతారావు... ఆకస్మిక తనిఖీలు.!


(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని శుక్రవారం ఉత్తరాంధ్ర ఆహార కమీషన్ సభ్యులు డా.వి.కాంతారావు పలు పాఠశాలలు, రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా మండలకేంద్రంలో రేషన్ దుకాణాలను సందర్శించి స్టాక్ రిజి స్టరును పరిశీలించారు. పేద ప్రజలకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పూర్తి పారదర్శకత ఉండాలన్నారు. అక్కడకు వచ్చిన ప్రజలను వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వీవర్స్ కాలనీ, బస్టాండ్ సమీపంలో రేషన్ షాపులతో పాటు మనబలవాపాలెంలో షాపలను తనిఖీలు చేశారు. వ్యాపారస్తులు వ్యవ హరిస్తున్న తీరుపై మండిపడ్డారు. నాణ్యమైన సరుకులు అమ్మకపోతే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నక్కపల్లి పట్టణంలోని పలు కిరాణా షాపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని నాణ్యమైన సరుకులను అమ్మడం లేదని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మరోసారి ఆకస్మికంగా తనిఖీలు జరిపి వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వండిన ఆహారపదార్థాలను రుచి చూశారు. స్టాక్ రిజిష్టరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులతో మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతిరోజూ వండిపెడుతున్న పదార్థాలు రుచిగా, శుభ్రంగా వండుతున్నారా లేదా? అని అనేక ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టిన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడైనా ఎవరైనా మధ్యాహ్న భోజన పథకం విషయంలో గాని రేషన్ షాపుల విషయంలో గానీ ఏమైనా అభిప్రాయంలో చెప్పాలంటే తన నెంబర్కు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చునని ఆయన విద్యార్థులతో గ్రామ ప్రజలకు తెలిపారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు, మండల విద్యాశాఖ అధికారులు కే.సరేష్ రుతల నాగన్న దొర, సివిల్ సప్లై డిటి శ్రీపాద ప్రసాద్, స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి, విజయ, పాల్గొన్నారు.

## జీఎస్టీ ఎలక్ట్రానిక్ గృహోపకరణ వస్తువుల అమ్మకం మేళా ప్రదర్శన

చోడవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



చోడవరం లక్ష్మమ్మ గుడి ఆవరణలో గల శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో శుక్రవారం ఎలక్ట్రానిక్, గృహోపకరణాల వస్తు ప్రదర్శన అమ్మకం మేళా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ మేళాకు హాజరైన ప్రజలు కొను గోలు దారులు వ్యాపార వర్గాల సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభు త్వం తగ్గించిన జీఎస్టీ టాక్స్ ఫలాల గురించి అవగాహన కల్పించారు. తగ్గిన ధరలపై ప్రజలతో అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొందని ఫలితంగా వినియోగదారులకు తక్కువ ధరకే వివిధ రకాల వస్తువులు అందుబాటు లోకి వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య పనుల పన్నుల శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ఎల్. వద్యావతి జి ఎస్ టీ అధికారి ఎస్. కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2 స్లాబ్ విధానాల గురించి ఫలితంగా తగ్గిన వివిధ రకాల వస్తువుల వివరాలు గురించి తెలియజేశారు. ఎంపీడీవో అంజనేయులు, జనసేనసీనియర్ నాయకుడు సిరిపు రపు రమేష్, జనసేన పిసిఎస్ అధ్యక్షులు మాలినాయుడు, చోడవరం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల ఆదేశాలు ప్రకారం ఎలక్ట్రానిక్ వస్తువుల మేళ వ్యాపార వర్గ ప్రతినిధుల సహకారంతో నిర్వహించారు.జియోమార్ట్ ఎస్ఎల్పిడి మూర్తి, సూర్య ఎలక్ట్రానిక్స్ విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పేటలో ఘనంగా వైసిపి నేత ధనిశెట్టి బాబి జన్మదిన వేడుకలు

### శాలువాతో సత్కరించిన అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందరరావు



పాయకరావుపేట అక్టోబర్ 10, ప్రభాతవార్త

వైసిపి పట్టణశాఖ అధ్యక్షులు దనిశెట్టి మహేష్ (బాబి) జన్మదిన వేడుకలు పట్టణంలోని తన స్వగృహం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. బాబి పుట్టిన రోజు సందర్భంగా బర్త్ డే కేక్ను కట్ చేసి అక్కడకు విచ్చేసిన అతిధులు అభిమాన గణానికి అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అన్నవరం దేవస్థానం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు అభిమాన యువ నేత వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు దినిశెట్టి బాబీకి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేసిన మీదట శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు, బందుగణం, స్నేహితులు, అభిమానులు పలువురు వైసీపీ పట్టణ యువనేత బాబికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీడీవో "దెందుకూరి" సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్పై విస్తృత పర్యటన!

(నక్కపల్లి, ప్రభాతవార్త)




మండలంలోని అధికారులు సమన్వయం చేస్తూ ఒకపక్క జీఎస్టీ. మరోపక్క పారిశుద్ధ్య నిర్మూలన.. పైన విస్తృతంగా మండల స్థాయి అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎల్. రామకృష్ణ, జిఎస్టివో అరుంధతి దేవిలు కలసి మండలంలోని నక్కపల్లితో పాటు పలు గ్రామాల్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్పై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు ఈ మేరకు నక్కపల్లిలో ఎలక్ట్రికల్ వస్తువులు అమ్ముతున్న షాపుల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడిచర్ల శివారు చేరిక కొత్తూరు గ్రామంలో చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి తడి పొడి చెత్తను కేంద్రానికి తరలించే విషయంపై అవగాహన కల్పించారు. కేంద్ర నిర్వహణపై కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుకు పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పైన గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాపారస్తులు పాము గణేశ్వరరావు, నున్న వాసు, వలల కొట్టు నాని, డిప్యూటీ ఎంపీడీవో కే చలపతిరావు ఉన్నారు.

## రేషన్ డిపోలో తనిఖీ చర్యలకు ఆదేశాలు

(నక్కపల్లి,ప్రభాతవార్త)



నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో శుక్రవారం జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అనకా పల్లి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఎస్.రాయవరం ప్రాంతంలో పలు రేషన్ డిపోలను అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ మేరకు రేషన్ డిపోను పరిశీలించి డిపోలో పరిసరాలు నాణ్యంగా లేని కారణంగా సదర్ డిపోపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిపోలో బియ్యం మొత్తం కింద పారవేయడం చూసి సదర్ డిపోపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపమాకలో ఉన్న డిపో సందర్శించి సరైన సమయంలో లబ్ధిదారులకు బియ్యం సరఫరా సక్రమంగా జరగాలని సూచనలు చేశారు. చేనేత కాలనీ నందు గల అంగన్వాడిని సందర్శించి చిన్నపిల్లలతో ముచ్చటించి పోషకాహారం సూచనలను చేశారు. కొత్తపేట నక్కపల్లి వద్ద ఉన్నటువంటి అంగన్వాడిని సందర్శించి 200 గుడ్లు రికార్డుల్లో తేడా రావడం వల్ల సదర అంగన్వాడి వర్కర్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఐసిడిఎస్ అధికారులు ఆదేశించారు. డిటి శ్రీపాదప్రసాద్, అధికారులు ఉన్నారు.

## జగన్ పర్యటనతో కూటమి నాయకుల గుండెల్లో రైళ్లు..


### మెడికల్ కాలేజీలను ఎటువంటి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కానివ్వం... కరణం ధర్మశ్రీ..

ఎలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ అధినేత మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం పర్యటన లో ప్రజలు నీరాజనం పట్టారని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలోనూ ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రైవేటు పరం కానివ్వమని దీనిపై ఎంతటి పోరాటానికైనా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాము నరుస్తామని అన్నారు. పేదవారు చదువుకునేందుకు కూటమి నాయకులు ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి అసలు ఇష్టం లేదని అందుకే మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల లో మంజూరయ్యాయని వాటిని నిర్మాణం కూడా పూర్తయ్యాయని ఇప్పుడు వాటిని ప్రైవేటుపరం చేసి పేదవాడికి విద్యులేకుండా చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఏ ప్రాంతంలో ఉన్న మెడికల్ కళాశాలను ఆయా కూటమి నాయకులు సొంతం చేసుకుని ఎక్కువ మొత్తంలో సొమ్ము వసూలు చేసుకోవాలన్నదే వారి ప్రధాన ఉద్దేశం అని అన్నారు. నిన్న జరిగిన జగన్మోహన్ రెడ్డి పర్యటనకు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులను ఇవ్వకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. టౌన్ ఎస్ఐ సావిత్రి కూటమి కార్యకర్తగా పనిచేశారు తప్ప పోలీస్ అధికారిగా విధులు నిర్వహిం చలేదని అన్నారు. తర్వాత వచ్చేది వైయస్సార్సిపి ప్రభుత్వమేనని అప్పుడు ఈ టోన్ ఎస్సై ఎక్కడ విధులు నిర్వహిస్తారో ఒక్కసారి ఊహించుకోవాలని అన్నారు. ఎవరైనా నిబంధనలకు లోబడే ఉద్యోగం చేయాలి తప్ప అతిగా ప్రవర్తించరాదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనలోని ఎలమంచిలి నియోజకవర్గంలోని సమస్యలపై వినతిపత్రం కూడా ఇచ్చారని త్వరలోనే వాటిపై కూడా జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు ప్రకారం పోరాటం చేస్తామని అన్నారు. అనకాపల్లి నుండి అచ్చుతాపురం వరకు సుమారు 1280 మంది భూమి కోల్పోయారని వారికి టిడిఆర్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోని ప్రతి ఒక్కరికి అకౌంట్లో నగదు జమ చేస్తామని తెలిపారని, ఇప్పుడు ప్రభుత్వం నగదుకు బదులు టిడిఆర్లు ఇవ్వడం తాము వ్యతిరేకిస్తున్నామని వారు కూడా జగన్మోహన్ రెడ్డికి తెలపడంతో న్యాయపరంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అటవీక పాలనపై కోటిక సంతకాలు సేకరణ చేసి త్వరలోనే గవర్నర్కు సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్య రాము, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కౌన్సిలర్ సంతోష్, కో ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, దాసరి కుమార్, కోడిగుడ్ల రమణ, నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం




చోడవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

అశ్వియజ బహుళపక్షమి చవితి పురస్కరించుకొని శుక్రవారం చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ వైభవ్ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అనేకమంది భక్తులతో సామూహిక లక్ష్మీ గణపతి హెూమాన్ని నిర్వహించారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి

నర్సీపట్నం,అక్టోబర్ 10,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం వై జంక్షన్ నుంచి జోగినాధునిపాలెం వెళ్లే రోడ్డులో ఆ గ్రామ సమీపంలో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ నాయ కులు అప్పన దొరబాబు కోరారు. ఇక్కడ పెద్ద గొయ్యిలో ఏర్పడటంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని దొరబాబు పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఈ గొయ్యిను పరిశీలించారు. జనసేన నాయకులు ఫిర్యాదు మేరకు ఆర్అండ్ బిఏఇ నాయుడు అక్కడికి చేరుకున్నారు. ఈ రోడ్డుకు నిధులు కేటాయించారని, త్వరలోనే పనులు చేపడతామని ఏఈ జనసేన నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమతులైన చేపట్టాలని నాయకులు ఏఈని కోరారు. పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, తాతబాబు, సమిరెడ్డి కిరణ్, పోతల గణేష్, సుకల నాని, లోకారపు ఈశ్వర్, చల్ల చిట్టిబాబు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిబంధ వద్ద పోలవరం కాలువలో రౌడీ షీటర్ మృతదేహం

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ -గుర్తించిన విశాఖ పోలీసులు -ఇద్దరి రౌడీ షీటర్ల మధ్య తగాదా

ఎలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని మర్రిబంధ సమీపంలో పోలవరం ఎడమ ప్రధాన కాలువలో విజయవాడకు చెందిన రౌడీషీటర్ మృత దేహాన్ని విశాఖ పోలీసులు గుర్తించారు. పోలవరం కాలువ ఎడమ గట్టుపై మృత దేహం లభ్యం కావడంతో ఈ వార్త స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఈ కేసుకు సంబంధించి విశాఖ ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అందించిన వివరాలు ప్రకారం. మృతుడు విజయవాడకు చెందిన కసింకోట శ్రీధర్ బాబుగా బంధువులతో కలిసి గుర్తించామన్నారు. విజయవాడకు చెందిన కసింకోట శ్రీధర్ బాబు, ఎలమంచిలికి చెందిన ఎన్ గౌరీ శంకర్లు ఇద్దరూ పైన పాత కేసులు ఉండడంతో విశాఖపట్నంలో కోర్టు వాయిదా పనిమీద వచ్చి ఏడవ తేదీన కోర్టు వాయిదా చూసుకున్నారని అన్నారు. కోర్టు వాయిదా అయిపోయిన తర్వాత వీరిద్దరూ వెళ్లిపోకుండా విశాఖలోని ఆక్సిజన్ టవర్ సమీపంలో గడిపారని రాత్రంతా గడిపి గౌరీ శంకర్ కు పరిచయం ఉన్న మహిళ గురించి ఇద్దరూ మాట్లాడుకున్నారని తెలిపారు. ఇదే సమయంలో కశింకోట శ్రీధర్ బాబు చేతి పై గౌరీ శంకర్ కత్తితో గాయపరచడంతో తీవ్ర రక్తస్రావం అయిందని సీఐ తెలిపారు. వీరిద్దరూ అదే కారులో ఆసుపత్రికని యలమంచిలి వైపు ప్రయాణించి తెల్లవారు గౌరీ శంకర్ చూసుకునేసరికి శ్రీధర్ బాబు మృతిచెందినట్లు గుర్తించారని అన్నారు. శ్రీధర్బాబు మృతదేహాన్ని యలమంచిలి సమీపంలోని పోలవరం కాలువలో పడవేసి వెళ్లిపోయినట్లు తెలిపారు వేరొక కేసులో గౌరీ శంకర్ను అదుపులో తీసుకొని విచారించగా శ్రీధర్ బాబును కత్తితో గాయపరచడంతో మృతి చెందిన ఘటన బయటపడిందని శుక్రవారం మృతదేహాన్ని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గౌరీ శంకర్ ను అదుపులో తీసుకున్నామని ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. సంఘటన స్థలాన్ని పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్ పరిశీలించారు. డీఎస్పీ తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, పట్టణ ఎస్సై సావిత్రి ఉన్నారు.

## 13, 14, 15 తేదీల్లో అనంతపురంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు



నర్సీపట్నం,అక్టోబర్ 10,ప్రభాతవార్త

ఈ నెల 13, 14, 15 తేదీల్లో అనంతపురంలో జరుగు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 16వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా నాయకులు ఎల్.గౌరీ, కేవీ. సూర్యప్రభ పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తవీధి ఐద్వా యూనిట్లో పతాకా విష్కరణ చేశారు. అనంతరం వారు మ అట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా మహిళలు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క స్త్రీశక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం రాత్రి సమయాల్లో కూడా మహిళలు పనిచేయాలని చట్టం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉ న్నప్పుడు మద్యం, మత్తు పదార్థాలపై మాట్లాడిన ప్రభుత్వం వీధివీధిన గ్రామగ్రామాన బెల్ట్ షాపులు పెట్టి తాగబోయిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజలందరికీ ముఖ్యంగా మహిళలకు ఎంతో ఉ పయోగకరంగా ఉండాల్సిన మెడికల్ కాలేజీని ప్రైవేటు వ్యక్తులకు అమ్మేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## సూపర్ సేవింగ్స్గా మారిన జిఎస్టి తగ్గింపు : డిప్యూటీ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు

గొలుగొండ అక్టోబర్ 10, ప్రభాతవార్త



వినియోగదారులకు సూపర్ సేవింగ్గా జిఎస్టి తగ్గింపులు ఉన్నాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. సూపర్ జిఎస్ టి పై అవగాహన కార్యక్రమం ఏ ఎల్ పురంలో నిర్వహించారు. స్థానిక వ్యాపారులు వర్తక సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వస్తు సేవ పనులు 30% ఉన్న పన్నును 18, 5శాతానికి తీసుకువచ్చారని రెండు స్లాబల విధానంలోనే వస్తు సేవ పన్ను అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువులపై విధిస్తున్న పనులపై వివరాలు తెలుసుకొని అనంతరం కొనుగోలు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా వ్యత్యాసం కనిపిస్తే ఫిర్యాదులు చేసుకోవాలని సూచించారు. భారీ వాహనాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, గృహ ఉపకరణాలు, ఇంటిదగ్గర నిత్యం వినియోగించే అన్ని వస్తువులపై పన్ను రాయితీ పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వర్తక సంఘం సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## 12న రాజయ్యపేటకు రామచంద్రయాదవ్.. పర్యటనకు హైకోర్టు అనుమతి!


(నక్కపల్లి, ప్రభాతవార్త)



మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశం కావాలనే ఉద్దేశంతో బీసీవై నేత రామచంద్రయాదవ్ ఈనెల 12న రాజయ్యపేటకు రానున్నారు. రామచంద్ర యాదవ్ను రాజయ్యపేట గ్రామానికి రాకుండా రాజమండ్రి హెూటల్లో పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసినదే.! ఆ సందర్భంలో మండలంలోని రాజయ్యపేటకు వస్తానని రామచంద్రయాదవ్ ప్రకటన చేసి ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లోనే హైకోర్టు అనుమతితో ఇక్కడ మత్స్యకారులను కలుసుకునేందుకు వస్తున్నారు. రామచంద్రయాదవ్ అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది.! బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం రామచంద్రయాదవ్ 12న రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. రామచంద్రయాదవ్ రాకకోసం మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. 12న ఆయన రాజయ్య పేటకు చేరుకొని బాధితులతో సమావేశమవుతారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాల్గొంటారు. రామచంద్రయాదవ్ పర్యటనకు బిసివై పార్టీ శ్రేణులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

## ప్రశాంతంగా గ్రామసభ

(నక్కపల్లి, ప్రభాతవార్త )




గ్రామ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం పంచాయతీ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్పంచ్ నేతల జయ రత్న కుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలో ముందుగా గ్రామ ప్రణాళిక సంబంధించి పలు విషయాలను రాజశేఖర్ తెలియజేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేశారు. గ్రామానికి చెందిన అడ్డూరు భూషణం, కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ) లతోపాటు పలువురు పలు విషయాలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటి పన్నులు ఆన్లైన్లో ఏ విధంగా చెల్లించి వచ్చు అనేది రాజశేఖర్ వివరించారు. ఉప సర్పంచ్ వీసం రాజు, సీనియర్ అసిస్టెంట్తో పాటు పలువురు ఉన్నారు.



## జీఎస్టీపై అవగాహన

(నక్కపల్లి, ప్రభాతవార్త)

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏఏ వస్తువులు పైన తగ్గింపు చేశారు. అనేదానిపై నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసే మందులకు జీఎస్టీ తగ్గింపు జరిగిందనేదానితో పూర్తిస్థాయిలో సూపర్నెంట్ వివరించారు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొనగా ఎల్ఐసి డివో రామకృష్ణ ఇన్సూరెన్స్ సౌకర్యాలకు సంబంధించి పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, టిడిపి నాయకులు నానేపల్లి రాఘువులు, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, ఫార్మసిస్ట్ ఇమామ్ ఉన్నారు.

## ఘనంగా శీలానగర్ బస్తీలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

గాజువాక,అక్టోబర్10,ప్రభాతవార్త



షిలాలానగర్ వెంకటేశ్వర కాలనీ శ్రీ లలితమ్మ ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘణంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా గొల్లపల్లి శుబ్రమణ్యం బాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం 1925 లో డాక్టర్ కేశవరామ్ హెగ్డే వారు హిందువుల కోసం ఆర్ ఎస్ ఎస్ సంస్థని స్థాపించారని అన్నారు. వందేళ్లలో దేశంలో కోటికి పైగా స్వయం సేవకులు ఉన్నారని అన్నారు. ప్రపంచంలో 36 దేశాల్లో విస్తరించి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘ్ ప్రతినిధులు వీర్రాజు,శ్రీనివాస్ ,వాసు,బాటా శ్రీను, పార్వతీశం ,గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల సంస్థ గిడ్డంగులలో సరుకుల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు -పేటలో సివిల్ సప్లై గోదాం, హాస్టళ్ళు సహ రేషన్ షాపుల విస్తృత తనిఖీలు



పాయకరావుపేట,అక్టోబర్ 10, ప్రభాతవార్త

పౌరసరఫరాల సంస్థ గిడ్డంగులలో సరుకుల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు సూచించారు. నిత్యావసర సరుకుల భద్రత,నాణ్యత, సంరక్షణలో మెలకువలు సహా సరఫరా విధి విధానాలపై అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని నక్కపల్లి,పాయకరావుపేట పట్టణంలో గల సివిల్ సప్లై గోదాం,హాస్టళ్ళు సహ రేషన్ షాపుల విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన స్థానిక తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు సహా అధికారులతో కలిసి పట్టణంలో గల మండల స్థాయి సివిల్ సప్లై గిడ్డంగిని తనిఖీ చేశారు.ఇందులో భాగంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు గోదాములో గల బియ్యం నిల్వలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నిత్యావసర సరుకుల పంపిణీకి ఉపకరించే పౌరసరఫరాల సంస్థ గిడ్డంగుల నిర్వహణ బేష్‌గా ఉండాలని సూచించారు.గోదాంలో నిత్యావసర సరుకుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, సరుకులు సరఫరా విధివిధానాలు తదితర కీలక అంశాల గురించి గోదాం ఇన్చార్జ్ నాగమణిని అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత ఆయన మంగవరం రోడ్లో గల ఆరవ నెంబర్ రేషన్ షాప్ సహా పెద్ద పీర్ల పంజా వీధిలోని 40 నంబర్ రేషన్ షాప్ లను తనిఖీ చేసిన మీదట అక్కడి సరుకుల భద్రత విధివిధానాలను పరిశీలించారు. ఆ తర్వాత ఆయన సమీపంలో గల బృందావనంలోని బీసీ సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి గృహం సహా లక్ష్మీ థియేటర్ వెనుక వైపున ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్టల్లో చదువుతున్న విద్యార్థులతో సమావేశమైన ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు హాస్టల్లో మెనూ అమలు తీరుతెన్నులు, కల్పిస్తున్న వసతి సదుపాయాలు, విద్యా విధానం ప్రగతి తదితర కీలక అంశాలపై ఆయన విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో సదుపాయాలన్నీ సక్రమంగా ఉన్నట్లు విద్యార్థినులు సమాధానం ఇవ్వడంతో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు తన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి మూర్తి,సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఎం.గణపతి రావు, పాయకరావుపేట, నక్కపల్లి సివిల్ సప్లైస్ గోదాంల ఇన్చార్జులు నాగమణి, ఎస్ ప్రసాదరావు, మండల ఆర్ఐ, త్రినాధరావు, తూనికలు కొలతల శాఖ అధికారిని, ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాల సంక్షేమ అధికారులు, మండల చౌక డిపో డీలర్ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు చిట్టిబాబు, అప్పలనాయుడు సహా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంతోనే ప్రశాంతత



ఆనందపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మానసిక ఆరోగ్యంతోనే ప్రశాంతత లభిస్తుందని సర్వ శిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. ఆనందపురం కస్తూరిబా బాలికల విద్యాలయం లో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఆందోళన తగ్గించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. తరగతి గదులలో ఆకర్షనీయమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని బోసుబాబు మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్య అభ్యసించే విధంగా సొంత నిధులతో వివిధ రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఇంచార్జ్ షీలా, పాఠశాల చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ మంగ అప్పన్న, ప్రత్యేక కౌన్సిలర్స్ బి. రమాదివ్య, మంగమ్మ, బమ్మిడి తారక్, కోరాడ వైకుంఠం పాల్గొన్నారు.

# ఆరిలోవలో దుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు : ముఖ్యఅతిథిగా వెలగపూడి ప్రతాపరుద్ర

ఆరిలోవ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు ఆరిలోవ టిఐసి పాయింట్ వద్ద దుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహోత్సవంలో భాగంగా శుక్రవారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాపరుద్ర హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. ప్రతి సంవత్సరం ఇంత ఘనంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గాడి సత్యం, కమిటీ సభ్యులు రావిపల్లి రవితేజ, అరసాడా కిషోర్, కోట వరహాలు, చంటి, రమేష్, గురువాజీ, ఆసిరి నాయుడు, రాంజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపురం మార్కెట్ యార్డ్‌ని వినియోగంలోకి తెస్తాం

## యార్డును సందర్శించిన పాలకవర్గం ప్రకటన

వార్త ప్రభావం




ఆనందపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఆనందపురంలో నిరుపయోగంగా పడి ఉన్న మార్కెట్ యార్డ్ ని వినియోగంలోకి తెస్తామని భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు తెలిపారు. మార్కెట్ యార్డు స్థలాల ఆక్రమణ, నిరుపయోగంగా పడి ఉన్న షెడ్డు, శిథిలమవుతున్న భవనాలు, ట్రాఫిక్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఈ నెల 7న 'ఆక్రమణ చెరలో ఆనందపురం మార్కెట్ యార్డ్' అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పాలకవర్గం, అధికార యంత్రాంగం స్పందించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు కార్యదర్శి చైతన్య, పాలకవర్గ సభ్యులు శుక్రవారం మార్కెట్ యార్డును సందర్శించారు. యార్డ్‌తో పాటు షెడ్లు, భవనాలతో పాటు ఆక్రమణలను నిశితంగా పరిశీలించారు. అనంతరం అక్కడ వ్యాపారులు, రైతులతో సమావేశం అయ్యారు. యార్డులో విద్యుత్, మంచినీటి, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించి ప్రవేశాలు కల్పిస్తామని చైర్మన్ రామస్వామి నాయుడు వివరించగా వ్యాపారులు, రైతులు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు మార్కెటింగ్ ఉన్నతాధికారులకు నివేదికను సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి చైతన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జగన్నాథం, వేములవలస పీఏసీఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, డైరెక్టర్లు రామలక్ష్మి, బీజేపీ నాయకులు ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయక్, కంది రమణ, వ్యాపారులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఆటో డ్రైవర్లతో పెందుర్తి పోలీసులు అవగాహన సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ ఆటో డ్రైవర్లకు సూచించారు.. శుక్రవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన జేఎన్ఎన్యుఆర్ఎమ్ కాలనీ, అయ్యప్ప నగర్ వద్ద ఆటో డ్రైవర్లతో మత్తు పదార్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు మత్తు పదార్థాలు (గంజాయి, గుట్కా, బ్రౌన్ షుగర్ తదితరాలు) కలిగి ఉండటం, రవాణా చేయటం వలన కలిగే నష్టం, చట్టపరమైన పరిణామాలు, ఆరోగ్య నష్టాల గురించి సవివరంగా వివరించారు.అలాగే, యువత భవిష్యత్తును చెడగొట్టే మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని, వాటిని రవాణా చేసే వారిని గాని, నిల్వచేసే వారిని గాని ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల సహకారంతో మత్తు రహిత సమాజం నిర్మాణం సాధ్యమని సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.

# కొయ్యపేట గ్రామంలో తగ్గుముఖం పట్టిన డయేరియా వ్యాధి

## మెరుగుపడని పారిశుధ్యం



పద్మనాభం, అక్టోబరు 10, ప్రభాతవార్త

మండలంలో కొయ్యపేట గ్రామంలో ఇటీవల ప్రబలిన డయేరియా వ్యాధి శుక్రవారం నాటికి తగ్గుముఖం పట్టిందని రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లీలాప్రసాదు చెప్పారు. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విశాఖ కెజిహెచ్ వైద్యులు ఆర్.జగన్నాథం,ఎం. ప్రతిమ, కె.శిరీష గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వైద్య చికిత్సలు చేసారు. డయేరియా సోకిన రోగులకి వ్యాధి తగ్గిందని, కొత్తవారికి సోకలేదని చెప్పారు. అయితే గ్రామంలో పారిశుధ్యం మెరుగు పడలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండల, గ్రామసచివాలయ అధికారులు గ్రామంలో మొక్కుబడిగా పారిశుధ్యం పనులు చేపడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అలాగే ఈ పారిశుధ్య పనులను పరిశీలించిన వైద్యులు కూడా అసహనం వ్యక్తం చేసారు. అయితే ఈ వ్యాధి దేనివల్ల ప్రబలిందని వైద్యులు పరిశీలన జరుపుతున్నారు.దీనిలో బాగంగా తాగునీటిని పరీక్షలకు పంపినట్లు చెప్పారు.

# కెజిబివి పాఠశాలలో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



పద్మనాభం, అక్టోబరు 10,ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై ఎస్ఎస్ఎ విడుదల చేసిన ప్రతిజ్ఞను విద్యార్థునులచేత చేయించారు. అలాగే మొబైల్ ఫోను ఎడిక్షన్ నుండి ఎలా బయటపడాలి అనేదానిపై విద్యార్థినులు లఘునాటికను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెరియర్, మెంటల్ ఆరోగ్య కౌన్సిలర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# పాండ్రంగి గ్రామంలో భూముల రీసర్వేకు సహకరించలేం



పద్మనాభం, అక్టోబరు 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలో పాండ్రంగి గ్రామంలో త్వరలో రెవిన్యూ అధికారులు చేపట్టనున్న భూముల రీసర్వేకు సహకరించలేమని టీడీపీ సీనియర్ నాయకులు కె.రామరాజు ఆధ్వర్యంలో రైతులు తేల్చి చెప్పారు. గురువారం సాయంత్రం గ్రామ సచివాలయం వద్ద రెవిన్యూ అధికారులు భూముల రీసర్వేపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం భూములలో వరిపంట ఉన్నందున పొలాల సరిహద్దులు, గట్లు కనిపించలేదని, దీంతో సర్వే సక్రమంగా జరగదని వారు అన్నారు. నవంబరులో వరిపంట కోతలు అయిన తరువాత భూములు ఖాళీగా ఉన్నపుడు రీసర్వే చేయాలని రైతులు లిఖిత పూర్వకంగా వినతిపత్రంను అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. అధ్యక్షుడు బి.సత్యశ్రీనివాసరావు, నాయకులు మహంతి రమణ, సంతోష్, కామరాజు, రైతులు పాల్గొన్నారు.

# జూడో పోటీల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

గోపాలపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త




స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో పోటీలలో హెచ్చీ వెంకటాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి పతకాలను కొల్లగొట్టారు. అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి విద్యార్థి జీ.వాసు ప్రథమ స్థానంలో నిలిచాడు. అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి బి.యశ్వంత్, ఎం.నవీన్, బాలికల విభాగంలో ఎస్.చాందిని, పి.హేమంత్ కుమారి ప్రథమ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను ప్రధానోపాధ్యాయుడు కే.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయని అల్లు పుణ్యవతి, ఉపాధ్యాయుడు పూజారి సత్యనారాయణ తదితరులు అభినందించారు.

# బీజేపీ శతాబ్ది ఉత్సవాలకు బీజేపీ మాజీ ఎంపికెవిఎల్‌కు ఆహ్వానం



గాజువాక,అక్టోబర్ 10,ప్రభాతవార్త

గాజువాక చినగంట్యాడ జగ్గు జంక్షన్ దరి అమరావతి పార్కులో అక్టోబర్ 12 ఆదివారం సాయంత్రం జరగబోయే ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలకు అతిథిగా రమ్మని మాజీ ఎంపి జీవీఎల్‌కు ఆహ్వానం పలికారు. శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. కెఎన్ఆర్ వెంట బీజేపీ నేతలు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, బొత్స దిలీప్ కుమార్, నాగేశ్వరరావు, రంగనాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో దొండపర్తి దరి ఇంజనీర్స్ భవనంలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు మరియు భారత్ కో జానొ క్విజ్ పోటీలు విశాఖ జిల్లా స్థాయిలో ఘనంగా జరిగాయి. విశాఖ నగరానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని హిందీ దేశభక్తి, సంస్కృత దేశభక్తి, ప్రాంతీయ భాషలో జానపద గీతాలను మధురంగా ఆలపించి వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలను శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి దేశభక్తిని మేధాశక్తిని కలిగి ఉండాలని ఆశీస్సులను అందజేశారు. పోటీల అనంతరం జాతీయ దేశభక్తి బృందగా పోటీలు, భారత్ కో జానొ క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఆర్ఎస్ఇ అధికారి వీఆర్ నాయుడు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని తద్వారా బాగా చదువుకుని దేశం గర్వించదగ్గ విద్యార్థులుగా ఎదగాలన్నారు. గౌరవ అతిథులుగా ఆచార్య పి అర్జున్, ఎం వివి సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. అతిథుల చేతుల మీదుగా విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. భారత్ వికాస్ పరిషత్ విశాఖ పట్నం శాఖ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జివిఎస్ వి.మాణిక్యాలరావు, ప్రోగ్రాం కన్వీనర్స్ ఎంఎస్ఎల్ శైలజ, ఎంవి రాజశేఖర్, పి.వెంకటేశ్వరరావు సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ బృందగానం ద్వారా దేశభక్తిని చాటుకున్నారు.

# అదాని గంగవరం పోర్ట్ గంగవరం మత్స్యకార సంఘాల కోసం 24ఐ7 బస్సు సేవ ప్రారంభం



విశాఖపట్నం, 10 అక్టోబర్, ప్రభాతవార్త


భారత తూర్పు తీరంలోని లోతైన అల్-వెదర్ పోర్ట్ అయిన అదాని గంగవరం పోర్ట్ లిమిటెడ్ గంగవరం చేపల సంఘాల కోసం నిరంతర 24ఐ7 బస్సు సేవను ప్రారంభించింది. మునుపటి వాహనాన్ని మార్చి, ఈ కొత్త సౌకర్యం రాత్రి-పగలు, సంవత్సరం పొడవునా స్థానిక మత్స్యకారుల రవాణా అవసరాలను తీర్చనుంది. ఈ బస్సు సేవను అమిత్ మాలిక్, సిఇఓ - అదాని గంగవరం పోర్ట్, గంగవరం గ్రామ మత్స్యకార సంఘ సభ్యులు, ఏజిపిఎల్ అదాని ఫౌండేషన్ సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవ స్థానికుల జీవనోపాధి, సౌకర్యం, రవాణా సౌలభ్యాన్ని పెంపొందించడానికి అదాని గంగవరం పోర్ట్ చేపట్టిన సుస్థిర అభివృద్ధి కార్యక్రమాల భాగం. స్థానికులు ఈ సేవకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు మరియు అదాని సంస్థ పేదల, మత్స్యకారులకై చేస్తున్న నిరంతర మద్దతును ప్రశంసించారు. ఈ సందర్భంగా అదాని గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ "నిజమైన అభివృద్ధి అంటే అందరి భాగస్వామ్య అభివృద్ధి. 24ఐ7 బస్సు సేవ గంగవరం మత్స్యకారుల భద్రత, సౌకర్యం, జీవన ప్రమాణాల పెంపునకు మా నిబద్ధతను సూచిస్తుంది. ఇది స్థానిక కమ్యూనిటీతో మాకు ఉన్న బంధాన్ని మరింత బలపరుస్తుంది.

# సువర్ణం అలంకరణతో పాటు ఆర్థిక భరోసా

## ప్రముఖ నటి అనసూయ

విశాఖపట్నం , అక్టోబర్ 10 ప్రభాతవార్త

బంగారం అనేది కేవలం అలంకరణకు మాత్రమే కాదని కుటుంబాలకు ఆర్థిక భరోసాను కూడా ఇస్తుందని ప్రముఖ నటి అనసూయ అన్నారు. శుక్రవారం ఆమె నగరంలో హల్చల్ చేసి వాల్యు గోల్డ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలకు బంగారాభరణాలు ఒక రకమైన ధైర్యాన్ని భరోసాన్ని అందిస్తాయి అన్నారు. కుటుంబంలోని ఆర్థిక అవసరాలకు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల కు బంగారం ఒక విలువైన ఆసరాగా ఆపద్బాంధవుడుగా నిలుస్తుంది అని చెప్పారు. విశాఖ అంటే తనకు ఎంతో ఇష్టమని తరచూ వస్తుంటానని అన్నారు. బంగారం అమ్మేటప్పుడు సరైన ధర విలువ వచ్చేలా చూసుకున్నప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వాల్యూ గోల్డ్ సీఈఓ భరద్వాజ్ పంపట్వార్, సౌమ్య చందా, ఆషికా చందా తదితరులు పాల్గొన్నారు.




# కిరణ్మయికు ఏయూ డాక్టరేట్



విశాఖపట్నం అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధక విద్యార్థిని ఊరం దూరు కిరణ్మయికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆమె ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆ విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ పి.అరుణ్ కుమార్ మార్గ దర్శకత్వంలో కిరణ్మయి పరిశోధనలు కొనసాగాయి. "ఎ స్టడీ ఆన్ ఎమర్జింగ్ హెచ్ఆర్ ట్రెండ్స్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కింగ్ జార్జి హాస్పిటల్ (కేజీహెచ్) అండ్ అపోలో హాస్పిటల్స్ ఇన్ విశాఖపట్నం" అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆమె డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఆమెను అభివందించారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, సోషల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి మారిక వలస బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల చదువు భోజనం వసతి విషయాలు గురించి విద్యార్థులతో చర్చించి ప్రిన్సిపాల్ వై.రోజా సమక్షంలో తనిఖీలు నిర్వహించారు.

# కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే సహించేది లేదు



గాజువాక,అక్టోబర్ 10,ప్రభాతవార్త

కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి అంటూ ప్రైవేటు పరం చేస్తే సహించం అని అవి పూర్తిగా ప్రభుత్వ అదీనంలోనే కొనసాగించాలని విశాఖ జిల్లా వైకాపా పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ పాల్గొని ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోనే నడపాలని కోటి సంతకాల సేకరణ ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తైనాల విజయకుమార్, గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని డిమాండ్ చేసారు. నాణ్యమైన వైద్య విద్య,వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ ఉద్దేశానికి భంగం కలగకూడదన్నారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం కావాలని అన్నారు. లక్షల కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం కాకూడదని, పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరం కాకూడదని ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పల్ల చిన్నతల్లి, మార్డపూడి పరదేశి, వార్డ్ ఇన్చార్జులు భూపతి రాజు శ్రీనివాసరాజు,పిట్టారెడ్డి, ధర్మల శ్రీను, మద్దాల అప్పారావు, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, సౌకత్ ఆలీ,సంపంగి ఈశ్వరరావు, మహమ్మద్ గౌస్,కోమటి శ్రీను, పూర్ణ, ఎస్ చంద్రశేఖర్, గోరుసు రామలక్ష్మి, ఈశ్వరి, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్వి షరీఫ్ చందనోత్సవ వేడుకలు

మాధవధార, అక్టోబర్ 10 ప్రభాతవార్త



గ్యార్వి షరీఫ్ చందనోత్సవ వేడుకలు జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ ఈ అల్ ఖదీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మస్జిద్ ప్రాంగణంలో స్థానిక ముస్లింలు ఖురాన్ చదివారు. చందనోత్సవ వేడుకల్లో భాగంగా మర్రిపాలెం పరిశర ప్రాంతాల్లో చిన్నారులు, ముస్లిం మత గురువులు నాతే కలాంలు ఆలపిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలనీ హజ్రత్ గౌస్ ఫాక్ నిషాని షరీఫ్ వద్ద ఫాతిహా నిర్వహించి బావుటా " పవిత్ర వస్త్రం" సమర్పించారు. కార్యక్రమాన్ని మస్జిద్ కమిటీ అధ్యక్షులు మున్నా, ఉర్స్ కమిటీ సభ్యులు లతీఫ్ తదితరులు పర్యవేక్షించారు.

# పోస్టల్ ద్వారా పోర్టు, బిఎల్బి పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు అందుబాటులో

మాధవధార, అక్టోబర్ 10 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్, డిఎల్బి పెన్షనర్స్ జీవన్ ప్రమాన్ పోర్టల్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్స్ ను పొందాలని హార్బర్ అండ్ పోర్ట్ ఫన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫన్షనర్స్ ఆధార్ కార్డు ,మొబైల్ ఫోన్, బ్యాంకు అకౌంట్ నెంబర్, పి పి ఓ నెంబరు ఉండాలని తెలిపారు. అదే విధంగా సిటిజన్స్ సర్వీస్ సెంటర్, బ్యాంక్స్, ఈ సేవ, మీ సేవ ల ద్వారా లైఫ్ సర్టిఫికెట్స్‌ను పొందవచ్చని తెలియజేశారు. పోర్టు ఏఓబిలోని శ్రీ సాంబమూర్తి ఆడిటోరియంలో ఈ సదుపాయం పొందవచ్చునని తెలిపారు.

# చిన్నాపురంలో చెరువులో పడి మేకల కాపరి మృతి



పద్మనాభం, అక్టోబరు10, ప్రభాతవార్త:

మండలంలో చిన్నాపురం గ్రామ సమీపంలో ఉన్న సారికచెరువులో పడి మేకల కాపరి శుక్రవారం మృతి చెందినట్లు పద్మనాభం మండల ఎస్ఐ జామి సురేష చెప్పారు. ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాలు ప్రకారం విజయానందపురంకి చెందిన సొంగ అప్పారావు( 64), గురువారం మద్యాహ్నం మేకలను మేతకు తోలుకొని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో బంధువులు చుట్టుపక్కల ప్రాంతాలు వెతికారు. దీంతో సారికచెరువులో అప్పారావు శవమై కనిపించాడని భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు చేసారని చెప్పారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు చెప్పారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపు విషయంలో తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు : డా.చందక శ్రీకృష్ణ


విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

తన ప్రైవేట్ స్థలంలో అక్రమనదారులు పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగింపు ప్రయత్నం మీడియా లో వచ్చిన ఆరోపణలు అవాస్తవమని స్థల యజమాని డాక్టర్ చందక శ్రీకృష్ణ తెలిపారు. 2004 చిన ముసిడివాడలో అప్పట్లో వుడా వారి వద్ద నుంచి హెచ్.ఐ.జి. ప్లేట్-2,సర్వే నెంబర్ 164 ఇంటి స్థలం కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. 2004 లోనే వుడా వారిచే తన పేరున రిజిస్టర్ కూడా చేయడం జరిగింది అన్నారు. 2021లో ఆ స్థలంలో గృహం నిర్మించుకునేందుకు మనుషులు పెట్టి పనులు చేస్తుండగా కొందరు వచ్చి వారిని అడ్డుకున్నారని చెప్పారు. యూ. ఇందిర అనే వ్యక్తి తన మనసులతో వచ్చి ఆ స్థలాన్ని తమకు తక్కువ ధరకు విక్రయించాలని బెదిరించడం జరిగిందన్నారు. అందుకు తాను ఒప్పుకోక పోవడంతో కొందరు మనసులో చేర్చ నా పర్యవేటి స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని హుటాహుటిన ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఆమె ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగినట్లు తమకు తెలిసిందని పేర్కొన్నారు. ఇదే విషయం గట్టిగా నిలదీసి అడిగితే 20 నుంచి 25 లక్షలు అమౌంట్ ఇస్తే ఎటువంటి గొడవలు లేకుండా తాము సైలెంట్‌గా ఉంటామని తమను బెదిరించారని వెల్లడించారు. ఇదే విషయం జిల్లా కలెక్టర్‌కు, సిటీ పోలీస్ కమిషనర్కు అలాగే మున్సిపల్ కమిషనర్‌కు ఈ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై ఇందిరా అనే మహిళ పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# సమాచార శాఖ నూతన డైరెక్టర్‌ను కలిసిన విశాఖ జిల్లా అధికారులు

## పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జేడీ మణిరామ్, డీడీ సదారావు

విశాఖపట్టణం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



సమాచార పౌర సంబంధాల శాఖ నూతన డైరెక్టర్‌గా నియమితులైన ప్రస్తుత వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్‌ను ఆ శాఖ విశాఖపట్టణం జిల్లా అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం వీఎంఆర్డీఏ భవనంలోని తన ఛాంబర్లో జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్, డిప్యూటీ డైరెక్టర్ కె.సదారావు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ హోదాల్లో సేవలందించి తమ శాఖ హెచ్వోడీగా వస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ క్రమంలో సమాచార శాఖ కార్యకలాపాలు, అందులోని విభాగాలు, అధికారుల హోదాలు, విధులు తదితర ప్రాథమిక అంశాల గురించి డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందరూ మరింత ఉత్సాహంతో పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వీఎంఆర్డీఏ కమిషనర్‌గా పని చేస్తున్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీ సూపర్ వైజర్ వెంకటరావు తదితరులు ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఎం. టి. ఎస్ 1998 ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నెలిమర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మినిమం టైం స్కేల్ (1998) ఉపాధ్యాయుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయాలని ఎంటిఎస్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి. వెంకటరావు, అధ్యక్షుడు తీళ్ళ రామారావు, ప్రధాన కార్యదర్శి మంతిన అప్పలరాజు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. తమకు కనీస పించన్ సదుపాయం అమలు చేయాలని, తక్కువ జీతంతోనే ఏజెన్సీలో పనిచేస్తున్న ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులందరినీ మైదాన ప్రాంతాలకు బదిలీ చేయాలని వారు కోరారు. ఎం టి ఎస్ ఉపాధ్యాయులందరికీ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని వెంకటరావు, రామారావు, అప్పలరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ సంస్థలపై చర్చించేందుకు ఈ నెల 11వ తేదీన విజయవాడలో రాష్ట్రవ్యాప్త ఎం టి ఎస్ ఉపాధ్యాయుల 1998 మహాసభ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. తమ సమస్యలపై సమీక్ష జరిపి ప్రభుత్వానికి నివేదించనన్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాపిత ఎంటీఎస్ ఉపాధ్యాయులు తరలిరావాలని వారు కోరారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు శుక్రవారం మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అలాగే నియోజకవర్గ పరిస్థితులపై కొద్దిసేపు మాట్లాడారు.

## వైద్య విద్యను పేదలకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర

నెల్లిమర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని మాజీ ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిన వైద్య కళాశాల పరిరక్షణలో భాగంగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో మాజీ ఎమ్మెల్యే బడికొండ అప్పలనాయుడు ప్రారంభించారు. సంతకాల సేకరణ పత్రాలపై ఆయన తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 17 వైద్య కళాశాల మంజూరు చేయడం జరిగిందని, ఇది అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘనత అని అన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి. వి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), ఎంపీపీ అంబల్ల సుధారాణి, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం నాయుడు, నగర పంచాయతీ వైసిపి కమిటీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, బద్దుకొండ ప్రదీప్ నాయుడు,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, కొండవెలగాడ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కోట్ల పైడినాయుడు, పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.



## మహిళా మార్ట్ ద్వారా తక్కువ ధరకే నిత్యావసరాలు పంపిణీ

గరుగుబిల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాలకు అమలు చేస్తున్న ఏ కార్యక్రమం అయినా పగడ్బందీగా నిర్వహించడంలో గరుగుబిల్లి మండలం "వెలుగు" ముందంజలో ఉందని చెప్పడంలో సందేహం లేదు. ఉన్నతాధికారులు సూచనలు, సల హాలు మేరకు డ్వాక్రా మహిళలు ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించ డంతోపాటు మండల వెలుగు అధి కారులు విజయవంతం చేస్తున్నారు. డ్వాక్రా మహిళలు లక్షాధికారులు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను అందజేయడం జరుగుతుంది. రుణాలు మంజూరు చేయడంలో, అదే విధంగా తీసు కున్న రుణాలను మరల చెల్లించేలా ప్రత్యేక చర్యలు చేపడుతుం డడంతో గరుగు బిల్లి మండల వెలుగు అధికారులు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని వీరఘట్టం మండల కేంద్రంలో ప్రస్తుతం వెలుగు మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న మహిళా మార్ట్ ద్వారా పండగ సీజన్ లో తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందజేస్తున్నారు. మహిళా మార్ట్ నుంచి ఇటీవల దసరా పండుగకు డ్వాక్రా మహిళలకు నిత్యవసర సరుకులను అందజేశారు. దీపావళి పండుగకు నిత్యవ సర సరుకులు అందజేసేందుకు ప్రస్తుతం కిట్టులను సిద్ధం చేయడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి, మండల కళ్యాణి, యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ, గులిపల్లి అనూరాధ,గంట క్రాంతికుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి, గుంట కల్పన, నెల్లి లీలాకుమారి, ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి, మంత్రబుద్ది సుజాత, బొబ్బిలి సుశీల, డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి తదితరులు ద్వారా నిత్యవసర కిట్టులను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏపిఎం అప్పలనాయుడు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

### వివరాలు తెలియజేసిన ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ బొంతాడ మహేష్

గరుగుబిల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తుచెరువులో స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ శుక్రవారం అంద జేసిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని తెలగ వీధిలోని రామమందిరం ఆలయ పూజారిగా పనిచేస్తున్న సంఘం చంద్రశేఖర్ (53) స్నానానికి బోటువాని చెరువులో దిగుతున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో మునిగిపోయాడన్నారు. ఆసమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడని పేర్కొన్నారు. కొద్ది సమయం తరువాత చెరువులో చంద్రశేఖర్ మునిగి పోయినట్లు స్థానికులు గుర్తించడం జరిగిందన్నారు. ఈమేరకు స్థానికుల సహకారంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమయ్యింద న్నారు. స్థానిక సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) సమక్షం లో శవపంచనామా నిర్వహించిన అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలిం చడం జరిగిందని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అనుమాన స్పదంగా యువకుడి మృతి..

చీపురుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం పురే వలస ప్రధాన రహదారికి సమీపంలో అనుమానస్పద స్థితిలో ఎలక రాము (26) సంవత్సరములు వయసుగల యువకుని మృతదేహం శుక్రవారం నేలబావిలో శవమై తేలింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసుల కథనం మేరకు మృతుడి తండ్రి ఎలకల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పత్తికాయ వలస గ్రామానికి చెందిన మృతుడు రాము పురే వలస సమీపంలోని ఇటికలు తయారు చేసే కర్మాగారంలో ప్రోక్లైనర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గత కొద్ది సంవత్సరాలుగా వండాన సన్యాసిరావు అనే యజమాని వద్ద ప్రక్రియను ఆపరేటర్గా పనిచేస్తూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నాడు. కుటుంబంలో వ్యక్తులు అంగవైకల్యం కలిగి ఉండడంతో పాటు, కుటుంబ పోషణ భారం కూడా రాము పైనే ఉందని పోలీసులు వివరించారు. కుటుంబ భారము, బాధ్యతలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం లభ్యమైన బావి వద్ద మృతిని సెల్ఫోను చెప్పులు స్వాధీనం చేసుకుందామని పోలీసులు వివరించారు. ఈనెల 8వ తేదీ నుండి కనిపించకపోవడంతో మృతుడి తండ్రి ఎలకల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం పెద్దింటి కృష్ణ అనే రైతు పొలం పనుల్లో భాగంగా పర్యవస సమీపంలోని పొలాల్లో తిరుగుతుండగా మృతదేహం నీటి పైన తేలడం చూసి గ్రామస్తులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్ఐ ఎల్ దామోదర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని శివపంచినామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాదలింగిలో 104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ

కొమరాడ,అక్టోబర్ 10, ప్రభాతవార్త



104 వాహనంలో ఉండే వైద్య సదుపాయాలపై గ్రామాలలో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. కొమరాడ మండలం మాదలింగి పీహెచ్సిలో శుక్రవారం 104 వాహనంను అకస్మాత్తుగా తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామాలల్లో ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించి, ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఏదైనా మేజర్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైయితే, వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది ఉన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల కష్టమే ఈ ఉత్తమ అవార్డు

బొబ్బిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు సాధించడం దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల కష్టమే ఈ అవార్డు రాడానికి ప్రధాన కారణమని ఎమ్మెల్యే ఆర్వీఎస్ కేకే రంగారావు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి ఘనంగా సాల్వ వేసి పుష్పవిచ్చానందించి సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికుల సహపంక్తి భోజనం చేసి ఆయన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఎలా కార్మికులతో భోజనం చేయడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారుగా తీసుకోవడం అది మనది నంబర్ వన్ స్థాయిలో నిలవడం గర్వకారణంగా ఉందని మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చైర్మన్ ఆర్ శరత్ బాబుకు మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మికి ఘనంగా నాయన సన్మానించారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి కృషి ఎలా ఉంటే వచ్చే ఏడాది దేశస్థాయిలో నెంబర్ వన్ స్థాయిలో నెలపడానికి మీ అందరి కృషి అవసరం అని ఆయన కోరారు.

## సుజలధార ప్రాజెక్టు అధికారులపై చర్యలు తీసుకోవాలి.. మండల సమావేశంలో ప్రజాప్రతినిధుల డిమాండ్..

చీపురుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలంలో ప్రజల త్రాగునీటి కష్టాలు ప్రజా ప్రతినిధుల ఫిర్యాదులు కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సుజుల ధార ప్రాజెక్టు అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి మండల సర్వసభ్య సమా వేశంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు ప్రాజెక్ట్ అధికారుల పనితీరుపైన నిరసన వ్యక్తం చేశారు. చీపురుపల్లి మండలంలో రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, తదితర శాఖల పనితీరు అధ్వానంగా ఉన్నప్పటికీ కనీస చర్య ఎందుకు చేపట్టడం లేదంటూ ప్రశ్నించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులు ఎదుర్కొన్న ఎరువుల కష్టాలను కూడా కనీసం పాలకులు అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. చీపురుపల్లి మండలం గొల్లలమూరుగాంలో అధికార పార్టీ కార్యకర్త డీలర్గా వ్యవహరిస్తూ వైసిపి పార్టీకి చెందిన సుమారు 30 మందికి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేస్తున్నప్పటికీ కనీస చర్యలు ఎందుకు చేపట్టడం లేదంటూ వారు ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ కరిమజ్జి రమణమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు, ఎంపీడీవో ఐ సురేష్, తాసిల్దార్ ధర్మరాజు తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు గొప్పవరం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబర్10, ప్రభాతవార్త



కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణలు సామాన్య, పేదప్రజలకు గొప్ప వరమని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వ్యాట్, సేల్స్, సెంట్రల్ సహా అనేక రకాల పన్నులు ఉండేవని, వాటిని రెండు విభాగాలుగా విభజించి పన్నుల భారాన్ని ప్రదాని నరేంద్రమోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తగ్గించారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర సూచించారు. జిఎస్టి అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పీ మాధవ్ రెడ్డి

పార్వతిపురం, అక్టోబర్10, ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే( గ్రీవెన్స్)ను నిర్వహిం చారు. జిల్లా పోలీసుశాఖ లో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్క రించటానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీ స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) సంబధిత ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిసి సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి

కురుపాం, అక్టోబర్10 ప్రభాతవార్త



కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పచ్చ కామెర్లు బారిన పడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుచున్న విద్యార్థులను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం పరామర్శించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుకున్నారు. కేజీహెచ్ సీనియర్ వైద్యులు వాణి వైద్యులను బాలికల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసినట్లు తెలిపారు. విద్యార్థులు త్వరగా కోలుకునే విధంగా ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలతో పాటు మెరుగైన వైద్యం అందుతుందని బాలికలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఎమ్మెల్యే తెలిపారు. కేజీహెచ్ నుండి పదిమంది విద్యార్థులను డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు కద్రక మల్లేశ్వర రావు, గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, గరుగుబిల్లి కొమరాడ మండల జనసేన పార్టీ కన్వీనర్ తెంటు శ్రీకర్, బోను శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

కురుపాం, అక్టోబర్10, ప్రభాతవార్త

విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరక్టర్ పువ్వల లావణ్య అన్నారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గంలో గల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఇటీవల అస్వస్థకు గురైన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నటువంటి విద్యార్థినీల ఆరోగ్య సమాచారాన్ని వైస్ ప్రిన్సిపల్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్నటువంటి వసతి గృహాలను క్లాస్ రూములను డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందికి విద్యార్థినీల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, నీటి కుంటలు ఏర్పడకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కార్యకర్తుల పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్టీతో ప్రజలకు మేలు

కొమరాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెదేపా కురుపాం నియోజక వర్గ మహిళా ఉపాధ్యక్షురాలు వప్పంగి లావణ్య లత అన్నారు. శుక్రవారం పెద్దకెర్జలలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో ఆరోగ్య పాలసీలపై జీఎస్టి తగ్గడంతో తక్కువ ప్రీమియంతోనే ఆరోగ్య బీమా పాలసీలు పొందే అవకాశం లభించడం ప్రజలకు మరింత ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. జిఎస్‌టి తగ్గింపుతో వైద్య రంగంలో బడుగు, బలహీన పేద ప్రజలకు తక్కువ ధరకు మందులు లభిస్తాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్య పాలసీలపై జీఎస్టి 18% నుంచి 0%కి తగ్గటంతో సాధారణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అంతేకాకుండా నిత్యవసర ధరలకు కూడా తగ్గుముఖం పట్టయన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి పదివేల నుంచి 15 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా కార్యకర్త పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలపై శిక్షణ

గరివిడి, అక్టోబర్,10 ప్రభాతవార్త

పంట కోత ప్రయోగాలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం గరివిడి తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణలో మండల తహశీల్దార్ చింత బంగార్రాజు, వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావులు మాట్లాడారు. పంటకోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగే ఎలా తీయాలనే దానిపై విధి విధానాలను, ప్రయోజనాలను తెలిపారు. ఈ పంటలో ప్రయోగాలు ప్రాముఖ్యత, తదితర అంశాలపై వారు విఏఏ, విహెచ్ఏ, విఆర్ఓ, సర్వేయర్‌లకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో డిఎస్ఓ, ఏఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై నారాయణరావు

కురుపాం, అక్టోబర్10, ప్రభాతవార్త



సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వీటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలం దురిబిలి గ్రామంలో గిరిజనులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అతి ఆశకు పోయి సైబర్ నేర్గాలకు బలి కాకూడదని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బండికి సంబంధించిన కాగితాలు బండిలో ఉంచాలని ఆయన అన్నారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు రూల్స్ పాటిస్తూ అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురుకి ఆరు నెలలు జైలు శిక్ష

గరివిడి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

గరివిడి (కొండపాలెం) బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో 2021 జులై,19 న జరిగిన చోరీ కేసులో ముద్దాయిలుగా ఉన్న మంచాల పైడి రాజు, పెద్ద కావు శ్రీను, గడపర్తి ఆది నారాయణలకు శుక్రవారం చీపురుపల్లి కోర్టు న్యాయమూర్తి పి.బుజ్జి ఆరునెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. 2021లో అప్పటి ఎస్ ఐ నారాయణ రావు కేసు నమోదు చేయగా, ప్రస్తుత ఎస్ఐ బి.లొకేశ్వర రావు, కోర్ట్ పిసిజిఎల్ నాయుడు సాక్షులను కోర్టులో హాజరు పరిచారు. ఏపిపి బి.సతీష్ కేసులో వాదనలు వినిపించారు.



## మాగ్రామ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలి

దత్తిరాజేరు అక్టోబర్ 10 ప్రభాతవార్త

పెదమానాపురం గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని జడ్పిటీసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి గ్రామ ప్రజలు పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఆందోళన చేసి రోడ్డుమీద కూర్చుని రహదారిని కల్పించాలని వాహనాల నిలుపుదల చేసి నినాదాలు చేశారు. ఆమె మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తవడంతో పైనుంచి వాహనాలు వెళ్లడంతో కింద రైల్వే గేటును మూసివేయడంతో గ్రామ ప్రజలకు వెళ్లడానికి రహదారి లేక నానా అవస్థలు పడుతున్నామని కనీసం బస్సుకి వెళ్లాలంటే ఎటువైపు వెళ్ళాలన్నా రెండు కిలోమీటర్ల దాటి వెళ్లాలని కనీసం అక్కడ కూడా బస్‌స్టాప్ బోర్డు కూడా లేదని ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు కూడా ఆపడం లేదని రాత్రి సమయంలో బస్సు దిగి ఊర్లోకి రావాలంటే నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకురాలు లక్ష్మి గ్రామ పెద్దలు మంగమ్మ కనకరాజు రామ పాల్గొన్నారు.



## అన్నక్యాంటీన్ పనులు చేపట్టడం కోర్టు ధిక్కారం..!

### ఈ స్థల వివదాంపై కోర్టులో కేసు ఉంది : పీబి శ్రీనివాస్

సాలూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త

సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మంత్రి సంధ్యా రాణి చేతుల మీదుగా అన్న క్యాంటిన్ కోసం భూమిపూజ చేసి ఏడాది గడుస్తున్న ఇంతవరకు ప్రారంభం కాకపోవడంతో పలువిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే అన్న క్యాంటీన్ నిర్మాణానికి నిర్దేశించిన స్థలం వివాదంపై స్టేట స్కోఉన్నందున అన్న క్యాంటీన్ పనులు ఆపివేయా లని కోర్టు నోటీసులు ఇచ్చిందని పిబి శ్రీనివాస్ తెరలేపారు. ఇప్పుడు కోర్టు వాయిదాలలో భాగంగా విచారణ జరుగుతుందని క్యాంటీన్ పనులు ఎట్టి పరిస్థితుల్లో చేపట్టకూడదని నోటీసులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కానీ కాంట్రాక్టర్ కోర్టు తీర్పును బేకాతర చేస్తూ అన్నా క్యాంటీన్ పనులు చేపట్టడంపై పీబి శ్రీనివాస్ సీరియస్ అయ్యారు. ఈనెల 16 కోర్టు వాయిదా ఉన్నప్పటికీ అన్నక్యాంటీన్ పనులు చేయడం కోర్టు ధిక్కారణ కింద వస్తుందని కాంట్రాక్టర్ అధికారులు కోర్టు వారికి సమాధానం చెప్పాలని పి.బి శ్రీనివాస్ హెచ్చరించారు.

## విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి

మక్కువ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని సీబిల్లి పెద్దవలస గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక రక్షిత మంచి నీటి పథకంకు నీరందించే మోటార్ విద్యుత్ బోర్డ్‌కు విద్యుత్ ప్రవహించడంతో బోర్డును తాకి ఇదే గ్రామానికి చెందిన కొలుకోటి అకిరా (4) సంవత్సరాలు వయసు గల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని బాలుడి మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం సాలూరు సిహెచ్‌సికి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడిని ఖండించిన సిపిఎం పార్టీ

లక్కవరపుకోట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై మతోన్మాద శక్తులు అండతో జరిగిన దాడిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని సిపిఎం పార్టీ నాయకులు గాడి అప్పారావు అన్నారు. శుక్రవారం ఎల్ కోట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద వారు దాడిని ఖండిస్తూ నిరసన నిర్వహించడం జరిగింది. గాడి అప్పారావు మాట్లాడుతు దేశంలోని అర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు మతోన్మాధ దృష్టితో వ్యవహారిస్తూ ఇలాంటి దాడులకు ప్రోత్సాహం అందిస్తున్న కారణం వలన దేశ ప్రధాన న్యాయ మూర్తిపై ఇంత దైర్యంగా దాడికి ఒడి గట్టారని ఇది ప్రజాస్వామ్యం పైన భరత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా పరిగనించి ప్రజలు దీనిని ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియూ నాయకులు తరిని వెంకట రమణ పాల్గొన్నారు.

## ఎరువులు సమస్యకోసం ఫోన్ చేస్తే ఫోన్ నెంబర్లు బ్లాక్లిస్టులో పెడతారా ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ వైస్ ఎంపీ

దత్తిరాజేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



రైతులకు ఎరువులు సమస్య కొరకు ఫోన్ చేస్తే మా ఫోన్ నెంబర్లు గజపతినగరం వ్యవసాయ సంచాలకులు ఏడిఏ నిర్మలా జ్యోతి మా ఫోన్ నెంబర్లు బ్లాక్ లిస్టులో పెట్టడమేంటని దత్తిరాజేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గేదేల సింహాద్రిఅప్పల నాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఎంపీపీ రూములో స్థానిక పాత్రికేయలతో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. మండల ప్రజా ప్రతినిధులు ఫోన్లో అధికారులు ఎత్తకపోతే సామాన్య రైతులు సమస్యలు అసలు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కే కృష్ణాపురం రైతు సేవా కేంద్రం నుండి చౌదంతవలస గ్రామానికి 120 యూరియా బస్తాలు తీసుకువచ్చి 105 బస్తాలు రైతులకు పంపిణీ చేశారని మిగతా 15 బస్తాలు యూరియా పక్కదారి పట్టిందని ఈ విషయాన్ని పై అధికారులకు ఫోన్ చేస్తే నా నెంబర్లు బిజీ టోన్లో పెట్టడమేంటని ఈ విషయాన్ని వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ కి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. జిల్లా వ్యవసాయ రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు వైసీపీ నాయకులు చప్ప సత్యనారాయణ రెడ్డి సింహాచలం జమ్ము నారాయణరావు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 79951 98451.

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : (1) M/s శ్రీ సాయి సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ మంగదొడ్డి సురేంద్ర & శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, ప్లాట్ నెం. 60, ఇండస్ట్రియల్ ఎస్టేట్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534203 మరియు మరియొక చిరునామా: డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, డిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201 మరియు మరియొక చిరునామా: ప్లాట్ నెం.63, 64, 65, 66 & 67, ఐడిఎ నెల్లిమర్ల, విజయనగరం-535002. (2) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, డిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కల్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. (3) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, డి నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, డిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కల్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

డిమాండ్ నోటీసు తేది: 04.12.2021, ప్రస్తుత బకాయి మొత్తం: తేది 07.10.2025 నాటికి రూ. 6,85,59,802/- + తేది 08.10.2025 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

**స్థిరాస్తుల వివరములు**

ఆస్తి నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి సబ్-డివిజన్, భీమవరం మున్సిపాలిటీలోని గునుపూడి గ్రామం వద్ద గల సర్వే నెం.151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157 (దగ్గరలో గల డి నెం.8-7-17), ప్లాట్ నెం.60 నందు విస్తీర్ణం 260.00 చ॥గ॥లులోని జి+3 రెసిడెన్షియల్ భవనం యావత్తు. గునుపూడి ఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.150/2015, తేది.08.01.2015 ప్రకారం శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గలదు. హద్దులు : తూర్పు: గాడి సాయిబాబా, ప్లాట్ నెం.72, పడమర: 40' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గాడి అనంత లక్ష్మి ప్లాట్ నెం.59, దక్షిణం: కామినేని శ్రీకృష్ణ, ప్లాట్ నెం.61.

రిజర్వు ధర : రూ.1,32,00,000/- ధరావత్తు : రూ.13,20,000/- బిడ్ పెంపుదల : రూ.30,000/-

ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం, సర్వే నెం.224 వద్ద విస్తీర్ణం (డాక్యుమెంట్ ప్రకారం ఎకరా 0.17 సెంట్లు (లేదా) 822.80 చ॥గ॥లు) (రోడ్డు కొరకు వదిలిన తరువాత నికర స్థలం ఏరియా 530.38 చ॥గ॥లు) లోని ఖాళీ భూమి శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5062/2014 ఎస్ఆర్ఓ, భీమవరం ప్రకారం. హద్దులు: తూర్పు: 50 లింకుల రోడ్డు, పడమర: అమ్మకందారులు యొక్క ఆస్తి, ఉత్తరం: విజ్జురోతు భోగేశ్వర రావు మరియు ఇతరులచే అమ్మిన భూమి, దక్షిణం: గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.

రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.3 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, 16వ మున్సిపల్ వార్డు వద్ద, డోర్ నెం.16/447 దగ్గర. ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 373 చ॥గ॥లు (లేదా) 311.828 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం యావత్తు. మచిలీపట్నం ఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1768/2015, తేది. 03.03.2015 ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. హద్దులు: తూర్పు: పచల వెంకట రావు గారి స్థలం, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : రెబ్బ సత్తయ్య గారి స్థలం, దక్షిణం : 10 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.47,00,000/- ధరావత్తు : రూ.4,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.4 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, డోర్ నెం.16/447 దగ్గర, 16వ మున్సిపల్ వార్డు వద్ద ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 436 చ॥గ॥లులోని స్థలం యావత్తు. మచిలీపట్నం ఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1769/2015, తేది.03.03.2015 ప్రకారం [illegible]

రిజర్వు ధర : రూ.29,00,000/- ధరావత్తు : రూ.2,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 28-10-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 11-10-2025 నుండి తేది 27-10-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

[illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com [illegible] support.baanknet@psballiance.com [illegible]

తేది: 07.10.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

10-10-TERA PAGE 8.qxd:10-10-TERA PAGE 8.qxd 1/1/02 6:34 AM Page 1



## దీపికా పదుకొణే 8 గంటల వర్క్.. సంచలన కామెంట్స్ వైరల్





ఈ మధ్య కాలంలో ఇండియన్ సినిమా దగ్గర సెన్సేషన్ గా వైరల్ అయ్యిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది దీపికా పదుకోణే అనే చెప్పాలి. పలు సినిమాల నుంచి ఆమెని తొలగించడం ఆమె పెట్టిన కండిషన్స్ వంటివి వైరల్ గా మారాయి. అయితే అవి అప్పటికి టాక్ మాత్రమే కానీ అసలు దీనిపై ఆమె ఓపెన్ అయ్యి మళ్ళీ చేసిన పలు షాకింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. దీనితో ఆమె కేవలం 8 గంటలు మాత్రమే షూటింగ్ లో పాల్గొంటాను అని చెప్పింది నిజమే అని తెలిపింది. అయితే ఇండియన్ సినిమా దగ్గర ఎంతో మంది సూపర్ స్టార్ హీరోలు కూడా కేవలం 8 గంటలు మాత్రమే వర్క్ చేస్తారు, వీకెండ్స్ షూటింగ్ లో పాల్గొనరు ఈ విషయం ఎందుకు హెడ్ లైన్స్ ఎక్కలేదు అనేది మాత్రం అర్థం కాదని ఆమె తెలిపింది. అంతే కాకుండా ఇండియన్ సినిమాపై కూడా పలు సంచలన కామెంట్స్ చేయడం జరిగింది. మన ఇండస్ట్రీ ఒక వ్యవస్థ లేని ఇండస్ట్రీ అని ఒక సిస్టం ఇక్కడికి తీసుకురావాలని కామెంట్స్ చేయడం జరిగింది. దీనితో తన నుంచి ఈ షాకింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి.

## 'డ్యూడ్' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్
### ఈవెంట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



రంగనాథన్, మమిత బైజు, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' టాప్ లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రైలర్ లాంచ్ లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతున్న 'డ్యూడ్' ఈ సీజన్‌ను నవ్వులు, మ్యూజిక్, ఎమోషన్స్‌తో అలరించనుంది.
ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమా ప్రమోషన్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందంగా ఉంది. ఈవెంట్లకు వెళ్తున్నప్పుడు ఆడియన్స్ ఇంత పెద్ద స్థాయిలో రావడం నాకు చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ఇంత ప్రేమని అందిస్తున్న ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్‌కి రవికి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ ఇన్ ఇండియా. సినిమాల్లో చాలా డ్రామా ఎమోషన్ ఉంటుంది. మీరు ఊహించని ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమాలో అద్భుతమైన క్యారెక్టర్ చేసిన శరత్ కుమార్‌కి థాంక్యూ ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. యూత్ తో పాటు ఫ్యామిలీస్ సినిమాని ఇష్టపడతారు. దీపావళికి సినిమా రిలీజ్ అవుతుంది. ఈసినిమాతో పాటు రిలీజ్ అవుతున్న తెలుసు కదా, మిత్రమండలి, కేర్యాంప్, సినిమాలు అద్భుతంగా ఆడాలనికోరుకుంటున్నాను.'డ్యూడ్' సినిమా కచ్చితంగా తెలుగు ఆడియన్స్‌కి నచ్చుతుంది.యాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. 'డ్యూడ్' సినిమా ఒక మంచి వైబ్. ట్రైలర్లో మీరు చూసింది 10 శాతమే. ఈ సినిమా గ్యారంటీ హిట్టు. ఈ సినిమాలో చాలా మంచి ఎంటర్టైన్మెంట్ ఉంది. చాలా కొత్త కథ ఇది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. రవికి థాంక్యూ. ప్రదీప్ ఈ సినిమాతో అందరినీ ఎంటర్టైన్ చేస్తాడు. ఇది హోల్సమ్ ఎంటర్టైనర్. దీపావళికి వస్తున్న సినిమాలన్నీ కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అందరూ థియేటర్స్‌లో సినిమా చూసి ఎంజాయ్ చేయాలని ఆశిస్తున్నాను.

## ఎస్ఎల్‌వి సినిమాస్ ఫారిన్ షెడ్యూల్ ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హోల్సమ్ ఎంటర్‌టైనర్ ఆర్‌టి76 చేస్తున్నారు. ఎస్ఎల్‌టి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్‌కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. టీమ్ ప్రస్తుతం కీలక ఫారిన్ షెడ్యూల్‌కి షిఫ్ట్ అయ్యింది. గత కొన్ని రోజులుగా స్పెయిన్‌లోని వాలెన్షియా, సమీప దీవుల్లో లొకేషన్ రికీ పనులు పూర్తి చేశారు. ఈ రోజు నుంచి షూటింగ్ ప్రారంభమవుతోంది.
అనంతరం జెనీవా, ఫ్రాన్స్‌లో కూడా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మొత్తం 25 రోజుల ఈ షెడ్యూల్‌లో కీలక టాకీ పార్ట్‌లతో పాటు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీతో రెండు పాటలు చిత్రీకరించబోతున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు.ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్‌తో ఫుల్‌ప్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది.ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు.ఈ సినిమాకి సినిమాటోగ్రఫీని ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.టైటిల్, ఫస్ట్ లుక్, ఇతర నటీనటుల వివరాలు త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు. తారాగణం: రవితేజ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కిషోర్ తిరుమల,నిర్మాత: సుధాకర్ చెరుకూరి,బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్, డివోపి: ప్రసాద్ మూరెళ్ల,సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్ ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విజయ్ కుమార్ చాగంటి,పీఆర్వో: వంశీశేఖర్

## రాజమౌళి పుట్టినరోజున ఒకే ఒక్కడు అంటూ మహేశ్ బాబు ట్వీట్



రాజమౌళి 52వ పుట్టినరోజు సినీ ప్రముఖుల నుంచి వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు 'ఒకే ఒక్కడు' అంటూ మహేశ్ బాబు ట్వీట్
తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈరోజు తన 52వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్ హీరో మహేశ్ బాబు కూడా ఆయన బర్త్ డే విషెస్ తెలిపారు.రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ ప్రత్యేకమైన పోస్ట్ చేశారు. ఒకే ఒక్కడు ఎస్.ఎస్. రాజమౌళికి జన్మదిన శుభాకాంక్షలు! మీకు భవిష్యత్తులో అన్నీ ఉత్తమంగానే జరగాలని ఆశిస్తున్నాను. అద్భుతమైన పుట్టినరోజు జరుపుకోండి సర్' అంటూ మహేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో ఎస్ఎస్ఎంబి 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహేశ్ చేసిన పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'మిత్రమండలి'సినిమా చూసి ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు




నిర్మాతలు కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప.. ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో నిర్మాతలు కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప మీడియాతో ముచ్చటించారు. వారు చెప్పిన విషయాలు, విశేషాలు. **'మిత్ర మండలి' కథ మీ వద్దకు ఎలా వచ్చింది? ఈ జర్నీ ఎలా ప్రారంభమైంది.**

బన్నీవాస్ మాకు మంచి స్నేహితులు. గీతా ఆర్ట్స్‌లో మేం చాలా కాలం ఆయనతో పాటుగా పని చేశాం. "కోటబొమ్మాళీ, పీఎస్, ఆయ్, తండేల్, సింగిల్" ఇలా చాలా చిత్రాల్ని చేశాం. వాసు ఈ కథతో చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. ఓ సారి మా ఇద్దరినీ ఈ కథ వినమని చెప్పారు. కళ్యాణ్ ఎక్కువగా వ్యాపారాల్లో బిజీగా ఉంటారు. మేం ఇద్దరం ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేయాలని అనుకున్నాం. ఆ టైంలో ఈ కథను విన్నాం. ఈ మూవీతో పాటుగా మరో రెండు ప్రాజెక్టుల్ని కూడా స్టార్ట్ చేశాం. వాసు వల్లే ఈ కథ మాకు వచ్చింది.

**దర్శకుడు విజయేందర్ గురించి చెప్పండి?**

విజయేందర్ మంచి దర్శకుడు. అనుదీప్, మ్యాడ్ కళ్యాణ్, ఆదిత్య హాసన్‌లతో విజయేందర్ పని చేశాడు.

**దీపావళికి పోటీ చాలానే ఉంది కదా?**

దీపావళి పండుగ వాతావరణంలో ఎన్ని మంచి చిత్రాలు వచ్చినా జనాలు చూస్తారు. మంచి సినిమాను ఆడియెన్స్ కచ్చితంగా చూస్తారు. ఆ నమ్మకంతోనే మా మూవీని దీపావళి సీజన్‌లోకి తీసుకు వస్తున్నాం.

## ఫంకీ టీజర్ విడుదల



థియేటర్లలో వినోదాల విందుకి హామీ ఇచ్చేలా చిగి'ఫంకీ' టీజర్.వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం'ఫంకీ'. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర టీజర్ తాజాగా విడుదలైంది. అనుదీప్ దర్శకత్వంలో వినోదం ఏ స్థాయిలో ఉంటుందో తెలిపేలా 'ఫంకీ' టీజర్ ఎంతో హాస్యభరితంగా, ఓ విందు భోజనంలా ఉంది.ఈ చిత్రంలో విశ్వక్ సేన్ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. ఇందులో విశ్వక్ సరికొత్తగా కనిపిస్తున్నారు. కథానాయిక కయాదు లోహర్ తన అందంతో కట్టిపడేశారు. వీరి జోడి కొత్తగా, ఉత్సాహంగా కనిపిస్తూ.. తెరకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. టీజర్ లో భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తనదైన నేపథ్య సంగీతంతో ప్రతి షాట్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. మొత్తానికి టీజర్ మళ్ళీ మళ్ళీ చూడాలి అనిపించేలా ఉండటమే కాకుండా, సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.దర్శకుడు అనుదీప్ శైలి ప్రత్యేక వినోదం టీజర్ లో అడుగడుగునా కనిపించింది. ఈసారి ఆయన రెట్టింపు వినోదాన్ని అందించబోతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. అనుదీప్ దర్శకత్వం వహించిన 'జాతిరత్నాలు' ఏ స్థాయిలో నవ్వులను పంచిందో తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో నవ్వులను పంచి, ప్రేక్షకులకు సరికొత్త వినోద విందుని అందించేలా దర్శకుడు అనుదీప్ 'ఫంకీ' చిత్రాన్ని మలుస్తున్నారు.నవీన్ నూలి ఎడిటింగ్ కథనం యొక్క వేగాన్ని పదునుగా, ఆకర్షణీయంగా ఉంచుతుందని హామీ ఇస్తుంది. అలాగే రచయితలు అనుదీప్ కె.వి., మోహన్ సాటోల చమత్కారమైన రచన, హాస్యం యొక్క మరొక పొరను జోడిస్తుంది. సురేష్ సారంగం కెమెరా పనితనం 'ఫంకీ' టీజర్ ని మరింత అందంగా మలిచింది. చిత్ర కథకి తగ్గట్టుగా ప్రతి ఫ్రేమ్ అందంగా కనిపిస్తూ, విజువల్ గా అద్భుతంగా ఉంది.

## ఆంధ్రా కింగ్ టీజర్ 12న రిలీజ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.ఈ రోజు అంధ్ర కింగ్ తాలూకా టీమ్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్ర టీజర్‌ను అక్టోబర్ 12న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ పోస్టర్‌లో రామ్, భాగ్యశ్రీ ఇద్దరూ నవ్వుతూ కనిపించగా, వారి మధ్యలో ప్రొజెక్టర్ లైట్ బీమ్ కనిపించడం సినిమాటిక్ థీమ్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే వివేక్ మెర్విన్ అందించిన మొదటి రెండు పాటలతో టీం హ్యూజ్ హైప్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే ద్వారా రామ్ తన సింగింగ్ డెబ్యూ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ పాట ప్రేక్షకుల మనసులను దోచుకుని బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ పాట పప్పీ షేమ్ డిఫరెంట్వైబ్ తో అదిరిపోయింది. ఈ సాంగ్‌కి రామ్ స్వయంగా వాయిస్ ఇచ్చారు.ఉపేంద్ర ఈ చిత్రంలో సూపర్ స్టార్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివిగణేష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తు న్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్,తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్.

## బాక్సాఫీస్ వద్ద 'కాంతార చాప్టర్ 1' ప్రభంజనం




'కాంతార: చాప్టర్ 1 చిత్రం విడుదలైన 9 రోజుల్లోనే రూ.509 కోట్ల గ్రాస్ వసూళ్లు కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది చిత్ర యూనిట్.
వీకన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'కాంతార: చాప్టర్ 1' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి రోజు నుంచే వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా ఈ సినిమా మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. విడుదలైన కేవలం9 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 509 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందని చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, అంచనాలకు మించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని, చిత్రయూనిట్ ఈ భారీ వసూళ్ల వివరాలతో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.'కాంతార' మొదటి భాగానికి ముందు జరిగిన కథాంశంతో తెరకెక్కిన ఈ ప్రీక్వెల్, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.
మరోవైపు, ఈ వారాంతంలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఏమీ లేదు. దీంతో 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి థియేటర్లలో అడ్డే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమా కలెక్షన్లు మరింత పెరిగి, రానున్న రోజుల్లో ఇంకెన్నో కొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## 'డ్యూడ్'లో చాలా క్రూషియల్ క్యారెక్టర్ చేశా: శరత్‌కుమార్



లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ప్రేమలు అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**డ్యూడ్ కథ వినప్పుడు ఎలా అనిపించింది?**

కథలో ముఖ్య భాగమయ్యే పాత్రలు చేయడానికి ఇష్టపడతాను. డైరెక్టర్ కీర్తిశ్వరన్ డ్యూడ్ కథ చెప్పారు. కథ అద్భుతంగా వుంది. ప్రదీప్‌కి అంకుల్ గా కనిపిస్తాను. నా పాత్ర కథలో చాలా క్రూషియల్. చాలా కొత్త పాయింట్. ఒక ఫ్యామిలీలో ఇలాంటి ఒక మేటర్ జరిగితే సొసైటీ ఎలా రియాక్ట్ అవుతుందనే కోణంలో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

ఈ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది?

ఈ క్యారెక్టర్ చేయడం చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది. చాలా డిఫరెంట్ షేడ్స్ వుంటాయి. అలాంటి క్యారెక్టర్ ని ప్లే చేయడం కూడా చాలా డిఫికల్ట్.

**డ్యూడ్ ఎలాంటి ఫిల్మ్?**

ఇది చాలా ఎమోషనల్ ఫిల్మ్. ఆడియన్స్ చాలా కొత్తగా ఫీల్ అవుతారు.

**మ్యూజిక్ గురించి?**

సాయి అభ్యంకర్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా ట్యాలెంటెడ్ కంపోజర్. ఈ సినిమాకి తన మ్యూజిక్ బిగ్ ఎసెట్.


**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**

మైత్రీ మూవీమేకర్స్ చాలా పెద్ద ప్రొడ్యూసర్స్.డైరెక్టర్ కి కంప్లీట్ ఫ్రీడమ్ ఇచ్చారు.

**మీ డ్రీం రోల్?**

సుభాస్ చంద్రబోస్ బయోపిక్ చేయాలని వుంది. ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నాను .

## శ్రీ పద్మాలయ ఎంటర్‌టైన్‌మెంట్స్‌నసన నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర'



బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర'. ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించింది. 'ఎర్రచీర' మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒకముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే ఈ సినిమాలో హారర్ సన్నివేశాలు ఎక్కువ ఉన్న కారణంగా ఈ సినిమా చూసిన సెన్సార్ వారుతి సర్టిఫికెట్ ఇచ్చారు. హార్ట్ పేషెంట్స్ ఈ సినిమానికి చూడటానికి వచ్చినప్పుడు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకుని రావలసిందిగా చిత్ర దర్శకుడు సుమన్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలో ఒకరైన ఎన్. వి.వి. సుబ్బారెడ్డి ( సుభాష్) మాట్లాడుతూ,'సినిమా కంటెంట్ డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో ఈ సినిమాని కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్ గా నిలుస్తాయి అన్నారు.